Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 261 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ గురువారం16-10-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

## రేవంత్ పర్యటనలో కనిపించని కొండా సురేఖ

### -దొంతి మాధవ రెడ్డి తల్లికి నివాళులు అర్పించిన సీఎం



హనుమకొండలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి కాంతమ్మ ఇటీవల మరణించిన కారణంగా పిజిఆర్ గార్డెన్ లో నిర్వహించిన స్మారక కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. అయితే ఈ కార్యక్రమానికి జిల్లాలోని ముఖ్య నాయకులు అందరూ హాజరు కాగా, కొండా సురేఖ మాత్రం ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. ఇప్పటికే తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ వ్యవహార శైలి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తికర చర్చకు కారణంగా మారింది. నిన్న కొండా సురేఖ ప్రైవేట్ ఓఎస్డి సుమంత్ ను పదవి నుండి తొలగించిన

మిగతా 2లో

## జూబ్లీహిల్స్ ప్రచారానికి కేసీఆర్



### -నేరుగా రంగంలోకి గులాబీ బాస్.?

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్నా కొద్దీ రాష్ట్రంలో రాజకీయం వేడెక్కుతోంది. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. మరో ప్రధాన పార్టీ బీజేపీ కూడా అభ్యర్థిని ప్రకటించి తామేం తక్కువకాదంటోంది. అయితేఅందరికంటే ముందుగా అభ్యర్థిని ప్రకటించిన బీఆర్ఎస్ ప్రచారంలో దూసుకెళ్తోంది. ఎలాగైనా సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవాలని ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఓ ఆసక్తికరమైన వార్త రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొననున్నట్లు రాజకీయ వర్గాల్లో టాక్ నడుస్తోంది.జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతోఉప ఎన్నికలు

మిగతా 2లో







**కొండాపూర్ మండల కేంద్రంలో ఫినో పేమెంట్స్ బ్యాంకులో ప్రారంభమైన ఆధార సేవలు**

**సత్యమేవ జయతే -కొండాపూర్**

మన కొండాపూర్ మండల కేంద్రంలో fino payments Bank lo ఆధార్ కేంద్రం సేవలు మళ్లీ ప్రారంభించబడ్డాయి. 1 ఇందులో చిన్న పిల్లలకు అనగా 5 సంవత్సరాలలోపు పిల్లలకు బర్త్ సర్టిఫికేట్ తీసుకొని వస్తే వాళ్లకి కొత్త ఆధార్ కార్డు చేయబడును అలాగే వాళ్ళ ఫాదర్ ది కూడా ఆధార్ కార్డు తీసుకొని రాగలరు2. అదేవిధంగా ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ కూడా లింకు చేయబడును 3. అదేవిధంగా అడ్రస్ కూడా చేంజ్ చేయబడును దానికి కావాల్సిన సర్టిఫికెట్ రెసిడెన్సి సర్టిఫికెట్ అనగా లోకల్ సర్టిఫికెట్ తీసుకుని రావాలి.

పూర్తి వివరాలకు ఫినో పేమెంట్స్ బ్యాంక్, మెయిన్ రోడ్ కొండాపూర్, గ్రామం మండలం కొండాపూర్ జిల్లా సంగారెడ్డి. మొబైల్ నెంబర్ 9959479375



## స్టాలిన్ సర్కార్ సంచలన నిర్ణయం

### -సినిమాలు, పాటలు, హోర్డింగ్స్ పై నిషేధం

చెన్నై త్రిభాషా సూత్రం అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వం, తమిళనాడు ప్రభుత్వం మధ్య నెలకొన్న విభేదాలు మరింత తీవ్రం అవుతున్నాయి. ఈ వివాదాల నేపథ్యంలోనే.. విద్యా విధానంలో మార్పులు చేసిన ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే ప్రభుత్వం తాజాగా రాష్ట్రంలో హిందీ భాషకు వ్యతిరేకంగా ఒక కీలకమైన నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రాష్ట్రంలో హిందీ భాషను నిషేధించే లక్ష్యంతో తమిళనాడు అసెంబ్లీలో ఒక బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ ప్రతిపాదిత చట్టం రూపకల్పన, న్యాయపరమైన అంశాలపై చర్చించడానికి గాను మంగళవారం రోజు రాత్రి న్యాయ నిపుణులు, ప్రభుత్వ ఉన్నతాధికారుల మధ్య అత్యవసర సమావేశం జరిగినట్లు సమాచారం. జాతీయ మీడియాలో వచ్చిన కథనాల ప్రకారం ఈ బిల్లు రాష్ట్రం మొత్తం హిందీ హోర్డింగులు, సినిమాలు పాటలపై నిషేధం విధించబోతున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ బిల్లును భారత రాజ్యాంగ నిబంధనలకు లోబడే రూపొందించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలియజేస్తున్నాయి. మరోవైపు తమిళనాడుపై హిందీ భాషను బలవంతంగా రుద్దడానికి బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తోందని డీఎంకేతో సహా అనేక రాజకీయ పార్టీలు గత కొంతకాలంగా ఆరోపణలు చేస్తున్నాయి. దీనిని అడ్డుకోవడంలో భాగంగానే డీఎంకే ప్రభుత్వం చట్టపరమైన చర్యలకు సిద్ధం అవుతోంది.

**ఇటీవలే కీలక తీర్మానాన్ని ఆమోదించిన శాసనసభ**

హిందీ భాషను బలవంతంగా రుద్దడానికి

మిగతా 2లో



## త్వరలో వందే భారత్ 4.0

### -రైల్వే మంత్రి కీలక ప్రకటన

## శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

### -దేశంలోనే ఏకైక మంత్రిగా

హైదరాబాద్ తెలంగాణ ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కింది. అంతర్జాతీయ వేదికపై ఆయన కీలక ప్రసంగం చేయనున్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో భాగంగా ఈ నెల 21 నుంచి 24 వరకు ఆస్ట్రేలియాలోని మెల్ బోర్న్ లో జరిగే 'ఆస్ బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025' అంతర్జాతీయ సదస్సులో ఆయన ప్రసంగించనున్నారు. లైఫ్ సైన్సెస్ రంగంపై

మిగతా 2లో

## అన్ని రంగాల్లో ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలనేదే లక్ష్యం

### -మంగళగిరిలో నారా లోకేశ్



2లో

## నామినేషన్ వేసిన మాగంటి సునీత

### -వెంట కేటీఆర్, ముఖ్యనేతలు



2లో

## జూబ్లీహిల్స్ బరిలో దీపక్ రెడ్డి

### ప్రకటన విడుదల చేసిన బీజేపీ



2

# కల్వకుంట్ల కవిత జాగృతి జనం బాట

పేర్కొన్నారు. అదే సమయంలో కేసీఆర్ ఫోటోను యాత్రలో ఉంచడం తన నైతిక విలువలకు విరుద్ధమని స్పష్టం చేశారు. ఈనెల 25వ తేదీన ప్రారంభం కానున్న ఈ యాత్ర ఫిబ్రవరి 13వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు.మరోవైపు గతంలో ఏర్పాటు చేసిన తెలంగాణ జాగృతిపై స్పందించిన కవిత జాగృతి ఏర్పాటు చేసినప్పుడు కేసీఆర్ ఆలోచనలు లేకుండానే ప్రారంభించామని తెల్పి చెప్పారు. తాను బీఆర్ఎస్‌లో చేరినప్పుడు మాత్రమే కేసీఆర్ ఫోటోను ఉంచానని తెలిపారు. భౌగోళిక తెలంగాణను సాధించాం కానీ ఇంకా సామాజిక తెలంగాణ సాధించలేదని తాను చెప్పానని ఆ మాటల కారణంగానే తనను పార్టీ నుంచి వెళ్లగొట్టారని కవిత ఆరోపించారు. సామాజిక తెలంగాణ కోసం తాను అప్పుడు పోరాడానని ఇప్పుడు కూడా పోరాడతానని స్పష్టం చేశారు. ప్రజలే తన గురువులని అందుకే ప్రజల దగ్గరికి వెళ్లాలని తాను నిర్ణయం తీసుకున్నట్లు కవిత వివరించారు. హైదరాబాద్‌లో కూర్చొని జిల్లాల్లో నెలకొన్న సమస్యల గురించి మాట్లాడటం సరైంది కాదని అందుకే ప్రతీ జిల్లాలో జనం బాట పేరుతో 2 రోజులపాటు యాత్ర చేస్తానని తెలిపారు. నాలుగు నెలలపాటు ఈ జాగృతి జనం బాట యాత్ర కొనసాగుతుందని కవిత వివరించారు. యాత్రలో అందరి సలహాలు, సూచనలు తీసుకుంటామని గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రజలు చాలా తెలివైన వాళ్లని వారికి అన్నీ తెలుసని పేర్కొన్నారు. తెలంగాణ యువత, మహిళలను మరింత చైతన్యవంతులను చేస్తామని వెల్లడించారు.మరోవైపు ప్రస్తుతం తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై రాష్ట్రంలోని ఏ వర్గం కూడా సానుకూలంగా లేదని విమర్శలు చేశారు. ప్రజల సమస్యలు పక్కనపెట్టి ప్రతిపక్షాలను వేధించే పనిలోనే ప్రభుత్వం పూర్తిగా నిమగ్నమై ఉందని కవిత ఆరోపించారు. దీంతో ఇప్పుడు తెలంగాణలో అనిశ్చితి వాతావరణం నెలకొందని మండిపడ్డారు.

# అన్ని రంగాల్లో ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలనేదే లక్ష్యం

అమరావతి ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో నెంబర్ వన్‌గా ఉండాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, దేశంలోనే మంగళగిరిని అభివృద్ధి పథాన నిలుపుతామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళగిరి బైపాస్ ఆత్మకూరులో లక్ష్మీ గ్రూప్ ఆధ్వర్యంలో శ్రీ ధనలక్ష్మి ఆటో ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ నూతనంగా ఏర్పాటుచేసిన టాటా హిటాచీ డీలర్ షిప్ షోరూం, మెషిన్ కేర్ ఫెసిలిటీని రిబ్బన్ కట్ చేసి మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ "ఇక్కడకు వస్తుంటే రోడ్డుపైన ఒక ఎక్స్‌కవేటర్ పెట్టారు. అది చూసినప్పుడు నాకు 2019-24 మధ్య రోజులు గుర్తుకు వచ్చాయి. గత ప్రభుత్వంలో శుక్ర, శనివారాలు వస్తే ఈ బుల్డోజర్‌ను ఎవరో ఒకరి ఇంటికి పంపేవారు. ఎవరో ఒకరిని ఇబ్బంది పెట్టాలని గత ప్రభుత్వం ప్రయత్నించింది. ప్రజా ప్రభుత్వంలో మాత్రం ఎక్స్‌కవేటర్స్‌ను అభివృద్ధి కోసం, అమరావతి పనులు, రోడ్ల అభివృద్ధి చేసేందుకు ఉపయోగిస్తాం. మంగళగిరి అమరావతికి ముఖద్వారం. అమరావతిలో పనులు చేసేవారు మంగళగిరిలోనే ఉంటారు. సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎకోసిస్టమ్ మంగళగిరిలోనే ఇప్పుడు సిద్ధంగా ఉంది. 2019 ఎన్నికల్లో 21 రోజుల ముందు మంగళగిరికి వచ్చాను. మీ సమస్యలను నేను అర్థం చేసుకోలేకపోయాను. నేనెంటో మీకు తెలియదు. 5300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. ఐదేళ్లపాటు మీకు అందుబాటులో ఉండి మీ సమస్యలు తెలుసుకున్నాను. ప్రభుత్వం కంటే మెరుగైన సేవా కార్యక్రమాలను ఆనాడు నేను చేశాను" అని లోకేశ్ అన్నారు.

**మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు**

2024 ఎన్నికల్లో మంగళగిరిలో పోటీ చేయవద్దని తనను చాలామంది కోరారని, అయినా ఇక్కడి నుంచే పోటీచేసి గెలుస్తానని చెప్పానని లోకేశ్ గుర్తు చేసుకున్నారు. 53 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఆనాడు కోరానని, తనను ఏకంగా 91 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపించారని అన్నారు. ఈ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, సహచర మంత్రులు, ఇలా ఎవరైనా మంగళగిరి కోసం పని అంటే కాదని చెప్పేవారు లేరని అన్నారు. ఇంటి పట్టాలు, వంద పడకల ఆసుపత్రి, స్మశానాల అభివృద్ధి, కమ్యూనిటీ భవనాలు, భూగర్భ డ్రైనేజీ, తాగునీరు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. బుల్డోజర్‌ను మంచి కార్యక్రమాలకు వినియోగిస్తున్నామని అన్నారు. జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్‌ను మంగళగిరిలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఎంత పని ఒత్తిడి ఉన్నా ముందు మంగళగిరికే ప్రాధాన్యత ఇస్తానని, గూగుల్ ఎంత ముఖ్యమో ఈ డీలర్ షిప్ కూడా తనకు అంతే ముఖ్యమని అన్నారు.

**గూగుల్‌తో పాటు డీలర్‌షిప్‌లు కూడా ముఖ్యమే**

"డీలర్‌షిప్ వల్ల ఎంతోమందికి ఉద్యోగాలు కల్పిస్తున్నారు. ప్రతి ఉద్యోగం ఎంతో ముఖ్యం. గూగుల్ లాంటి సంస్థ వస్తే సరిపోదు. వారు భవన నిర్మాణాలు చేయాలంటే ఎకో సిస్టమ్ కావాలి. ఇదే ఎక్స్‌కవేటర్, బుల్డోజర్ కూడా అవసరం. దానికి సర్వీస్ సెంటర్ కావాలి. చంద్రబాబుని చూసి నేను ఇది నేర్చుకున్నాను. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం. డీలర్‌షిప్ వల్ల కూడా ఉద్యోగాల కల్పన జరుగుతుంది. మొత్తం ఎకోసిస్టమ్ వస్తే మేం ఇవన్నీ సాధించగలుగుతాం. ఇతర డీలర్‌షిప్‌లను కూడా మంగళగిరి ఏర్పాటు చేస్తే మా యువతకు ఉద్యోగాలు వస్తాయని కంభంపాటి గారిని కోరుతున్నాను. లక్ష్మీ గ్రూప్‌ను చూస్తూ పెరిగాను. ఎంతో నిబద్ధత గల సంస్థ. టీడీపీ ఎంతోమంది ఎదుగుదలకు తోడ్పడింది. కంభంపాటి గారు దాదాపు 6 వేల మందికి ఉద్యోగాలు కల్పించారు. సంస్థ మరింత వృద్ధిలోకి రావాలని కోరుకుంటున్నాను" అని లోకేశ్ అన్నారు.

**దేశంలోనే మంగళగిరిని నెం.1గా అభివృద్ధి చేస్తాం**

మంగళగిరి ప్రజలకు అందుబాటులో ఉంటానని, దేశంలోనే మంగళగిరి నియోజకవర్గాన్ని నెంబర్ వన్‌గా అభివృద్ధి చేస్తామని లోకేశ్ అన్నారు. వచ్చే నెలలో భూగర్భ డ్రైనేజీ పనులు కూడా ప్రారంభిస్తామని అన్నారు. టాటా హిటాచీ ఎండీ సందీప్ సింగ్ మద్దతు ఏపీకి ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. కంపెనీలు ఏపీకి రావడం వెనుక అనేక మంది కృషి ఉందని, అన్ని రంగాల్లో ఏపీ నెం.1 ఉండాలనేదే మా లక్ష్యమని లోకేశ్ చెప్పారు. అనంతరం ఎక్స్‌కవేటర్లను కొనుగోలు చేసిన పలువురు కస్టమర్లకు మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా తాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ గ్రూప్ ఫౌండర్ అండ్ చైర్మన్ కంభంపాటి రామ్మోహన్ రావు, టాటా హిటాచీ ఎండీ సందీప్ సింగ్, లక్ష్మీ గ్రూప్ ఎండీ కె. జయరాం, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. భరత్ భూషణ్, ఆపరేషనల్ డైరెక్టర్ కె. వెంకట శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో వందే భారత్ 4.0

### -రైల్వే మంత్రి కీలక ప్రకటన

న్యూఢిల్లీ పాత రైల్వే పెట్టెలు, ఇంజన్ల స్థానంలో భారతీయ రైల్వే ప్రవేశపెట్టిన వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లకు ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎంతో ఆదరణ లభిస్తోంది. దీంతో మరిన్ని కొత్త మార్గాల్లో ఈ స్పెషల్ రైళ్లు ప్రవేశపెట్టడంతో పాటు స్లీపర్ రైళ్లను కూడా అందుబాటులోకి తెస్తున్నారు. ఇదే క్రమంలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మరో సంచలన ప్రకటన చేశారు. త్వరలో వందే భారత్ 4.0ను అభివృద్ధి చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు. దేశీయ మరియు ఎగుమతి రైలు పెట్టెల డిమాండ్‌ను తీర్చడం లక్ష్యంగా వందే భారత్ 4.0 అభివృద్ధితో భారతదేశ రైల్వే ఆధునీకరణలో ఒక పెద్ద పురోగతిని సిద్ధం చేస్తోందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం జరిగిన 16వ అంతర్జాతీయ రైల్వే పరికరాల ప్రదర్శన ప్రారంభోత్సవం సందర్భంగా అన్నారు.తర్వాత తరం వందే భారత్ 4.0 సాంకేతికత, ప్రయాణికుల సౌకర్యాలలో వరల్డ్ క్లాస్ బెంచ్‌మార్క్‌ను ఇది నిర్దేశిస్తుందన్నారు. అప్‌గ్రేడ్ చేసే వందే భారత్ 4.0 రైలులో మెరుగైన టాయిలెట్లు, మెరుగైన సీటింగ్ , మెరుగైన కోచ్ పనితనం ఉంటాయని రైల్వే మంత్రి తెలిపారు. రాబోయే 18 నెలల్లో దీనిని ప్రారంభించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం వందే భారత్ 3.0 ఇప్పటికే అంతర్జాతీయ రైళ్లతో పోటీ పడుతోంది. జపాన్, యూరప్‌లోని రైళ్ల కంటే 52 సెకన్లలో 0 నుండి 100 కి.మీ. వేగాన్ని అందుకుంటుంది. అదే సమయంలో తక్కువ శబ్దం, కంపనాన్ని ఉత్పత్తి చేస్తుంది. దీన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్లాలని రైల్వే మంత్రి తెలిపారు. వందే భారత్ 4.0 తో పాటు, బుల్లెట్ రైలు నెట్‌వర్క్‌లు మారనిగానే ప్రత్యేకమైన హై-స్పీడ్ ప్యాసింజర్ రైలు కారిడార్‌లను అభివృద్ధి చేస్తామని రైల్వే మంత్రి తెలిపారు. గరిష్టంగా గంటకు 350 కి.మీ వేగంతో ప్రయాణించడానికి వీటిని రూపొందిస్తారు. ఈ కారిడార్లు వికసిత్ భారత్ కింద 2047 నాటికి దాదాపు 7వేల కి.మీ ప్రత్యేక మార్గాలను నిర్మించే ప్రణాళికలో భాగం. అలాగే అమృత్ భారత్ రైళ్లను కూడా వెర్షన్ 4.0కి అప్‌గ్రేడ్ చేస్తున్నారు. కొత్త తరం కోచ్‌లు, పుష్-పుల్ లోకోమోటివ్‌లు, దాదాపు 36 నెలల్లో పరీక్షకు సిద్ధంగా ఉన్నాయి. భద్రత పరంగా మన స్వదేశీ ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ అయిన కవచ్ 4.0 ని అమలు చేస్తున్నారు. అయితే కవచ్ 5.0 350 కి.మీ. వేగంతో నడిచే రైళ్లకు సపోర్ట్ చేయనుంది. పూర్తిగా దేశీయంగా అభివృద్ధి చేసిన 2400-హార్స్‌పవర్ హైడ్రోజన్-శక్తితో నడిచే రైలును కూడా తయారు చేయనున్నట్లు రైల్వే మంత్రి తెలిపారు. ఇందులో ప్రపంచ స్థాయి నాణ్యత ప్రమాణాలను పాటించాలని తయారీదారులను మంత్రి కోరారు, నాసిరకం పదార్థాలను సరఫరా చేసేవారు బ్లాక్‌లిస్టింగ్‌తో సహా కఠినమైన చర్యలను ఎదుర్కొంటారని హెచ్చరించారు.

# డోర్ లాక్ వల్ల పెరిగిన మృతులు- నాన్ ఏసీ బస్సు ఏసీగా ఛేంజ్- రాజస్థాన్ ప్రమాదంలో కీలక విషయాలు

రాజస్థాన్‌లో చోటుచేసుకున్న బస్సు అగ్నిప్రమాదం దేశాన్ని షాక్‌కు గురిచేసింది. జైసల్మేర్‌లో మంగళవారం రాత్రి ఓ ప్రైవేట్ ఏసీ స్లీపర్ బస్సులో మంటలు చెలరేగి 20 మంది ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకంగా మారింది. ఈ ప్రమాదంపై పోలీసులు, రవాణా శాఖ అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ప్రారంభ దశలోనే కీలక విషయాలను వెల్లడించారు.



**డోర్ లాక్ అవడం వల్లే ప్రాణ నష్టం!**

ఏసీ స్లీపర్ బస్సులో అగ్ని ప్రమాదం సంభవించగానే ఆటోమేటిక్ డోర్ లాక్ సిస్టమ్ యాక్టివేట్ అయ్యిందని, అందువల్ల ప్రయాణికులు బయటపడలేకపోయారని జైసల్మేర్ అదనపు ఎస్పీ కైలాశ్ దాన్ తెలిపారు. "మంటలు చెలరేగిన వెంటనే తలుపు మూసుకుపోయింది. బస్సులోని ప్రయాణికులు తప్పించుకునేందుకు ప్రయత్నించినా తలుపు తెరుచుకోలేదు. అందుకే సీట్ల మధ్య, కిటికీల వద్దే మృతదేహాలు కన్పించాయి" అని ఆయన వివరించారు.

**ఆర్మీ సహాయం- భయానక దృశ్యాలు**

ఈ ప్రమాదం ఆర్మీ యుద్ధ స్మారకానికి సమీపంలో జరిగింది. గమనించిన ఆర్మీ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టారు. కానీ అప్పటికే మంటలు బస్సు మొత్తాన్ని ఆవహించాయి. బస్సుకు ఒకే డోర్ ఉండటంతో బయటపడటం కష్టమైపోయింది. కొంతమంది ప్రయాణికులు కిటికీలను బద్దలుకొట్టి తప్పించుకున్నారు. అయితే 19 మంది బస్సులోనే కాలిపోయి మరణించగా, మరో వ్యక్తి ఆసుపత్రికి తరలిస్తుండగా ప్రాణాలు కోల్పోయాడు. మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోవడంతో డీఎన్ఏ పరీక్షల ద్వారా గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది.

**షార్ట్ సర్క్యూటా? బాణసంచా కారణమా?**

జైసల్మేర్ నుంచి బయల్దేరిన కేవలం 10 నిమిషాలకే ఈ ప్రమాదం జరిగింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. అయితే బస్సులో బాణసంచా (ఫైర్ క్రాకర్స్) కూడా ఉన్నాయా అన్న అంశంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ కోణంలోనూ విచారణ కొనసాగుతోంది.

**అసలు బస్సు ఏసీనేనా?**

ఈ ఘటనతో రవాణా శాఖ అధికారులు కూడా దిగ్భ్రాంతికి గురయ్యారు. చిత్తౌడ్‌గఢ్‌లో నమోదు అయిన ఈ బస్సు అసలు నాన్ ఏసీ బస్సుగా రిజిస్టర్ చేసి ఉన్నట్లు తెలిసింది. కానీ యజమాని నిబంధనలకు విరుద్ధంగా దానిని ఏసీ స్లీపర్‌గా మోడిఫై చేసినట్లు బయటపడింది. ఈ మార్పు గురించి ట్రాన్స్‌పోర్ట్ శాఖకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని అధికారులు తెలిపారు.

**కలెక్టర్ తనిఖీలు- రికార్డులు సీజ్**

ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చిత్తౌడ్‌గఢ్ జిల్లా కలెక్టర్ ఆలోక్ రంజన్ స్వయంగా రవాణా కార్యాలయాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. రీజనల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ నేమీచంద్ పారీక్, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ నీరజ్ షా నుంచి వివరాలు సేకరించారు. వారు ఇచ్చిన సమాచారం ప్రకారం, బస్సు మే 21న బిల్డింగ్ అయ్యి మూడు నెలల్లో బాడీ నిర్మాణం పూర్తి చేశారు. సెప్టెంబరులో రిజిస్ట్రేషన్ జరగ్గా, అక్టోబర్ 1న రోడ్డు మీదకు వచ్చింది. కేవలం 14 రోజులకే ఈ ఘోర ప్రమాదం జరిగింది.

**"మోడిఫికేషన్ ఎలా జరిగిందో విచారణలో తేలుతుంది"**

జిల్లా ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ నీరజ్ షా మాట్లాడుతూ, "ఈ బస్సు నాన్ ఏసీగా నమోదైంది. కానీ యజమాని ఏసీగా మార్పు చేసినట్లు తెలుస్తోంది. ఇది ఎలా జరిగిందో, ఎవరెవరికి సమాచారం ఉందో అన్నది దర్యాప్తు తర్వాత తేలుతుంది" అని తెలిపారు. ప్రమాదంలో నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘనలపై బస్సు యజమానిపై కేసు నమోదు చేశారు. ఆయనకు చెందిన ఇతర బస్సులను కూడా అధికారులు తనిఖీ చేస్తున్నారు.

ప్రజల ఆగ్రహం %-% భద్రతపై ప్రశ్నలు

కొత్త బస్సు, ఆధునిక సదుపాయాలు ఉన్న వాహనంలో ఇంత భయానక ప్రమాదం జరగడంతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. బస్సుల్లో భద్రతా ప్రమాణాలపై, ఆటోమేటిక్ లాక్ వ్యవస్థలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రవాణా నిబంధనల ఉల్లంఘన, సాంకేతిక నిర్లక్ష్యం ప్రాణాంతకంగా మారవచ్చని జైసల్మేర్ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది. ప్రస్తుతం ఘటనపై పోలీసు, రవాణా శాఖలు సంయుక్తంగా దర్యాప్తు చేపట్టాయి.

## స్టాలిన్ సర్కార్ సంచలన నిర్ణయం

వ్యతిరేకంగా తమిళనాడు శాసనసభ ఇటీవల ఒక కీలకమైన తీర్మానాన్ని ఆమోదించింది. అధికార భాషలపై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ కమిటీ నివేదికలోని సిఫార్సులను అమలు చేయవద్దని ఆ తీర్మానంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఈ తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెడుతూ సెప్టెంబర్ 9వ తేదీన రాష్ట్రపతికి పార్లమెంటరీ కమిటీ నివేదించిన సిఫార్సులు తమిళం సహా ఇతర రాష్ట్రాల భాషలకు, వాటిని మాట్లాడే ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ఆ తీర్మానంలో మరో ముఖ్యమైన అంశాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. హిందీయేతర భాషలు మాట్లాడే రాష్ట్రాలకు భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఇచ్చిన హామీకి పార్లమెంటరీ కమిటీ సిఫార్సులు వ్యతిరేకంగా ఉన్నాయని పేర్కొన్నారు. అప్పట్లో నెహ్రూ ఇచ్చిన హామీ ప్రకారం హిందీయేతర రాష్ట్రాలు కోరుకునేంత వరకు ఆంగ్లం అధికారిక భాషగా కొనసాగుతుంది. ఈ తీర్మానాన్ని తమిళనాడు అసెంబ్లీ పూర్తి మద్దతుతో ఆమోదించింది. ఈక్రమంలోనే తాజాగా హిందీ హోర్డింగ్‌లు, వినోద మాధ్యమాలపై నిషేధం కోరుతూ బిల్లును తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించడంతో అంతా ఆశ్చర్యపోతున్నారు.

## రేవంత్ పర్యటనలో కనిపించని కొండా సురేఖ

ప్రభుత్వం ఆమెకు ఊహించని షాక్ ఇచ్చింది. కొండా సురేఖ అటవీ శాఖలో డిప్యుటేషన్, బదిలీలు అన్నీ సుమంత్ చెప్పినట్లే జరిగేవని తీవ్ర ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది.ఇక రేవంత్ సర్కార్ ఇచ్చిన షాక్ కు కొండ సురేఖ ఇంకా కోలుకోలేకపోతున్నారు. ఈ క్రమంలోనే ఆమె సీఎం రేవంత్ రెడ్డి హన్మకొండ లో పర్యటిస్తున్నా రాలేదని స్థానికంగా చర్చ జరుగుతుంది. ఇక మరోవైపు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కొండా సురేఖకు మధ్య ఉన్న విభేదాల నేపథ్యంలో ఆమె ఈ కార్యక్రమానికి హాజరు కాలేదని తెలుస్తుంది. కాగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి తల్లి కాంతమ్మ ఇటీవల మరణించిన నేపథ్యం లో హన్మకొండ లోని పి జి ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన మాతృ యజ్ఞం కార్యక్రమం లో పాల్గొని ఆమె చిత్రపటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. అంతకుముందు హన్మకొండ లోగల ఆర్ట్స్ %డ% సైన్స్ కళాశాల మైదానం లోగల హెలిప్యాడ్ వద్ద కు చేరుకున్న ముఖ్యమంత్రి కి నగర మేయర్ గుండు సుధారాణి స్వాగతం పలికారు.ఈ సందర్భం గా హెలిప్యాడ్ వద్ద ఇన్చార్జ్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ముఖ్యమంత్రి కి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దనసరి అనసూయ(సీతక్క), అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సి ఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, లోక్ సభ సభ్యులు డా. కడియం కావ్య, బలరాం నాయక్ లు పాల్గొన్నారు. అంతేకాదు ప్రభుత్వ విప్ రామ చంద్రూ నాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ,కడియం శ్రీహరి, కే ఆర్ నాగరాజు, రేవూరి ప్రకాశ్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. అయితే కొండా సురేఖ ముఖ్యమంత్రి వచ్చినప్పటికీ కార్యక్రమానికి హాజరు కాకపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## జూబ్లీహిల్స్ ప్రచారానికి కేసీఆర్

అనివార్యమయ్యాయి. ఆయన భార్య మాగంటి సునీత గోపీనాథ్‌ను బీఆర్ఎస్ బరిలోకి దింపింది. మంగళవారం (అక్టోబర్ 14) తమ అభ్యర్థికి కేసీఆర్ బీఫామ్ అందజేశారు. ఈ క్రమంలో అధైర్య పడొద్దని సునీత గోపీనాథ్‌కు కేసీఆర్ ధైర్యం చెప్పినట్లు తెలుస్తోంది. తాను కూడా జూబ్లీహిల్స్ ప్రచారంలో పాల్గొంటానని కేసీఆర్ హామీ ఇచ్చినట్లు సమాచారం.

**జూబ్లీహిల్స్ రోడ్డు షోలో..**

ఈ ఏడాది ఏప్రిల్‌లో వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభకు కేసీఆర్ వచ్చారు. పవర్‌ఫుల్ స్పీచ్ ఇచ్చి శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. అయితే ఆ తర్వాత కేసీఆర్ మళ్లీ ప్రజాక్షేత్రంలో కనిపించలేదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో అడుగుపెట్టబోతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఎన్నికల్లో గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలను ఎప్పటికప్పుడు పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేస్తున్న కేసీఆర్ ఈ నెల 19 జూబ్లీహిల్స్‌లో నిర్వహించే రోడ్డు షోలో పాల్గొంటారని ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు బీఆర్ఎస్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే ఈ రోడ్డు షోలో పాల్గొనే విషయాన్ని పార్టీ అధికారికంగా ప్రకటించలేదు. కాగా, కేసీఆర్ ఒక్కసారి వస్తే చాలు అన్న భావనలో పార్టీ శ్రేణులు ఉన్నట్లు తెలుస్తోంది. మరి కేసీఆర్ వస్తారా లేక ఈ ఎన్నికలను కేటీఆర్, హరీశ్ రావు ప్రచారంతో సరిపెడతారా అనేది వేచి చూడాలి. అనేక సమీకరణాల తర్వాత కాంగ్రెస్ పార్టీ సీనియర్లను పక్కన పెట్టి నవీన్ యాదవ్‌ను రంగంలోకి దింపింది. ఆయనకు మజ్లిస్ మద్దతు కూడా ఉందని టాక్ వినిపిస్తోంది. పలుమార్లు ఇదే స్థానం నుంచి పోటీ చేసిన అనుభవం కూడా నవీన్ యాదవ్‌కు ఉండటంతో బీఆర్ఎస్‌కు గట్టి పోటీ ఇచ్చేలా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవాలంటే బీఆర్ఎస్ వ్యూహాలకు పదును పెట్టాలి. కేసీఆర్ ప్రచారంలో పాల్గొంటే ప్రజలను ఆకర్షించే అవకాశం ఉంది.

## శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

ఆయన కీలక ప్రసంగం చేయనున్నారు. ఈ మేరకు ఆస్ట్రేలియా కౌన్సులేట్ జనరల్ హిల్లరీ మెగీ ఆహ్వానం పలికారు. సదస్సులో భాగంగా తెలంగాణలోని లైఫ్ సైన్సెస్ రంగంపై ఆయన మాట్లాడనున్నారు. లైఫ్ సైన్సెస్ ప్రాముఖ్యతను వివరించనున్నారు. దేశంలో ఈ గౌరవం దక్కిన తొలి మంత్రిగా శ్రీధర్ బాబు నిలిచారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో ఈ సదస్సు కీలకంగా మారనుంది. మరోవైపు తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ప్రధాన పార్టీల మధ్య కీలక పోరు నెలకొంది. ఈ క్రమంలో మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరని అన్నారు. జూబ్లీహిల్స్‌లో తమ గెలుపు అప్పుడే ఖరారైందన్నారు. బీజేపీ రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ఓట్ చోరీ కి పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని మండిపడ్డారు.

## నామినేషన్ వేసిన మాగంటి సునీత

హైదరాబాద్ జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గానికి జరగనున్న ఉపఎన్నికల ప్రక్రియ వేడెక్కింది. బీఆర్ఎస్ పార్టీ తరఫున అభ్యర్థిగా దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అర్ధాంగి మాగంటి సునీత తన నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఇతర ముఖ్య నేతలతో కలిసి ఈరోజు ఆమె షేక్‌పేట్ తహసీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి తొలి సెట్ నామినేషన్ పత్రాలను సమర్పించారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఈ ఉపఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఈ స్థానాన్ని తిరిగి కైవసం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ అత్యంత పట్టుదలగా ఉంది. ఈ నెల 21వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. అక్టోబర్ 22న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు అక్టోబర్ 24వ తేదీ వరకు గడువు విధించారు. నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు.

## జూబ్లీహిల్స్ బరిలో దీపక్ రెడ్డి

## ప్రకటన విడుదల చేసిన బీజేపీ

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పోటీ చేసే అభ్యర్థిని బీజేపీ ప్రకటన చేసింది. గతంలో ఇదే స్థానం నుంచి పోటీ చేసిన లంకల దీపక్ రెడ్డినే మరోసారి బరిలో దించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆ పార్టీ అధినాయకత్వం ప్రకటన విడుదల చేసింది. బీజేపీకి ఈ ఉపఎన్నిక ఛాలెంజ్ అనే చెప్పొచ్చు. గ్రేటర్ పరిధిలో ఆ పార్టీకి కార్పొరేటర్లు అధిక సంఖ్యలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో జూబ్లీహిల్స్ లో జెండా ఎగరవేయాలని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. ఇందులో భాగంగానే జూబ్లీహిల్స్ లో పాగా వేయాలని పార్టీ అధినాయకత్వం భావిస్తోంది. ఇందుకోసం ముగ్గురు పేర్లను పరిశీలించిన పార్టీ అధినాయకత్వం చివరగా లంకల దీపక్‌రెడ్డికే అవకాశం దక్కింది.జూబ్లీహిల్స్ ఉపఎన్నికను ప్రాధాన్యంగా తీసుకున్న రాష్ట్ర బీజేపీ, ఈ ఎన్నికను సమర్థంగా సమన్వయం చేసేందుకు ఉప ఎన్నిక మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసింది. పోలింగ్ స్థాయి కార్యకలాపాల వరకు ఎన్నికల వ్యూహాలను సమన్వయం చేసే బాధ్యతలు చూస్తోంది. స్థానిక సమస్యలను సేకరించడం, ప్రచారాన్ని సమర్థవంతంగా నిర్వహించడం వంటి బాధ్యతలను ఈ కమిటీ చేపట్టే పనిలో ఉంది. ఇక జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం 3,87,206 మంది ఓటర్లు ఉన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో పోలింగ్ శాతం 47.49 నమోదైంది. ఈ నియోజకవర్గం నుంచి మాగంటి గోపీనాథ్ వరుసగా 3 పర్యాయాలు విజయం సాధించారు. 2023 ఎన్నికల్లో మాగంటి 80,549 ఓట్లు సాధించగా సమీప కాంగ్రెస్ అభ్యర్థి అజారుద్దీన్‌కు 64,212 ఓట్లు దక్కాయి. బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన దీపక్ రెడ్డికి 25,866 ఓట్లు దక్కాయి. మరోవైపు ఈ ఉపఎన్నికలో బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత పోటీ చేయనుండగా... కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్ బరిలో ఉండనున్నారు. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నెల 21వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. అక్టోబర్ 22న తేదీ వరకు నామినేషన్ల పరిశీలన ఉంటుంది. 24వ తేదీ దాకా ఉపసంహరణకు అవకాశం ఇచ్చారు. ఉప ఎన్నిక పోలింగ్ వచ్చే నెల 11న ఉంటుంది. 14న కౌంటింగ్ జరిగి ఆ తర్వాత ఫలితాలను వెల్లడిస్తారు.

# ఈడబ్ల్యుఎస్ మాదిరిగానే బిసి రిజర్వేషన్లను సుప్రీంకోర్టు అడ్డుకోవద్దు

**సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ :** బిసి రిజర్వేషన్లను రాజ్యాంగం అడ్డుకోవడంలేదు. బదులుగా సుప్రీంకోర్టు బెంచ్ జడ్జిమెంటు రూపంలో అడ్డుకుంటుంది. అయితే ఈ జడ్జిమెంటును పార్లమెంటు రాజ్యాంగ సవరణ ద్వారా బిసి రిజర్వేషన్లను పెంచి, 9వ షెడ్యూల్లో చేర్చి అధిగమించవచ్చు. తద్వారా బిసిలకు రాజకీయ సమన్యాయాన్ని అందించవచ్చు. ఒకసారి రిజర్వేషన్లమీద రాజ్యాంగం అమలు నుండి నేటి వరకు రాజ్యాంగం, పార్లమెంటు, సుప్రీంకోర్టు చర్యలను పరికించి చూద్దాం. మద్రాసు(తమిళనాడు) ప్రభుత్వం 1950లో ఎస్సి, ఎస్టి లకు విద్యలో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేసింది. ఈ చట్టాన్ని ప్రాథమిక హక్కు అయిన సమానత్వానికి విరుద్ధంగా భావించి మద్రాసు హైకోర్టు, ఆ తర్వాత సుప్రీంకోర్టు కొట్టివేశాయి. బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో చేసిన భూసంస్కరణ చట్టాల మీద

కామేశ్వరి సింగ్ వర్సెస్ బీహార్ రాష్ట్రం, బేలా బెనర్జి వర్సెస్ పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కేసుల్లో వ్యక్తుల ప్రైవేటు ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నప్పుడు వారికి చెల్లించే నష్టపరిహారం న్యాయబద్ధంగా ఉండాలని సుప్రీంకోర్టు పేర్కొన్నది. దీన్ని అధిగమించడానికి జవహర్లాల్ నెహ్రూ ప్రభుత్వం 1951లో 1వ రాజ్యాంగ సవరణ చట్టం చేసి, రాజ్యాంగంలో 15(4)వ అధికరణ చేర్చి ఈ ఎస్సి, ఎస్టి రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత కల్పించింది. భూసంస్కరణ చట్టాలకు రాజ్యాంగ బద్ధత కల్పిస్తూ 31(ఎ), 31(బీ), 31(సి) అధికరణలను చేర్చింది. అలాగే కొత్తగా 9వ షెడ్యూల్ సృష్టించి న్యాయసమీక్ష మినహాయింపుగా ఈ మూడు అంశాలను చేర్చింది. 31(ఎ) సమాజ సమిష్టి ప్రయోజనం కోసం వ్యక్తుల ప్రైవేటు ఆస్తులను స్వాధీనం చేసుకోవచ్చు. 31(బీ) అందుకు చట్ట బద్దంగా నష్టపరిహారాన్ని చెల్లించవచ్చు. 31(సి) అందుకోసం చేసిన చట్టాలను న్యాయసమీక్షకు గురిచెయ్యవద్దు. దీన్ని 1951లో శంకరీ ప్రసాద్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు సమర్థించింది. అంతేకాదు, 13వ అధికరణ ప్రకారం సాధారణ చట్టాలను మాత్రమే న్యాయసమీక్షకు గురిచేస్తాం. 368 అధికరణ ప్రకారం పార్లమెంటు చేసిన రాజ్యాంగ సవరణ చట్టాలను న్యాయసమీక్షకు గురిచెయ్యము అని పేర్కొన్నది.సజ్జన్ సింగ్ వర్సెస్ రాజస్థాన్ కేసులో

1వ, 4వ, 17వ రాజ్యాంగ సవరణల ద్వారా 9వ షెడ్యూల్లో చేర్చిన భూసంస్కరణ అంశాలకు న్యాయసమీక్ష చెయ్యరాదు. కోర్టులు కొట్టివేయరాదు. ఈ అంశాలు రాజ్యాంగబద్ధమే అని సుప్రీంకోర్టు చెప్పింది. 1967లో గోలాక్నాథ్ కేసులో ప్రాథమిక హక్కులను సవరించే అధికారం పార్లమెంటుకు లేదు అని సుప్రీంకోర్టు బెంచ్ 11 మంది జడ్జీలు కలిగి 6:5 మెజారిటీతో తీర్పునిచ్చింది. అప్పుడు పార్లమెంటు 1971లో 24వ రాజ్యాంగ సవరణ చేసింది. దీని ప్రకారం ఆదేశిక సూత్రాల అమలు కోసం రాజ్యాంగంలో ఏ బాగాన్నైనా సవరించే అధికారం పార్లమెంటుకు ఉంది. 1973లో కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు బెంచ్ 13 మంది జడ్జీలు కలిగి 7:6 మెజారిటీతో 24వ సవరణను సమర్థించింది. సుప్రీంకోర్టు చరిత్రలో 13మందిని మించిన బెంచ్ లేనేలేదు.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మద్రాస్ రాష్ట్రంలో రిజర్వేషన్లు క్రమక్రమంగా పెరగడం ప్రారంభించాయి. 1971ల నాటికి అప్పటి డీఎంకే ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 25 శాతం నుంచి ఒక్కసారిగా 31 శాతానికి పెంచింది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు 16 నుంచి 18 శాతానికి పెంచింది. దీంతో 1971ల నాటికి తమిళనాడు రాష్ట్రంలో రిజర్వేషన్లు 49 శాతానికి చేరాయి. ఆ తర్వాత 1980ల నాటికి ఎంజీ రామచంద్రన్ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 31 శాతం నుంచి 50 శాతానికి పెంచడం జరిగింది. దీంతో బీసీ, ఎస్సీ, ఎస్టీల మొత్తం రిజర్వేషన్ల శాతం 68 శాతానికి చేరింది. ఆ తర్వాత 1989లో డీఎంకే ప్రభుత్వం గిరిజనులకు ప్రత్యేకంగా మరో 1 శాతం రిజర్వేషన్‌ను పెంచుతూ నిర్ణయం తీసుకుంది .( అంతకు ముందు ఎస్సీ,ఎస్టీలకు కలిపి రిజర్వేషన్లు ఉండేవి). ఇలా తమిళనాడులో రిజర్వేషన్ శాతం 69 శాతానికి చేరింది.

అప్పటి వరకు 69 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తోన్న తమిళనాడు ప్రభుత్వానికి, 1992లో ఇందిరా సాహ్ని వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (మండల్ కేసు) కేసులో సుప్రీంకోర్టు 9 మంది బెంచ్లో 6:3 మెజారిటీతో చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చింది. అరుదైన, అసాధారణ పరిస్థితుల్లో తప్ప దేశంలో రిజర్వేషన్లు 50 శాతం దాటరాదని తీర్పులో పేర్కొంది. ఇది తమిళనాడులో అప్పటికే అమలు అవుతున్న 69 శాతం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉంది. అయితే, 69 శాతం రిజర్వేషన్లను యథావిధిగా అమలు చేసేందుకు తమిళనాడు రాజకీయ నేతలు రాజకీయ చతురతను ప్రదర్శించారు. ప్రజలు కూడా అంతే చైతన్యంతో ముందుకు కదిలారు. నాటి తమిళనాడు సీఎం జయలలిత వ్యూహాత్మకమైన తీరుతో వ్యవహరించింది.

ఇందిరా సాహ్నీ కేసు తీర్పుతో తమిళనాడు రిజర్వేషన్లు ప్రమాదంలో పడ్డాయి. దీంతో జయలలిత ప్రభుత్వం తమిళనాడు రిజర్వేషన్ చట్టాన్ని తెచ్చింది. 1994 తమిళనాడు శాసన సభలో చట్టం - 45 ను ఆమోదించింది. ఈ చట్టం రాష్ట్రంలోని విద్య, ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు 69 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నది ప్రధాన లక్ష్యం. ఆ తర్వాత 69 శాతం రిజర్వేషన్ల అమలుకు రాజ్యాంగ రక్షణ కల్పించే దిశగా అడుగులు వేసింది. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో 69 శాతం రిజర్వేషన్ల అమలును జయలలిత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సాయంతో చేర్పించగలిగింది. ఇందుకు 1994లో 76వ రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్‌లో 69 శాతం తమిళనాడు రిజర్వేషన్ల అంశాన్ని చేర్చడం జరిగింది. ఈ షెడ్యూల్‌లో చేరిన చట్టాలపై న్యాయస్థానాలు సమీక్షించలేవు. ఇలా తమిళనాడు రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించబడింది. ఈ కారణంగా, రిజర్వేషన్లు 50 శాతం పరిమితి దాటకూడదని సుప్రీం తీర్పు ఇచ్చినప్పటికీ, తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి.

భారతదేశంలో ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు జనాభా, సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనుకబాటు అంశాల ప్రాతిపదిక లేకుండా 50% పరిమితిని దాటించారు. దీనికి ఒక కమిషన్ లేదు. 2019లో జనవరి 7న కేంద్ర మంత్రివర్గం ఈడబ్ల్యుఎస్ 10% రిజర్వేషన్లను అగ్రకుల పేదలను ఆర్థిక వెనుకబాటుగా భావించి అనుమతినిచ్చింది. జనవరి 8న లోక్సభ, 9న రాజ్యసభ, 12న రాష్ట్రపతి ఆమోదించి 123వ సవరణ బిల్లును 103వ రాజ్యాంగ సవరణ చట్టం చేసింది. వెంటనే జనవరి 14న అమలు చేసింది. దేశ జనాభాలో 15% మించి లేని అగ్రకులాలల్లో ఆర్థికంగా వెనుకబడిన వారిని అంచనా వేసినా 5%నికి మించి లేరు. కానీ అగ్రకుల నాయకులు పార్లమెంటులో ఉన్నందున 2/3 మెజారిటీతో 103వ సవరణ చట్టం చేసింది. 2022లో జనహిత అభియాన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు కేవలం 5మంది బెంచ్ కలిగి 3:2 మెజారిటీతో ఈడబ్ల్యుఎస్ 10% రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధమే అని తీర్పునిచ్చింది.

భారతదేశ జనాభాలో సగం(50% బిసిలు), తెలంగాణ జనాభాలో 56% బిసిలు ఉన్నారు. 15% ఉన్న అగ్రకుల జనాభాకు 10% రిజర్వేషన్లు ఇస్తే సహజ సిద్ధంగానే అన్ని రంగాల్లో వెనుకబడిన వర్గాలు అయిన బిసిలకు జనాభా ప్రకారమైనా రిజర్వేషన్లు కల్పించాల్సిన బాధ్యత పార్లమెంటు, సుప్రీంకోర్టుల మీదనే ఉంది. 1992లో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చిన 243డి(6) ప్రకారం పంచాయతీల్లో %దీజ%లకు రిజర్వేషన్లు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వాల అధికారం కల్పించారు. 74వ సవరణ ద్వారా చేర్చిన 243టి ప్రకారం మున్సిపాలిటీల్లో బిసిలకు రిజర్వేషన్లు ఇచ్చే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించారు.

- అయితే మొత్తం రాజ్యాంగంలో

50% రిజర్వేషన్లు దాటకూడదు అని ఎక్కడా లేదు. 368 అధికరణ ప్రకారం పార్లమెంటు భారతదేశ ప్రజల అవసరాలకు తగ్గట్టుగా రాజ్యాంగ సవరణ చేయవచ్చు. 137వ అధికరణ ప్రకారం సుప్రీంకోర్టు పునఃసమీక్ష అధికారాన్ని ఉపయోగించి తన పాత తీర్పులను రద్దు చేసి కొత్త తీర్పులను ఇవ్వవచ్చు. ఎలా అంటే గోలాక్నాథ్ కేసులో 11మందితో ఇచ్చిన తీర్పును 1973లో కేశవానంద భారతి కేసులో 13 మందితో ఇచ్చిన తీర్పు రద్దు చేసింది. అలాగే ఇందిర సాహ్ని కేసులో 9మందితో ఇచ్చిన తీర్పును ఇప్పుడు సుప్రీంకోర్టు 11 మంది బెంచ్ మార్కుతో రద్దు చేసి 50% రిజర్వేషన్ల పరిమితి అనేది బిసిల రిజర్వేషన్లకు అడ్డుకాదు అని తీర్పు ఇవ్వవచ్చు. దేశ జనాభాలో సగం అయిన బిసి ల రిజర్వేషన్లు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అమలు కావడం లేదు. మీరిచ్చిన 50% పరిమితిని ఎత్తివెయ్యండి అని సుప్రీంకోర్టులో ప్రజలు క్యూరేటివ్ పిటీషన్ వెయ్యాలి. పార్లమెంటు మీద ఒత్తిడి పెంచే ఉద్యమాలు పురుడుపోసుకొని, దేశమంతా వ్యాపించి, వెంటనే 107వ రాజ్యాంగ సవరణ చట్టం తెచ్చేలా ప్రభావితం చెయ్యాలి. 9వ షెడ్యూల్లో బిసి రిజర్వేషన్లు చేర్చాలి. రిజర్వేషన్స్ అంటే వాటా అని అర్థం చేసుకోవాలి.

వాటా అనే దానికి భూమిక జనాభా. జనాభాకు భూమిక ఓట్లు . ఓటుకు భూమిక సీటు . సీటు అంటే అధికారం .... ఈ అధికారం కావాలి అంటే ప్రస్తుతం రిజర్వేషన్స్ కావాలి..

ఈ రిజర్వేషన్స్ కావాలి అంటే చైతన్యం పొందాలి.

చైతన్యాన్ని అస్తిత్వ పునాదుల మీద నిలబెట్టాలి.

అప్పుడే సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లోకి బిసిల ప్రాతినిథ్యం పెరుగుతుంది.



పులుమద్ది సత్యం (పిహెచ్డి - ఓయు)

## కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల నుండి బీజేపీ లో చేరిక



సత్యమేవ జయతే/హత్నూర:సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని నవాబుపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల నుండి మెదక్ ఎంపీ రఘునందన్ రావు,మండల పార్టీ అధ్యక్షులు నాగ ప్రభు గౌడ్, ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరిన యువకులు ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో నవాబుపేట గ్రామంలో బిజెపి తరపున సర్పంచ్ ఎంపీటీసీ అభ్యర్థులను భారీ మెజార్టీ తో గెలిపించుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి గిఫ్ట్ ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలో నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా అమలు చేస్తున్నారని అందుకు యువత బిజెపి పార్టీ వైపు ముగ్గు చెప్తున్నారని రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్రంలో విజయకేతనం ఎగరవేయడం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు. బిజెపి పార్టీలో చేరిన యువకులు కంకర శ్రీశైలం, మల్లేశం, జక్కుల పరమేష్, మల్లేష్, బడంపేట వెంకటేశం, నరసింహులు, అశోక్, నరేందర్, వెంకటేష్, గొల్ల చింటూ, మంగలి మామయ్య, ఆర్ కృష్ణ, జె లక్ష్మణ్, వీరికి బిజెపి ఎంపీ రఘునందన్ రావు పార్టీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చంద్ర గౌడ్, నవాబుపేట బూత్ అధ్యక్షుడు మల్లేశం, పాండు, రామచందర్, శ్రీశైలం, జనార్దన్, మల్లేశం, బీరప్ప, వెంకటేష్, గుప్తా, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి.





సత్యమేవ జయతే/హత్నూర: పాడి పశు పెంపకందారులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించాలని మండల పశు వైద్యాధికారులు డాక్టర్ హేమలత, సంధ్యారాణిలు సూచించారు.మండల కేంద్రమైన హత్నూర,మధుర, దేవులపల్లి, చింతల్ చెరువు గ్రామాలలో చేపట్టిన ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలన్నారు. ఇప్పటివరకు గ్రామంలోని 303 పశువులకు టీకాలు వేయడం జరిగిందన్నారు.ఈ నెల అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 వరకు ప్రతి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బందిలు భాగ్యలక్ష్మి,గోపాలమిత్ర, సుధాకర్,రాజిరెడ్డి,నాగేష్, సంగమేశ్వర్ రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత.



సత్యమేవ జయతే/హత్నూర : సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం తెల్లరాళ్ల తాండ గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హత కలిగిన లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు నినావత్ మల్లేష్ చేతుల మీదుగా ప్రొసీడింగ్ కాపీలను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందన్నారు. ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్ పత్రాలను అందజేయడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుభాష్,రాజు, సికిందర్,లక్ష్మణ్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ స్వర్గీయ బివి రాజు105 జయంతి వేడుకలు




















సత్యమేవ జయతే/నర్సాపూర్:మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోని బివి రాజు ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ పద్మభూషణ్, స్వర్గీయ బీవీ రాజు 105 జయంతి వేడుకలను, కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విష్ణు విద్యా సంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ హాజరై కళాశాలలో ఉన్న స్వర్గీయ బీవీ రాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ బీవీ రాజు స్థాపించిన విద్యాసంస్థలు నేడు మహా వృక్షాలుగా మారి ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాయని గుర్తు చేశారు. బివి రాజు స్థాపించిన సిమెంటు పరిశ్రమ, తో పాటు విద్యాసంస్థలు స్థాపించి అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని గుర్తు చేశారు. అనంతరం నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు ,అనాథ ఆశ్రమంలో వృద్ధులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్ దుబే, మేనేజర్ బాపిరాజు, ఏవోలు సురేష్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే
గురువారం 16 అక్టోబర్ 2025

## ఈ నేల 18న తెలంగాణ రాష్ట్ర బంద్.

### -విజయవంతం చేయాలని బీసీ సంఘాల నేతలు పిలుపు.



సత్యమేవ జయతే/హత్నూర:రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ లను కేంద్ర ప్రభుత్వం,హైకోర్టు స్టే విధించడాన్ని నిరసనగా జాతీయ బీసీ సంఘ నేత ఆర్ కృష్ణయ్య ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 18వ తేదీ న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్రవ్యాప్త బంద్ ను సమిష్టిగా విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, ఉపాధ్యక్షులు బట్టు మారుతీ రాజు పిలుపునిచ్చారు. బుధవారం హత్నూర మండలం దౌల్తాబాద్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల కక్షపూరిత వైఖరి అవలంబిస్తుందని, శాసనసభలో స్థానిక సంస్థలు, విద్యా,ఉద్యోగ,ఉపాధి రంగాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు ఆమోదించి కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదికను అందించిందన్నారు. ఇంత కాలమైన బిల్లు ఆమోదించకుండా బీసీలను దగా చేస్తూ కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని బీసీ జాతి గ్రహించాలని అన్నారు. 42% బీసీ రిజర్వేషన్లపై కేంద్ర, హైకోర్టు స్టే ఇవ్వడంపై వ్యతిరేకిస్తూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చిందని, ఈ బంధు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కరీంపూర్ గ్రామస్తులకు శుభవార్త.

### బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాజా మాజీ సర్పంచ్ సుందరి అనిల్ గారి తరఫున ఉచిత పథకాలు.



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.(1) కరీంపూర్ గ్రామంలో నివసిస్తున్న ప్రతి ఆడ పిల్ల వివాహానికి రూ,,105116/-(ఒక లక్ష ఐదు వేయుల నూట పదా అరు రూపాయలు) ఇవ్వబడును,
(2)కరీంపూర్ గ్రామం లో నివసిస్తున్న ప్రతి అబ్బాయి వివాహానికి రూ,, 55116./, (యాభై ఐదు వేయుల నూట పద ఆరు రూపాయలు).ఇవ్వబడును.
(3) కరీంపూర్ గ్రామ ప్రజలకు పెళ్లి లకు ఎంగేజ్మెంట్. మరియు బర్త్డే లకు అన్ని శుభ కార్యలకు ఫంక్షన్ హాల్ ఉచితంగా ఇవ్వబడును.
(4) కరీంపూర్ గ్రామంలో నివసిస్తున్న అన్నిమతాల వర్గాల ప్రజలకు ఎవరు మరణించిన ను దహన సంస్కారాల నిమిత్తం రూ, 11000/.పద కొండు వేయుల రూపాయలు)ఆర్థిక సహాయం అందించబడును.
(5)గ్రామలో నివసిస్తున్న ప్రజలకు అనారోగ్య పరంగా ఆపరేషన్ నిమిత్తమై ఖర్చులకోసం రూ,15000/.పది ఐదు వేయులు ఇవ్వబడును
(6) గ్రామంలో ప్రతి సంవత్సరం రంజాన్ పండుగకి గ్రామస్తులందరికీ ఇఫ్తార్ విందు ఇవ్వడం జరుగుతుంది
(7) గ్రామంలో ప్రతి సంవత్సరం మొహరం పండుగకి గ్రామస్తులందరికీ అన్నదానం ఏర్పాటు చేయడం జరుగుతుంది
(8)గ్రామ లో సొంత ఇల్లు నిర్మాణానికి స్లాబ్ సమయంలో రూ, 21000/.(ఇరువైఒక్కవేయులు)ఆర్థిక సహాయం ఇవ్వడం జరుగుతుంది
ఈ పథకాలు రాజకీయాలతో సంబంధం లేకుండా కులాలకు మతాలకు అతీతంగా గ్రామంలో నివసిస్తున్న ప్రజలకు ఇవ్వడం జరుగుతుంది.
ప్రజాస్వామ్య బద్దంగా డిసిసి ఎన్నిక...

## సమగ్ర కూరగాయల వ్యవసాయం తేనెటీగల పెంపకం వర్మి కంపోస్ట్ తయారీ గురించి రైతులకు అవగాహన సదస్సు....

### ఉద్యాన శాఖ అధికారి అనూష రెడ్డి....



సత్యమేవ జయతే - గుమ్మడిదల సమగ్ర కూరగాయల వ్యవసాయం తేనెటీగల పెంపకం వర్మి కంపోస్ట్ తయారీ గురించి బుధవారం రైతులతో ఉద్యాన శాఖ అధికారి అనూష రెడ్డి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అనూష రెడ్డి మాట్లాడుతూ గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి పంచాయతీ పరిధిలోని రైతులకు రాష్ట్రీయ కృషి వికాస్ యువజన పథకం కింద వర్ష ఆధారిత కూరగాయల పంటల అభివృద్ధి పథకం ద్వారా కూరగాయలు వేసుకునే రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టినటువంటి పథకాలను రైతులకు వివరంగా వివరించారు. తేనెటీగల పెంపకంతో పాటు వర్మి కంపోస్ట్ ఎరువులను రైతులే తయారు చేసుకునే విధంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ ఇన్చార్జ్ సిహెచ్ పండరి, ఏఈఓ అస్మిత రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు తేల్చాకే.. ఎన్నికలకు వెళ్లాలి.

## 42 శాతం సాధించుకునేందుకు ఐక్యంగా ఉద్యమిద్దాం

**- అఖిలపక్ష నాయకుల మద్దతుతో బీసీ బంద్**

**- పార్టీతకతీతంగా పాల్గొని జయప్రదం చేద్దాం.**

**- సన్నాహక సమావేశంలో అఖిలపక్ష పార్టీల నాయకులు.**

తాండూరు,: సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అంశాన్ని తేల్చిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని తాండూరు అఖిలపక్ష పార్టీల నాయకులు అన్నారు. బుధవారం బీసీ జేఏసీ నాయకులు కందుకూరి రాజ్ కుమార్, ఈడిగ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని వినాయక ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, టీజేఎస్, సీపీఐ, సీపీఎం అఖిలపక్ష పార్టీలతో పాటు బీసీ, ఎస్సీ, ఎసీ, మైనార్టీ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుపై హైక్టోర్టులో స్టే విధించడాన్ని నిరసిస్తూ ఈనెల 18న జరిగే తాండూరు బంద్ అనే అంశంపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేలా ప్రధాని మోడి, సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకరావాలన్నారు. రిజర్వేషన్ల అంశం తేలిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈనెల 18న నిర్వహించే తాండూరు బంద్ కార్యక్రమాన్ని పార్టీలకతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



బీసీల బంద్ జయప్రదానికి అన్ని పార్టీల, సంఘాల నాయకులు జై కొట్టారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, డీసీసీబీ జిల్లా వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్లు రాజుగౌడ్, మురళీకృష్ణ గౌడ్, నాయకులు ఉత్తమ్ చంద్, డా. సంపత్ కుమార్, బీజేపీ నాయకులు యు.రమేష్ కుమార్, పటేల్ విజయ్ కుమార్, సుదర్శన్ గౌడ్, టీజేఎస్ నాయకులు సోమ శేఖర్, మాజీ ఫ్లోర్ లీడర్లు లింగదలి రవికుమార్, సుమిత్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్, పట్లోళ్ల నీరజాబాల్ రెడ్డి, సీపీఐ, సీపీఎం నాయకులు శ్రీనివాస్, మల్కయ్య, బీసీ సంఘం నాయకులు సయ్యద్ షకూర్, గడ్డం వెంకటేష్, అనిత, సోషల్ మీడియా ఇంచార్జ్ బస్వరాజ్, జుంటుపల్లి వెంకట్, పరమేష్, లక్ష్మణ్ చారి, అబ్బని బసయ్య, పర్యాద రామకృష్ణ, కురుమ సంఘం డివిజన్ గౌరవాధ్యక్షులు న్యాయవాది గోపాల్. పూజారి పాండు, వివిధ పార్టీల, కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు...

# ఆర్.పి కాలనీ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాహా వేడుక కార్యక్రమం






కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15,సత్యమేవ జయతే ప్రతినిధి:-
కుత్బుల్లాపూర్ ప్రాజెక్ట్, హైదర్‌నగర్ సెక్టర్ లోని ఆర్.పి కాలనీ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాహా వేడుక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు మరియు యూ.హెచ్.డీ.ఎస్. బృంద సభ్యులు పాల్గొనడం జరిగింది. సి.డి.పీ.ఓ. రేణుక ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా 0-2 సంవత్సరాల పిల్లలకు "1000 డేస్ న్యూట్రిషన్ " ప్రాధాన్యతపై చర్చించారు. గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకోవడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా పుడుతుందని, తల్లీబిడ్డల ఆరోగ్య సంరక్షణలో ప్రభుత్వం చేస్తున్న సేవలను వివరించారు.ముఖ్యంగా "బాలల పెంపకం", శానిటేషన్, స్వచ్ఛతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. తల్లిపాలను తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. బాలల్లో లెర్నింగ్ డెవలప్‌మెంట్, బ్రెయిన్ డెవలప్‌మెంట్ అంశాలపై ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం 3%-%6 సంవత్సరాల పిల్లలకు అంగన్వాడీ డ్రాయింగ్ కార్యక్రమాలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో 80% హాజరు నమోదు కావడం ఈ కేంద్రానికి ప్రత్యేక సత్కారంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ డాక్టర్ శివం, ఐసీడీస్ ప్రాజెక్ట్ ఆఫీసర్, సి.డి.పి.ఓ. రేణుక, అంగన్వాడీ టీచర్లు, హెడ్ మాస్టర్ ,అంగన్వాడీ సూపర్వైజర్, సహాయ సిబ్బంది మరియు గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొనికార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గ్యాంగ్‌రేప్ ఘటనపై గవర్నర్ నివేదికస్వయంగా బాధితురాలిని కలిసి మరీ!దుర్గాపుర్ గ్యాంగ్‌రేప్ ఘటన- గవర్నర్ సీవీ ఆనంద్ బోస్ నివేదిక

బంగాల్‌లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. దుర్గాపూర్‌లో వైద్య విద్యార్థినిపై జరిగిన గ్యాంగ్‌రేప్ కేసు రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహావేశాలు రేకెత్తిస్తోంది. ఈ ఘటనపై రాష్ట్ర గవర్నర్ సీవీ ఆనందబోస్ స్వయంగా దర్యాప్తు జరిపి, తన నివేదికను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు పంపించారు.

రాజ్‌భవన్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, గవర్నర్ తన పరిశీలనలను, బాధితురాలు, ఆమె తల్లిదండ్రులతో చేసిన సమావేశ వివరాలను నివేదికలో సమగ్రంగా పొందుపరిచారు. "దుర్గాపూర్ ఘటనపై గవర్నర్ సమర్పించిన నివేదికను రాష్ట్రపతి ముర్ముకు పంపించాం. అదేవిధంగా ఒక ప్రతిని కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు కూడా అందజేశాం" అని రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. గవర్నర్ బోస్ వ్యక్తిగతంగా దుర్గాపూర్ వెళ్లి, బాధితురాలు, ఆమె కుటుంబాన్ని కలిశారు. బాధితిరాలు ఒడిశాలోని జలేశ్వర్‌కు చెందిన రెండో ఏడాది ఎంబీబీఎస్ విద్యార్థిని. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కూడా ఒడిశాకు చెందినవారే కావడం గమనార్హం.

ఏం జరిగింది?

అక్టోబర్ 10న సాయంత్రం సమయంలో బాధిత విద్యార్థిని తన మిత్రుడితో కలిసి భోజనం కోసం మెడికల్ కాలేజీ ప్రైవేట్ క్యాంపస్ బయటకు వెళ్లింది. అదే సమయంలో కొందరు వ్యక్తులు వారిని అడ్డగించి, ఆమెపై దారుణంగా దాడి చేసి గ్యాంగ్‌రేప్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనపై దర్యాప్తు మొదలైన తర్వాత పోలీసులు ఇప్పటివరకు ఆరుగురిని అరెస్ట్ చేశారు. వీరిలో



బాధితురాలి స్నేహితుడూ ఉన్నాడు.

రాజకీయ దుమారం

ఈ దారుణం వెలుగులోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రాజకీయ వేడి గరిష్ఠస్థాయికి చేరింది. ప్రతిపక్ష పార్టీలు తక్షణమే ప్రభుత్వాన్ని తీవ్రంగా దూషిస్తూ, మహిళా భద్రతలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడుతున్నాయి. తృణమూల్ కాంగ్రెస్ ఈ ఘటనను రాజకీయంగా ఉపయోగించుకోవద్దని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.గవర్నర్ బోస్ అయితే ఈ ఘటనను "మానవతకు మచ్చ"గా అభివర్ణించారు. "ఇలాంటి ఘోర సంఘటనలు రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాయి. బాధితురాలికి న్యాయం జరిగే వరకు నేను నిశ్శబ్దంగా ఉండను" అని ఆయన తెలిపారు.

న్యాయం కోసం గవర్నర్ కృషి

బాధిత కుటుంబం ఆర్థికంగా వెనుకబడిన నేపథ్యం కలిగి ఉందని గవర్నర్ తన నివేదికలో ప్రస్తావించారు. ఆమెకు కావాల్సిన అన్ని సహాయం అందేలా చూడాలని కేంద్ర ప్రభుత్వానికి సూచనలు ఇచ్చినట్లు సమాచారం. ఈ కేసులో దర్యాప్తు వేగంగా సాగుతుందని పోలీసులు చెబుతున్నారు. నిందితులపై దర్యాప్తు పూర్తి చేసి, త్వరలోనే చార్జ్‌షీట్ దాఖలు చేస్తామని వెల్లడించారు. దుర్గాపూర్ ఘటనతో రాష్ట్రంలో మళ్లీ మహిళా భద్రతపై చర్చ మొదలైంది. కాలేజీ పరిసరాల్లో భద్రతా లోపాలు ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం చర్యలు తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. మొత్తం మీద, గవర్నర్ నివేదికతో ఈ ఘటన దేశవ్యాప్తంగా దృష్టిని ఆకర్షించింది. ఇప్పుడు అందరి చూపులు కేంద్రం, రాష్ట్రం తీసుకునే నిర్ణయాలపై కేంద్రీకృతమయ్యాయి.డోర్ లాక్ వల్ల పెరిగిన మృతులు- నాన్ ఏసీ బస్సు ఏసీగా ఛేంజ్- రాజస్థాన్ ప్రమాదంలో కీలక విషయాలు వెలుగులోకి!

## కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ బలోపేతం చేయాలి - ఏఐసీసీ ఇన్చార్జి సూరజ్ సింగ్ ఠాగూర్

## వికారాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ సంఘటన్ సృజన్ అభియాన్ సమావేశం..

## డిసిసి అధ్యక్ష పదవికి దరఖాస్తుల స్వీకరణ...



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా....తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ గారి ఆదేశాల మేరకు, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి సూచనలతో,డిసిసి అధ్యక్షులు %ు% పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని చాయ్ ఇన్ కన్వెన్షన్ హాల్లో వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన నాయకులతో కాంగ్రెస్ పార్టీ "సంస్థాగత నిర్మాణ జిల్లాస్థాయి సంఘటన్ సృజన్ అభియాన్" సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఏఐసీసీ తరఫున ఇన్‌చార్జ్‌గా సూరజ్ సింగ్ ఠాగూర్, టీపీసీసీ నుండి ఎస్ టీ సెల్ నాయకులు బెల్లయ్య నాయక్, టీపీసీసీ ఉపాధ్యక్షులు నీలిమ, వేణు గౌడ్, మరియు శత్రు గార్లు పాల్గొన్నారు.సమావేశంలో డిసిసి అధ్యక్ష పదవి కోసం దరఖాస్తులను స్వీకరించారు.అనంతరం బూత్ స్థాయి కార్యకర్తలతో ఏఐసీసీ ఇన్‌చార్జ్ సూరజ్ సింగ్ ఠాగూర్ గారు మాట్లాడి పార్టీ బలపర్చడంలో ప్రతి కార్యకర్త పాత్ర కీలకమని పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం..




సత్యమేవ జయతే - గుమ్మడిదలగురువారం 16. అక్టోబర్ నాడు 132 కేవి గుమ్మడిదల కారణంగా జిన్నారం మండలం గుమ్మడిదల మండలంలోని 33/11 కెవి సబ్ స్టేషన్లకు ఆయా గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఇండస్ట్రియల్ ఫీడర్లలకు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడిఈ దుర్గాప్రసాద్ ఓ ప్రకటనలో గుమ్మడిదల విలేకరులకు తెలిపారు ఎందుకు రాను పారిశ్రామికవేత్తలు వినియోగదారులు సమస్యను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరుతున్నాం కార్యక్రమంలో గుమ్మడిదల ఏఈ రవీందర్ జిన్నారం ఏఈ వెంకటేశ్వర్లు విద్యుత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## యువశక్తికి డా. కలాం ఆదర్శం: యూత్ ఫర్ హ్యూమానిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ విద్యార్థుల దినోత్సవం.



సత్య మేవ జయతే. మనూర్‌సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ నియోజకవర్గం పరిధిలో మనూర్ మండలం

రాయిపల్లి: దేశ మాజీ రాష్ట్రపతి, భారతరత్న డా. ఏపీజే అబ్దుల్ కలాం గారి జయంతి సందర్భంగా, అక్టోబర్ 15వ తేదీన ప్రపంచ విద్యార్థుల దినోత్సవం (%జెతీశీ%ు ఖీఱబవఅ్‌శ%' %ఋు%) వేడుకలు రాయిపల్లిలో ఘనంగా జరిగాయి.

యూత్ ఫర్ హ్యూమానిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో, %ఫీరా% రాయిపల్లి (మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల) వేదికగా ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా డా. కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం విద్యార్థులను ఉద్దేశించి అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, "డా. కలాం గారి జీవితమే యువతకు ఒక గొప్ప సందేశం. సరళత, నిబద్ధత, గొప్ప కలలు కనడం... ఇవన్నీ ఆయన విద్యార్థులకు అందించిన ఆస్తి. ప్రతి విద్యార్థి తమ భవిష్యత్తును తామే తీర్చిదిద్దుకోగల శిల్పులని, ఈ దినోత్సవం వారి సామర్థ్యాన్ని గుర్తుచేస్తుంది. ప్రపంచ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విద్య మరియు విద్యార్థుల ప్రాముఖ్యతను గుర్తించడమే ఈ దినోత్సవం యొక్క లక్ష్యం" అని అన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు సైతం డా. కలాం బాల్యం, విద్యారంగంలో ఆయన చేసిన కృషి గురించి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు అమీర్, అనీద్, సంగమేశ్వర్, రెహ్మాన్, పాఠశాల ఉపాధ్యాయులు పండరి, ప్రశాంత్,రాజు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులను చైతన్యవంతం చేసేలా కృషి చేస్తున్న యూత్ ఫర్ హ్యూమానిటీ అసోసియేషన్‌ సేవలను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

## ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత ఏర్పాట్లు , పొరుగు రాష్ట్రాల ధాన్యం రాకుండా సరిహద్దులలో గట్టి నిఘా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్..

### ధాన్యం కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు..







సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా. ఖరీఫ్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం సేకరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ధాన్యం సేకరణ కోసం జిల్లాలో చేపట్టిన ఏర్పాట్ల గురించి కలెక్టర్ మంత్రుల దృష్టికి తెచ్చారు. జిల్లాలో ఈసారి ఖరీఫ్ లో 1 .52 వేల ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు చేశారని, 3,84,800 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు. నియోజకవర్గాల పరిధిలోని పలు మండలాలలో ధాన్యం దిగుబడులు వస్తున్నందున జిల్లాలో 129 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని , ఈ కేంద్రాలలో ధాన్యం సేకరణ జరిపేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని, రైతులు ధాన్యం విక్రయించిన 24 గంటల లోపే ట్యాబ్ ఎంట్రీ జరిగేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కూడా అందుబాటులో ఉంచుతామన్నారు.

ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ సజావుగా జరగాలని మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు స్థాయిలో 66.50 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ధాన్యం సాగు చేసినందున, 148.30 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడులు చేతికందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇందులో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సుమారు 8342 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 చొప్పున కనీస మద్దతు ధర చెల్లించడంతో పాటు, సన్న రకానికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 500 చొప్పున బోనస్ అందించనుందని తెలిపారు. బోనస్ అందిస్తున్నందున ఇతర రాష్ట్రాల నుండి కూడా సన్న ధాన్యం ఇక్కడికి తరలించి విక్రయించేందుకు పలువురు ప్రయత్నించే అవకాశాలు ఉన్నందున, పొరుగు రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో పోలీసు శాఖ జిల్లా యంత్రాంగంతో సమన్వయము ఏర్పర్చుకుని సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతుకు నష్టం వాటిల్లకుండా, ఇబ్బందులు ఎదురవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులతో ప్రారంభించాలని సూచించారు.

రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల వ్యవధిలో వారి ఖాతాలలో బిల్లులకు సంబంధించిన డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సదుపాయాలూ అందుబాటులో ఉండేలా చూడాలని, గన్నీ బ్యాగులు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు సరిపడా సంఖ్యలో సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని సూచించారు. ఎక్కువ సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకుని ధాన్యం తూకం జరిగేలా, ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు రవాణా జరిగేలా సరిపడా లారీలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ధాన్యం అమ్మకాలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు తెలియజేసేందుకు వీలుగా జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ తో కూడిన కంట్రోల్ రూమ్ ను నెలకొల్పాలని ఆదేశించారు. రైతుల నుండి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, నిరంతరం పర్యవేక్షణ జరపాలని కలెక్టర్లకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని తెలిపారు. పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు పూర్తి స్థాయి మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. రైతుల నుండి ఏ చిన్న ఫిర్యాదు రాకుండా చూసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు సరిపడా గిడ్డంగులు, స్టోరేజ్ పాయింట్లను గుర్తించాలని సూచించారు.

వీడియో కాన్ఫరెన్సు అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి కేంద్రంలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ , ట్రైనీకలెక్టర్ హర్ష్ చౌదరి ,డీఆర్డీఓ శ్రీనివాస్ , , డీఎస్ఓ సుదర్శన్ , సివిల్ సప్లైస్ డీఎం మోహన్ కృష్ణ,, జిల్లా వ్యవసాయ అధికారి రాజా రత్నం , డీసీఓ నాగార్జున , లీగల్ మెట్రాలజీ ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్ సారంగా పాణి , సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి నవ్య శ్రీ పుట్టినరోజు సందర్భంగా నోట్ బుక్స్ పంపిణి










సత్య మేవ జయతే,వినరాయణ ఖేడ్‌బీజేపీ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్ రెండవ కుమార్తె కూతురు నవ్యశ్రీ పుట్టినరోజు సందర్భంగా రుద్రారం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దశరథ్ మాట్లాడుతూ పిల్లల పుట్టినరోజు సందర్భంగా వృథా ఖర్చులు చేయకుండా విద్యార్థులకు సేవ చేయడం సంతృప్తిని ఇచ్చిందని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది అని అన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు దాతలు ముందుకు వచ్చి బాగు చేయాలని రుద్రారం పాఠశాల సిబ్బంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తున్నారని రాబోయే రోజుల్లో పీఎంశ్రీ పథకం ద్వారా పాఠశాలలో సౌకర్యాలు కల్పించేందుకు గ్రామస్తులు తమ పిల్లలను ఇక్కడే చదివించాలని అడ్మిషన్లు 120పై ఉంటే కేంద్ర ప్రభుత్వం పీఎంశ్రీ ద్వారా ప్రత్యేక నిధులు వస్తాయని అన్నారు.గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలి అన్నారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్, జగదీష్, దత్తు, జైపాల్,మరియు గ్రామ యువకులు విష్ణు, ప్రవీణ్,సురేష్, కార్తీక్, మల్లేశం, శ్రీజ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## లండన్ (బ్రిటన్).లో పర్యటన. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.



. సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా. యునైటెడ్ కింగ్ డమ్ పార్లమెంట్ ను సందర్శించిన తెలంగాణ శాసన బృందం. లండన్ లోని ప్యాలెస్ ఆఫ్ వెస్ట్ మిన్ స్టర్ లో ఉన్న గ్రేట్ బ్రిటన్ హౌజ్ ఆఫ్ పార్లమెంట్ ను సందర్శించి, అందులోని హౌజ్ ఆఫ్ లార్డ్స్ మరియు హౌజ్ ఆఫ్ కామన్స్ లను పరిశీలించిన తెలంగాణ శాసన బృందం.

బార్బడోస్ దేశంలో జరిగిన 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ కాన్ఫరెన్స్ అనంతరం స్టడీ టూర్లో భాగంగా లో పర్యటిస్తున్న తెలంగాణ శాసన బృందం.

తెలంగాణ శాసన సభాపతి శ గడ్డం ప్రసాద్ కుమార్ శాసన పరిషత్ చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ గారు, లేజిస్లేటివ్ సెక్రటరీ డాక్టర్ వి. నర్సింహా చార్యులు, అధికారులు బ్రిటీష్ పార్లమెంట్ ను సందర్శించారు.

### కారు గుర్తుకు ఓటు వేద్దాం..

### మాగంటి సునీత గోపినాథ్ గారిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం..

### పైలట్ రోహిత్ రెడ్డి..






సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపినాథ్ గారికి మద్దతుగా సోమాజిగూడ డివిజన్‌లో ఇంటి ఇంటి ప్రచారంలో పైలట్ రోహిత్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హైదరాబాద్ నగర అభివృద్ధికి కేసీఆర్ గారు చేసిన కృషిని ఓటర్లకు గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ గారిని భారీ మెజార్టీతో గెలిపించి, జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి పరంపర కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, సోమాజిగూడ బూత్ కమిటీ సభ్యులు, తాండూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

## నిబంధనకు విరుద్ధంగా.. పటాకుల దుకాణాల ఏర్పాటు



సత్యమేవ జయతే - ఆదిలాబాద్ ఆదిలాబాద్ : దీపావళి పండుగకు ప్రజలు పటాకులు కాల్చడం సాంప్రదాయంగా వస్తుంది. ఈ క్రమంలో పటాకుల దుకాణాలు ఏర్పాటు చేయడంలో వ్యాపారులు నిబంధనలు అతిక్రమిస్తుండగా పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక శాఖ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలో గాంధీ చౌక్ చౌరస్తా ప్రధాన రహదారి ఇరువైపుల బాణసంచ దుకాణాలు ఏర్పాటు చేశారు. ఇలాంటి అనుమతి లేకుండానే పటాకులు విక్రయాలు చేస్తున్న సంబంధిత శాఖ అధికారులు నిద్ర మత్తును వీడటం లేదు. జన సంచారం ఉండే ప్రదేశంలో పటాకుల దుకాణాల ఏర్పాట్లు చేయడంతో ఏదైనా ప్రమాదం చేసుకుంటే భారీగా ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నాయి. అందుబాటులో ఎలాంటి అగ్నిమాపక పరికరాలు ఉంచకుండానే దర్జాగా విక్రయాలు చేపడుతున్నారు. అయితే ఈ చౌరస్తా వద్ద వాహనాల రాకపోకలు కొనసాగుతుంటాయి. దుకాణాల వద్ద పటాకుల కొనుగోలు చేస్తుండడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. కొందరు వ్యాపారస్తులు పటాకుల కూడా ఎలాంటి భయం లేకుండా కాలుస్తున్నారు. దీంతో మార్కెట్‌కి వచ్చే జనం భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారుల స్పందించి పటాకుల దుకాణాలను జన సంచారం లేని ప్రదేశంలో ఏర్పాటు చేయాలని మండల వాసులు కోరుతున్నారు.

### మహాత్మా గాంధీ శాంతి పురస్కారం

### అవార్డు అందుకున్న వెంకటేష్ ముదిరాజ్




కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15, సత్యమేవ జయతే ప్రతినిధి:-సహకార స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా గాంధీ శాంతి పురస్కారం అవార్డు 2025 పురస్కారలలో భాగంగా ప్రత్యేక పురస్కారం అందుకున్న జాతీయ ముదిరాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేష్ ముదిరాజ్ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను గుర్తించి సహకార సంక్షేమ సంఘం వారు ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ స్పీకర్ మధుసూదనాచారి చేతుల మీదుగా సన్మానించి మహాత్మా గాంధీ శాంతి పురస్కారం అవార్డును అందజేసి అభినందించారు.

# అభిమాన నేతతో.. ఆత్మీయ భేటి..!

## - లండన్‌లో స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను కలిసిన హేమంత్ కుమార్

### - స్పీకర్‌తో కలిసి విందు, విశేషాలు...

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా. తాండూరు, : లండన్‌లో తన అభిమాన నాయకుడు, తెలంగాణ రాష్ట్ర స్పీకర్ ప్రసాద్ కుమార్‌తో తాండూరు మండలం చెంగోల్ గ్రామానికి చెందిన హేమంత్ కుమార్ ఆనంద క్షణాలను గడిపారు. లండన్ పర్యటనలో ఉన్న తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను తాండూరు మండలం చెంగోల్ గ్రామ మాజీ సర్పంచ్ హేమంత్ కుమార్ కలిశారు. ఇటీవల స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లండన్ పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. అయితే చెంగోల్ గ్రామ సర్పంచ్ హేమంత్ కుమార్ గత కొన్ని ఏండ్ల నుంచి లండన్ లో స్థిరపడ్డారు. లండన్ పర్యటనకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వచ్చారని విషయం తెలుసుకున్న హేమంత్ కుమార్ బుధవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.

గడ్డం ప్రసాద్ కుమార్ కు హేమంత్ కుమార్ అభిమానుడుగా ఉన్నారు. ఈ మేరకు తమ నాయకుడు లండన్ వచ్చారని తెలుసుకుని స్పీకర్ ప్రసాద్ కుమార్ ను హేమంత్ కుమార్ కలిశారు. స్పీకర్ ప్రసాద్ కుమార్ తో కలిసి హేమంత్ కుమార్



విందు చేశారు. అనంతరం పలు విషయాలపై చర్చించుకున్నారు. తన అభిమాన నాయకుడుతో కలిసి ఆనందంగా గడపడం పట్ల



హేమంత్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు..

# టూరిస్ట్ పోలీసులకు దిశానిర్దేశం:

## పర్యాటకుల భద్రతే లక్ష్యం జిల్లా ఎస్పీ శ్రీ కె.నారాయణ రెడ్డి...





సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా. వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, జిల్లా ఫారెస్ట్ అధికారి శ్రీ జ్ఞానేశ్వర్ గారితో కలసి ఇటీవల జిల్లాకు చెందిన “టూరిస్ట్ పోలీస్” అధికారులుగా “నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్” నందు ప్రత్యేక శిక్షణ పొందిన 10 మంది పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత బలోపేతం చేసి, పర్యాటకులకు అత్యుత్తమ భద్రత కల్పించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ టూరిస్ట్ పోలీస్ వ్యవస్థను తొలిసారిగా ప్రవేశపెట్టింది అని, పర్యాటకుల భద్రత, రక్షణ విషయంలో అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రముఖ పర్యాటక కేంద్రాలైన శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం, అనంతగిరి అటవీ ప్రాంతం, కోట్‌పల్లి రిజర్వాయర్ వంటి కీలక ప్రాంతాల్లో మరియు పర్యాటకులు వచ్చే మార్గాల్లో టూరిస్ట్ పోలీసులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ అధికారులు పర్యాటకులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, వారి యాత్ర ఆహ్లాదకరంగా ఉండేందుకు మార్గదర్శనం చేస్తూ, అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించాలని ఎస్పీ గారు ఆదేశించారు. ప్రత్యేక శిక్షణలో భాగంగా అధికారులు నేర్చుకున్న కమ్యూనికేషన్ నైపుణ్యాలు, విపత్తుల నిర్వహణ, పర్యాటక ప్రాంతాలలో నిఘా వ్యవస్థ పర్యవేక్షణ, మరియు ప్రథమ చికిత్స వంటి అంశాలను విధుల్లో సమయస్ఫూర్తిగా వినియోగించాలని సూచించారు. ముఖ్యంగా, పర్యాటక ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ,ప్రత్యేక నిఘా ఉంచి, శాంతిభద్రతలను పటిష్ఠంగా కాపాడాలని స్పష్టం చేశారు. టూరిస్ట్ పోలీసులు స్థానిక అటవీ, రెవెన్యూ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, జిల్లా పర్యాటక అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ నూతన వ్యవస్థ వికారాబాద్ పర్యాటక ప్రాంతాల ప్రతిష్ఠను ఇనుమడింపజేసి, పర్యాటకుల సంఖ్యను మరింత పెంచుతుందని ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి గారు ఆకాంక్షించారు.

ఇట్టి కార్యక్రమం లో జ్ఞానేశ్వర్ గారు, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ మంత్రుల తీరు దుశ్శాసనుడిని మించిపోయింది.. పొన్నంపై ఆర్ఎస్పీ ఫైర్

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : భర్తను కోల్పోయి బాధలో మాగంటి సునీత కన్నీళ్లు పెడితే డ్రామా, సీరియల్ అంటూ అవమానిస్తున్న కాంగ్రెస్ మంత్రుల తీరు దుశ్శాసనుడిని మించిపోయింది అని బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎట్టైనా గెలవాలని మహిళలను అవమానించేలా ఘోరమైన సంస్కృతికి తెరలేపింది కాంగ్రెస్ అని ఆయన మండిపడ్డారు. ఇందిరా గాంధీ చనిపోతే చాలామంది కన్నీళ్లు పెట్టుకున్నారు మీ దృష్టిలో అది కూడా సీరియల్, డ్రామానేనా? అని ఆర్ఎస్పీ నిలదీశారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు.




పొన్నం ప్రభాకర్ అన్న మాటలు చూస్తే.. ఇలాంటి మంత్రి కూడా కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా అని అనిపిస్తుంది. మాగంటి సునీత కన్నీళ్లు పెడితే డ్రామాలు చేయడం అందరికీ వచ్చు.. ఇది సినిమా కాదు సీరియల్ కాదు అనడం సరికాదు. రాజీవ్ గాంధీ, ఇందిరాగాంధీ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయినప్పుడు చాలా మంది కన్నీళ్లు పెట్టారు.. అది కూడా డ్రామాలేనా..? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

మాగంటి సునీత జామా మసీదు ఎదుట రోడ్డు మీద నిలబడి కాంగ్రెస్ బాకీ కార్డులు పంచితే కేసు నమోదు చేశారు. ఆమె మసీదులోకి వెళ్లలేదు, రోడ్డు మీద నిలబడి ప్రచారం చేయడం ఏ రకంగా నేరం అవుతుంది. డిప్యూటీ తహసీల్దార్ ఫిర్యాదు చేయగానే వెంటనే మాగంటి సునీత మీద, ఆమె కూతురు చిన్న అమ్మాయి అక్షర మీద కేసు నమోదు చేశారు. అలానే ఇతరులు అని మెన్షన్ చేశారు.. ఎందుకంటే ఇంకెవరైనా బీఆర్ఎస్ నాయకులు ప్రచారంలో తిరిగితే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైళ్లలో వేయాలని చూస్తున్నారు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

మాగంటి సునీత కన్నీళ్లు పెడితే అది ఒక డ్రామా, సీరియల్ అని అన్న పొన్నం ప్రభాకర్‌కు మహిళా కమిషన్ ఛైర్మెన్ నేరెళ్ల శారద నోటీసులు ఇచ్చారా? కేటీఆర్ మహిళలు బస్సులో ప్రయాణిస్తుంటే చేయని కామెంట్‌కు ఆయనకు నోటీసులు ఇచ్చి మహిళా కమిషన్‌కు వచ్చేదాకా పట్టుబట్టారు కదా.. ఇప్పుడు పొన్నం ప్రభాకర్‌కు నోటీసులు ఇవ్వరా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

# గాలికట్టు వ్యాధికి నివారణ టీకా.

. సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా. వికారాబాద్ మండలం లోని అన్ని పశువుల కు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు ఇప్పించాలని ఏ డి డాక్టర్ కే వి చంద్రశేఖర్ తెలిపారు ఈ రోజు మద్గుల్ చిటంపల్లి గ్రామం లో పశువుల కు టీకాలు వేశారు ఈ కార్యక్రమం ఈ రోజు 15-10-2025 నుండి నవంబర్ 14 వరకు ఉంటుందని తెలిపారు ఏ ఒక్క పశువును కూడ మారువకుండా అన్ని పశువుల కు ఇవ్వాలని మండల పశు వైద్యదికారిణి శ్వేత సామల గారికి సూచించారు ఈ రోజు మొత్తం 370 పశువుల కు టీకాలు ఇచ్చారు కార్యక్రమం లో సిబ్బంది రఘు పాపయ్య రైతులు పాల్గొన్నారు వ్యాక్సిన్ చేసిన ప్రతి పశు వుకు ఆన్లైన్ లో తప్పకుండా అప్లోడ్ చేయాలని కోరారు.



సత్యమేవ జయతే



### బీసీలపై హైకోర్టు స్టేకు వ్యతిరేకంగా ఈనెల 18న సంగారెడ్డిలో బంద్ %-% బీసీ విద్యార్థి సంఘం పిలుపు

**- హైకోర్టు ఇచ్చిన స్టే తీర్పు బీసీలపై అన్యాయం %-% 42 శాతం రిజర్వేషన్ల రక్షణ కోసం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్రవ్యాప్త బంద్ పిలుపు, బీసీ సంఘాలు, కుల సంఘాలు సంపూర్ణ మద్దతు**



సత్యమేవ జయతే – సంగారెడ్డి సంగారెడ్డి : బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర హైకోర్టు స్టే ఇచ్చినందుకు నిరసనగా ఈనెల 18న రాష్ట్రవ్యాప్తంగా బంద్ నిర్వహించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయిబాషా పిలుపునిచ్చారు. ఈ బంద్ పిలుపు బీసీ జేఏసీ చైర్మన్ ఆర్. కృష్ణయ్య ఆదేశాల మేరకు ఇచ్చినదని తెలిపారు.

సాయిబాషా మాట్లాడుతూ, "హైకోర్టు ఇచ్చిన స్టే తీర్పు బీసీలకు తీవ్రమైన అన్యాయం. ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదలైన తర్వాత స్టే ఇవ్వడం సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకం. భారతదేశ న్యాయ చరిత్రలో ఎప్పుడూ ఇలాంటి ఉదంతం జరగలేదు. వేలాది మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసిన తర్వాత కోర్టు ఇలా తీర్పు ఇవ్వడం అత్యంత అన్యాయం," అని పేర్కొన్నారు.

తమ వాదనలు వినకుండానే స్టే ఇచ్చారని ఆయన అభిప్రాయపడ్డారు. రిజర్వేషన్ కేసులో 30కి పైగా బీసీ సంఘాలు ఇంప్లీడ్ పిటిషన్లు వేసినా, కోర్టు వారిని వినకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. ఇది బీసీల అవమానం అని, దీని మూల్యం సమాజం మొత్తంగా చెల్లించక తప్పదని హెచ్చరించారు.

సాయిబాషా తెలిపారు, "సుప్రీంకోర్టు గతంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల సందర్భంలో 50 శాతం పరిమితిని ఎత్తివేసింది. అగ్రకులాలకు ఆ నిబంధన సడలిస్తే, బీసీల విషయంలో ఎందుకు కాదు? రాజకీయ రిజర్వేషన్లకు 50 శాతం సీలింగ్ అనేది అసంబద్ధం. విద్య, ఉద్యోగ రిజర్వేషన్లలో 'మెరిట్' అంశం ఉన్నా, రాజకీయ రిజర్వేషన్లలో అది వర్తించదు. ఇది పూర్తిగా రాజ్యాంగపరమైన హక్కు" అని వివరించారు.అదే విధంగా, న్యాయస్థానాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ప్రాతినిధ్యం లేకపోవడమే ఇలాంటి అన్యాయ తీర్పులకు కారణమని ఆయన పేర్కొన్నారు.

హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జీల నియామకాల్లో ఈ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.రిజర్వేషన్లు 20 శాతానికి తగ్గిస్తే బీసీలు అంగీకరించబోమని సాయిబాషా హెచ్చరించారు. "రిజర్వేషన్లు చట్టపరంగా, రాజ్యాంగబద్ధంగా అమలు చేయాలి. పార్టీల ప్రాధాన్యత కాకుండా ప్రజా హక్కుగా ఇవ్వాలి. డబ్బు ఉన్నవారికి కాకుండా సామాజికంగా వెనుకబడిన వారికి అవకాశం రావాలి," అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆశిష్ గౌడ్, మనన్, కసినిమణి, షెరా, ఫైసల్, ఫస్సి తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలుకు సిద్ధం కావాలి.. 24 గంటల్లోగా ధాన్యం తరలించాలని పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశం




సత్యమేవ జయతే – పెద్దపల్లి పెద్దపల్లి : జిల్లాలో వానా కాలం సీజన్ వరి ధాన్యం కొనుగోలుకు సంబంధిత అధికార యంత్రాంగం సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసి వరి ధాన్యాన్ని 24 గంటల్లోగా రైస్ మిల్లులకు తరలించాలని స్పష్టం చేశారు. సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం పంట కొనుగోలుపై అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలను కాస్తా ముందుగానే ప్రారంభించాలన్నారు. కొనుగోలు చేసిన 24 గంటల్లోగా రైస్ మిల్లులకు తరలించి ట్యాబ్ ఎంట్రీ చేయాలని సూచించారు. రైతులు వరి కోతల సమయంలో పాటించాల్సిన నిబంధనలపై అవగాహన కల్పించాలన్నారు. నవంబర్ చివరి వరకు జిల్లాలో 2 లక్షల పైగా మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసేలా కార్యాచరణ ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ఎం శ్రీకాంత్, డీఎంవో పీ ప్రవీణ్ రెడ్డి, డీఆర్డీవో కాళిందిని, డీఏవో బీ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరి : అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



సత్యమేవ జయతే – సంగారెడ్డి సంగారెడ్డి : రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పనిసరిగా వేయించుకోవాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని కంబాలపల్లి గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నివారణ శిబిరానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాలికుంటు వ్యాధి సోకిన పశువులలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గుతుందన్నారు. రైతులు ఈ వ్యాధిని మొదటి దశలోనే గుర్తించి పశు వైద్య అధికారుల సలహాలు తీసుకుంటే పశువులను రక్షించుకోవచ్చునని అన్నారు. పశువులున్న ప్రతి రైతు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ జెడీఏ వసంతకుమారి, మండల పార్టీ అధ్యక్షులు హన్మంతరావు పాటిల్, ఏడీఏలు ఆదిత్య వర్మ, ప్రభాకర్, స్థానిక అధికారులు సునీల్ దత్తు, హర్షవర్ధన్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఐక్యరాజ్యసమితిలో భారత స్వరం ఘనంగా మార్మోగింది %-% పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ

**- ఐక్యరాజ్యసమితి ఆర్థిక, పరిపాలనా సలహా సంఘం అధ్యక్షురాలు జూలియానా గాస్పర్ రుయాస్ మరియు ఆర్థిక నియంత్రణాధికారి చంద్రమౌళి రామనాథన్‌లతో భారత ప్రతినిధుల సమావేశం %-% ప్రపంచ శాంతి పరిరక్షణలో భారతదేశం కీలక పాత్రను పునరుద్ఘాటించిన గడ్డం వంశీ కృష్ణ**





సత్యమేవ జయతే – న్యూయార్క్

న్యూయార్క్ : భారత దేశానికి చెందిన గౌరవనీయ పార్లమెంట్ సభ్యులు, పెద్దపల్లి నియోజకవర్గ ఎంపీ గడ్డం వంశీ కృష్ణ గారు సహా భారత ప్రతినిధుల బృందం ఐక్యరాజ్యసమితి ఆర్థిక మరియు పరిపాలనా వ్యవహారాల సలహా సంఘం అధ్యక్షురాలు జూలియానా గాస్పర్ రుయాస్ మరియు ఐక్యరాజ్యసమితి ఉప ప్రధాన కార్యదర్శి, ఆర్థిక నియంత్రణాధికారి చంద్రమౌళి రామనాథన్‌లతో న్యూయార్క్ నగరంలో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఐక్యరాజ్యసమితి ఆర్థిక పరిస్థితి, ముఖ్యంగా ప్రపంచ శాంతి భద్రతా కార్యకలాపాలకు అవసరమైన నిధులపై విస్తృతమైన చర్చలు జరిగాయి. భారత ప్రతినిధులు ఈ సందర్భంగా ప్రపంచ శాంతి పరిరక్షణలో భారతదేశం పోషిస్తున్న కీలక పాత్రను స్పష్టంగా వివరించారు.

భారతదేశం ఎప్పటినుంచీ శాంతి, సహకారం, మానవతా విలువలకు అంకితమైన దేశమని గడ్డం వంశీ కృష్ణ గారు తెలిపారు. ప్రపంచంలోని అనేక దేశాలలో శాంతి స్థాపన కోసం భారత సైనికులు, పోలీసు దళాలు, సేవా సంస్థలు చూపిస్తున్న సేవలకు ఐక్యరాజ్యసమితి ఉన్నత స్థాయిలో ప్రశంసలు అందిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అలాగే ఐక్యరాజ్యసమితి ఆర్థిక వ్యవస్థల్లో పారదర్శకత, బాధ్యత, సమర్థత అవసరమని, అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక హక్కులు, అవసరాలు గౌరవింపబడే విధంగా విధానాలు రూపొందించాలని భారత ప్రతినిధులు సూచించారు.

ఈ సమావేశం ద్వారా అంతర్జాతీయ ఆర్థిక, పరిపాలనా వ్యవహారాల్లో భారతదేశం యొక్క స్వరం మరింత బలంగా వినిపించిందని, ప్రపంచ శాంతి మరియు సమగ్ర అభివృద్ధి దిశగా ఇది మరో ముఖ్యమైన అడుగు అని గడ్డం వంశీ కృష్ణ గారు అభిప్రాయపడ్డారు.

# బీసీల న్యాయమైన 42 శాతం రిజర్వేషన్ల కోసం రాష్ట్ర బంద్‌కు బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు - కేటీఆర్ హామీ

**- బీసీలకు న్యాయం చేయాలని బిఆర్ఎస్ ధృడనిశ్చయం %-% ఈనెల 18న బీసీ జేఏసీ తలపెట్టిన బంద్ ఫర్ జస్టిస్ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**





సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : బీసీలకు రాజ్యాంగపరమైన న్యాయం చేయాలని, వారిని మరింత బలపరచాలని తెలంగాణ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు ప్రకటించారు. బీసీ జేఏసీ పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్ ఫర్ జస్టిస్ కార్యక్రమానికి బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ చైర్మన్ ఆర్. కృష్ణయ్య, వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ వీజీఆర్ నారగోని, కో చైర్మన్ రాజారామ్ యాదవ్ తదితరులు కేటీఆర్ గారిని కలసి విజ్ఞాపన పత్రం అందజేశారు.

కేటీఆర్ మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్ న్యాయమైనదని, గతంలో కూడా బిఆర్ఎస్ ఈ అంశంపై బలమైన మద్దతు తెలిపిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు కేవలం మాటలకే పరిమితమైపోయాయని, బీసీలకు హక్కుగా రావలసిన వాటా ఇవ్వడంలో ఆ పార్టీ పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు.

ఈ సందర్భంగా బీసీ జేఏసీ కో చైర్మన్ రాజారామ్ యాదవ్ మాట్లాడుతూ, బంద్ పిలుపు ఏ పార్టీకి వ్యతిరేకం కాదని, ఇది బీసీలకు రావలసిన న్యాయమైన వాటా కోసం చేస్తున్న చట్టబద్ధమైన ఉద్యమమని తెలిపారు. దశాబ్దాలుగా బీసీలు ఎదుర్కొంటున్న అన్యాయాన్ని నివారించేందుకు రాజ్యాంగ సవరణ ద్వారానే శాశ్వత పరిష్కారం సాధ్యమని అన్నారు. రాష్ట్రం, కేంద్రం కలిసి రాజ్యాంగ పరమైన రక్షణలు బీసీలకు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ ఉద్యమం కులాలు, వర్గాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల మద్దతుతో విజయవంతం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు, బీసీ జేఏసీ చైర్మన్ ఆర్. కృష్ణయ్య, వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ వీజీఆర్ నారగోని, కో చైర్మన్ రాజారామ్ యాదవ్, కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణ, వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్, తెలంగాణ జర్నలిస్టుల ఫోరం ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### పెన్షనర్ల బకాయిలు వచ్చేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం.. రేవా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కోహెడ చంద్రమౌళి




సత్యమేవ జయతే జగిత్యాల : 2024 మార్చి నుండి ఇప్పటివరకు ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగుల, ఉపాధ్యాయుల ప్రయోజనాలు వచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తామని రేవా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కోహెడ చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో బుధవారం జగిత్యాల కలెక్టర్ కార్యాలయం ముందు రిటైర్డ్ ఉద్యోగులు నిరసన తెలిపి అనంతరం కలెక్టరెట్ ఏ ఓ కు వినతిపత్రం అందజేశారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి, ఉపాధ్యక్షులు గద్ద జగదీశ్వర చారి మాట్లాడుతూ ఏడాదిన్నర కాలంగా ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగులకు రావలసిన జిపిఎఫ్, జిఐఎస్, లీవ్ ఎన్కాష్మెంట్, కమ్యూటేషన్, గ్రాట్యూటీ అందలేదని అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వెంటనే రావాల్సిన బకాయిలు అందక పెన్షనర్లు నానా ఇబ్బందులు పడుతున్నారని, గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదన్నారు.ఈ విషయమై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన పెడచెవినపెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఎన్నం రాంరెడ్డి మాట్లాడుతూ పెన్షన్ బకాయిలు రాక ఇప్పటివరకు రాష్ట్రంలో 16 మంది పెన్షనర్లు చనిపోయారని చాలామంది అనారోగ్యంతో హాస్పిటల్లో డబ్బులు కట్టలేని పరిస్థితిలో దీనావస్థలో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే పెన్షన్లకు రావాల్సిన బకాయిలను ఏక మొత్తంగా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆర్గనైసింగ్ కార్యదర్శి మామిడాల లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ బకాయిలు వచ్చేంతవరకు పోరాటం చేయాలని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష కూడా చేద్దామని అన్నారు.కోశాధికారి కనపర్తి దివాకర్ మాట్లాడుతూ బకాయిలు రాక పెళ్లిళ్లు చేయలేక, ఇల్లు కట్టుకోలేక అనారోగ్యంతో బాధపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐల్నేని నరేందర్ రావు, వెంకటరమణ, నసీం అహ్మద్ కటకం ప్రభు,కరుణశ్రీ,రాందాస్, వేణుగోపాల్, విమల, చంద్రమౌళి,చంద్రశేఖర్, దుబ్బయ్య,మదన్ మోహన్ రావు,బాజోజి శ్రీనివాస్, పిన్నంశెట్టి శ్రీనివాస్,మోర గోవర్ధన్,అందే శ్రీనివాస్ బాదం పురుషోత్తం,సత్యనారాయణ రావు, శంకరయ్య, పోచయ్య, ఉదయ్ భాస్కర్,ప్రతాప్,శ్రీపాద వెంకటరమణ,చింతల రవీందర్ రెడ్డి,వై రవీందర్,దొడ్డ సత్యనారాయ, మురళి కృష్ణ,రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీని ప్రజలు తిప్పికొట్టాలి : ఎండీ జహంగీర్




సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా కుట్ర చేస్తున్న బీజేపీ గ్రామీణ స్థాయిలో ప్రజలు తిప్పి కొట్టాలని సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ పిలుపునిచ్చారు. సిపిఎం రామన్నపేట మండల కార్యాలయంలో బుధవారం జరిగిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి గవర్నర్, రాష్ట్రపతికి పంపి నెలలు గడుస్తున్నా ఆమోదించకుండా ఉద్దేశ పూర్వకంగా ఆలస్యం చేస్తూ ఎన్నికలను గందరగోళ పరుస్తున్నారన్నారు. రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు ఆమోదం తెలిపినా, గవర్నర్ ఎందుకు సంతకం పెట్టలేదో ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. గవర్నర్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి ఏజెంట్లుగా పనిచేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి బీజేపీ ప్రభుత్వంపై పోరాటం చేయాలన్నారు.

వెంటనే 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు జరిపి గ్రామాల్లో నెలకొన్న మౌలిక సమస్యలను పరిష్కారం చేయాలని, లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఢిల్లీ స్థాయిలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకుడు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి, జిల్లా కమిటీ సభ్యుడు బలుగూరి అంజయ్య, మండల కార్యదర్శి వరద, సభ్యులు కూరెళ్ల నరసింహచారి, బోయిని ఆనంద్, మండల కమిటీ సభ్యులు గన్నేబోయిన విజయభాస్కర్, భావనలపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, గొరిగె సోములు, గాదె నరేందర్, తొలుపునూరి శ్రీనివాస్, వేముల సైదులు, ఎండీ రషీద్, మేడి గణేశ్, డీవైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు శానకొండ రాము, మెట్టు శ్రవణ్ కుమార్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్, శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, శానగొండ వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి జితేందర్, కునూరు మల్లేశం, గుండాల ప్రసాద్, బొడిగె వెంకటేశ్ పాల్గొన్నారు.

## నామినేషన్ వేసిన బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత



సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత గోపీనాథ్ తొలి సెట్ నామినేషన్ వేశారు. షేక్‌పేటలోని తహశీల్దార్ కార్యాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు పద్మారావు, రావుల శ్రీధర్‌రెడ్డి, దీదీప్య రావు, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజ్‌కుమార్ పటేల్, సమీనా యాస్మిన్‌తో కలిసి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు.

ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి చెందడంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఉప ఎన్నికల కోసం ఎన్నికల సంఘం సోమవారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 21 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 22న నామినేషన్ల పరిశీలన, 24న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ఉంటుంది. నవంబర్ 11న ఉప ఎన్నికల పోలింగ్ జరుగనుండగా.. అదే నెల 14న కౌంటింగ్ నిర్వహించనున్నారు.

### చిట్టిగిద్ద అంగన్వాడీ సమస్యకు తక్షణ పరిష్కారం!

### - సామాజిక కార్యకర్త రత్నమోళ్ల రవీందర్ రెడ్డి (ఆర్.ఆర్.ఆర్) సేవలు ప్రజల మనసులు గెలుచుకున్నాయి



సత్యమేవ జయతే – వికారాబాద్ జిల్లా / నవాబుపేట, అక్టోబర్ 15 :నవాబుపేట్ మండలంలోని చిట్టిగిద్ద గ్రామ అంగన్వాడీ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య సమస్యపై తక్షణ స్పందన చూపిన సామాజిక కార్యకర్త రత్నమోళ్ల రవీందర్ రెడ్డి (ఆర్.ఆర్.ఆర్) సేవలను గ్రామస్థులు ప్రశంసలతో ముంచెసారు

గత కొన్ని రోజులుగా అంగన్వాడీ పాఠశాల ఆవరణ బురదమయంగా మారి చిన్నారులు, టీచర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీరు నిల్వ ఉండటంతో దోమలు, ఈగలు విస్తరించే ప్రమాదం నెలకొనగా, చిన్నారుల ఆరోగ్యం పట్ల ఆందోళన వ్యక్తమైంది. పరిస్థితిని గమనించిన అంగన్వాడీ టీచర్ వెంటనే రవీందర్ రెడ్డి గారిని సంప్రదించి సహాయం కోరారు.

**సొంత ఖర్చుతో పరిష్కారం**

ప్రభుత్వ సహాయం కోసం వేచి చూడకుండా, రవీందర్ రెడ్డి గారు స్వయంగా ముందడుగు వేసి, తన సొంత ఖర్చుతో పాఠశాల ముందు భాగంలో కాంక్రీట్ బెడ్ (సిమెంట్ రోడ్డు) వేసే పనులను ప్రారంభించారు. తక్కువ సమయంలో పనులు పూర్తిచేయడంతో చిన్నారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాఠశాలకు హాజరయ్యే పరిస్థితి ఏర్పడింది.

**గ్రామస్థుల కృతజ్ఞతలు**

ఆర్.ఆర్.ఆర్ గారి సేవా దృక్పథం, తక్షణ చర్య పట్ల గ్రామ ప్రజలు, టీచర్లు హర్షం వ్యక్తం చేశారు."ప్రభుత్వం స్పందించకముందే ప్రజల సమస్యలను పరిష్కరించే ఇలాంటి సామాజిక సేవకులు ప్రతి గ్రామంలో ఉండాలి," అని గ్రామస్థులు అన్నారు.చిన్నారుల ఆరోగ్యం, భద్రత పట్ల చూపిన చొరవతో రవీందర్ రెడ్డి గారు ప్రజల్లో విశేష గౌరవాన్ని సంపాదించారు.

## మోదీ బీసీ ల పక్షపాతి అని నిరూపించుకోవాలి : సిపిఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా

సత్యమేవ జయతే – కొత్తగూడెం

కొత్తగూడెం : ప్రధాని మోదీ బీసీల పక్షపాతి అని నిరూపించుకోవాలంటే బీసీలకు 42శాతం రిజర్వేషన్ అంశంపై పార్లమెంట్‌లో చట్టం చేసి 9 వ షెడ్యూల్ లో చేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్ పాషా కేంద్రాన్ని డిమాండ్ చేశారు. బుధవారం బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిందని అందుకు అనుగుణంగా శాసన సభలో అన్ని పార్టీల మద్దతుతో బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపిందన్నారు.

కేంద్రంలో అధికారంలో బీజేపీ తెలంగాణ బీసీ ప్రజల ఆకాంక్షను గుర్తించి పార్లమెంట్ లో చట్టం చేసి 9వ షెడ్యూల్ లో చేర్చితే తప్ప ఇది సాధ్యం కాదన్నారు. అనేక రంగాలలో బీసీలు వెనుకబడ్డారని




వారి న్యాయమైన కోరికను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నెరవేర్చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేలో బీసీలు అత్యధికంగా ఉన్నారని, దాని ప్రకారమే ప్రభుత్వం కార్యాచరణ చేసి శాసనసభలో బిల్లు పెట్టి ఆమోదించారన్నారు. బీసీల రిజర్వేషన్ పై ఈ నెల 18వ తేదీన చేపట్టిన తెలంగాణ బంద్ కు సీపీఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ప్రకటించారు. అనంతరం బీసీ రిజర్వేషన్ కు వ్యతిరేకంగా కోర్టులో కేసు వేసిన ఆ ప్రతులను దహనం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోదుమూరి సత్యనారాయణ, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా బాధ్యులు గుత్తుల శ్రీనివాస్, తూముల శ్రీనివాస్, బీసీ సంఘం నాయకులు కురిమిల్ల శంకర్, గుత్తుల సత్యనారాయణ, వంగా వెంకట్, లక్ష్మీపతి, సురేష్, ధీటి శ్రీనివాస్, సురేష్, చల్ల భాస్కర్, జూలూరి రఘుమాచారి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు కూసపాటి శ్రీనివాస్, మోదుగు జోగా రావు, బీ ఎస్ పీ రాష్ట్ర నాయకులు తాండ్ర వెంకటేశ్వర్లు, ఏ ఐ వై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖయ్యాం, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : సీనియర్ సివిల్ జడ్జి బి సౌజన్య

సత్యమేవ జయతే – ఝురాసంగంఝురాసంగం : ఆడపిల్లలు చట్టాలపై అవగాహన కలిగి అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డియల్యస్ఏ) సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి బి. సౌజన్య పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికాల విద్యాలయంలో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ, మహిళా సాధికారత కేంద్రం సంయుక్తంగా భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అంతర్జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమానికి జడ్జి హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. పిల్లల సంరక్షణ చట్టం, బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం వంటి నిబంధనలు బాలికల రక్షణకు బలమైన ఆయుధాలుగా నిలుస్తున్నాయని అన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తు లక్ష్యాలను నిర్ణయించుకొని క్రమశిక్షణతో కృషి చేస్తే తప్పక విజయాన్ని సాధిస్తారని ప్రేరేపించారు. బాలికల విద్య అంటే ఒక అమ్మాయి మాత్రమే కాదు ఒక కుటుంబాన్ని, ఒక సమాజాన్ని వెలిగించే శక్తి అని సూచించారు. ఈ సంవత్సరం థీమ్ ప్రకారం బాలికల హక్కులపై పెట్టుబడి పెట్టడమంటే భవిష్యత్తు సమాజంపై పెట్టుబడి పెట్టినట్టే అని పేర్కొన్నారు. అనంతరం ఆడపిల్లల ప్రాముఖ్యతను తెలియజేస్తూ మొక్కలు నాటడంతో పాటు నషా ముక్త భారత్ అభియాన్ పోస్టర్లను విడుదల చేసి ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. అంతకుముందు దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝురాసంగం కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమశాఖ, మండల ప్రత్యేకాధికారిణి






లలితకుమారి, సీడీపీవో అంజమ్మ, ఎస్ఐ క్రాంతికుమార్ పాటిల్, మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, ఐసిడిఎస్ పర్యవేక్షకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# " పాత అలైన్‌మెంట్‌నే అమలు చేయాలి "

### - ( ఆర్.ఆర్.ఆర్) పై రైతుల పోరాటం ఉధృతం:జేఏసీ చైర్మన్‌గా పి. నర్సింహా రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక





సత్యమేవ జయతే –వికారాబాద్ జిల్లా,అక్టోబర్‌లి15 : వికారాబాద్ జిల్లాలో రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్.ఆర్.ఆర్)భూసేకరణ అలైన్‌మెంట్ మార్పుపై రైతుల పోరాటం మరింత తీవ్రమైంది. కొత్తగా ప్రతిపాదించిన మార్పు వల్ల తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆరోపిస్తూ, భూబాధితులు మోమిన్‌పేట మండలం దేవరంపల్లి గ్రామంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రీజినల్ రింగ్ రోడ్ భూబాధితుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ని ఏర్పాటు చేసి, రైతుల ఏకగ్రీవ తీర్మానం మేరకు పి. నర్సింహా రెడ్డిని జేఏసీ చైర్మన్‌గా ఎన్నుకున్నారు.

సభలో పాల్గొన్న వందలాది మంది రైతులు, మహిళలు, గ్రామస్థులు తమ పసుపు పంట పొలాల మధ్య నిలబడి ప్రభుత్వ నిర్ణయంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "మా పొలాలు, మా బావులు – మా జీవనాధారం. అలైన్‌మెంట్ మార్పు వెనుక లాభాల ఆటలున్నాయి. దీనికి మేము తలవంచం," అంటూ నినాదాలు చేశారు.

**కొత్త అలైన్‌మెంట్‌పై తీవ్ర ఆరోపణలు**

జేఏసీ చైర్మన్‌గా ఎన్నికైన పి. నర్సింహా రెడ్డి మాట్లాడుతూ, అలైన్‌మెంట్ మార్పు వెనుక ఉన్న కుట్రను ప్రశ్నించారు. "గత (కేసీఆర్) ప్రభుత్వం హయాంలో నిర్ణయించిన పాత అలైన్‌మెంట్‌లో ప్రధానంగా గుట్ట భూములు, ప్రభుత్వ లావణ భూములు మాత్రమే ఉన్నాయి. రైతుల భూములకు పెద్ద నష్టం జరగేది కాదు. కానీ ప్రస్తుత ప్రభుత్వం కేవలం రెండు కిలోమీటర్ల తేడా కోసం మార్గాన్ని మార్చి, పెద్దల లేఅవుట్లు కాపాడే ప్రయత్నం చేస్తోంది. ఇది బహిరంగంగా పేద రైతులపై దాడి" అని ఆయన మండిపడ్డారు.

ఆయన దేవరంపల్లి గ్రామంలో జరగబోయే నష్టాన్ని వివరిస్తూ, "మా గ్రామంలో దాదాపు 500 ఎకరాల లావణ భూములు మరియు 60 ఎకరాల వ్యవసాయ భూములు కోల్పోతున్నాం. అంతేకాకుండా గ్రామంలోని మూడు బావులు, బోర్లు ధ్వంసమవుతాయి. ఒక్కో బావిపై మేము రూ. 3 నుండి రూ. 5 లక్షలు ఖర్చు పెట్టాం. ఈ నష్టానికి బాధ్యత ఎవరిది?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు. అంతేకాకుండా, పాత అలైన్‌మెంట్‌కే పర్యావరణ అనుమతులు తీసుకుని, కొత్త మార్గాన్ని బలవంతంగా అమలు చేయడం చట్టవిరుద్ధమని ఆయన ఆరోపించారు.

**పసుపు రైతుల ఆవేదన..లక్షల రూపాయల నష్టం**

ఈ సందర్భంగా పులిమామిడి గ్రామానికి చెందిన జేఏసీ చైర్మన్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ పసుపు రైతుల నష్టాన్ని వెల్లడించారు. "ఒక ఎకరం పసుపు పంటకు దాదాపు 25 నుండి 30 బస్తాల దిగుబడి వస్తుంది. దీని విలువ సుమారు లక్ష రూపాయల వరకు ఉంటుంది. ఇటువంటి లాభదాయకమైన పంట భూములను కోల్పోవడం వల్ల మేము తీవ్రంగా నష్టపోతున్నాం" అని ఆవేదన వ్యక్తం చేశారు.

కొత్త అలైన్‌మెంట్ పేద రైతులకు అన్యాయం చేస్తోందని, ఇది కేవలం ప్రభుత్వ పెద్దలకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు మేలు చేకూర్చే విధంగా రూపొందించబడిందని జనార్దన్ రెడ్డి ఆరోపించారు. "బీద సాధాల (పేద రైతుల) శాపనార్థాలతో ప్రభుత్వాలు నిలబడవు. ప్రభుత్వం కనువిప్పు చేసుకొని పాత అలైన్‌మెంట్ అమలు చేసి, పేద రైతులను, బక్క రైతులను కాపాడాలి" అని ఆయన డిమాండ్ చేశారు. ఈ వివాదం వెనుక జరిగిన ఆర్థిక లావాదేవీలపై మీడియా విచారణ జరపాలని ఆయన కోరారు.

ఉద్యమం మరింత ఉధృతం అవుతుంది

నర్సింహా రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని పాత చిమ్మల దారి అలైన్‌మెంట్‌ను తిరిగి అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేవరంపల్లి కేంద్రంగా ఆందోళన మరింత ఉధృతమవుతుందని ఆయన హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా రైతుల ఏకతా పిలుపు నేపథ్యంలో నవాబుపేట, ధరూర్, వికారాబాద్ మండలాల్లో కొనసాగుతున్న నిరసనలు మరింత విస్తరించే అవకాశం ఉంది. జేఏసీ చైర్మన్ నర్సింహా రెడ్డి అన్ని మండలాల రైతులు ఏకమై "పాత అలైన్‌మెంట్‌ను కాపాడే దిశగా ఏకగ్రీవంగా ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు.

## నడుస్తున్న వాక్యం..!



తనతోపరిచయం నిన్న మొన్నటిది కాదు
కొంగుముడి నాటినుంచే
ప్రతి అడుగూ ప్రేమపాదుల దారై సాగుతున్న
అందమైన జీవన ప్రయాణం!
తనకిచ్చిందేమీ లేదుగానీ
ఆదిలోనే చదువుకు అడ్డుపడ్డ వైకల్యానికి
కొత్త అడుగులు నేర్పి ఊతమయ్యాను
పట్టుసడలని నమ్మకానికి ప్రాణంపోశాను
తనకు చేసిందేమీ లేదుగానీ
పేదరికం ఆంక్షల అడ్డుగోడలైన ప్రతిసారీ
ఆమె ముందు ఆత్మ విశ్వాసమై నిలబడ్డాను
అన్ని వేళలా భరోసా వాక్యమై వెంట నడిచాను
కన్నవాళ్ళని పోగొట్టుకుని
పుట్టెడు ధ్ణుఖంలో ఉంటే
కంటి చెమ్మ తుడిచి
కలిసి జీవితం పంచుకుందామనే
ధైర్య వచనమయ్యాను గానీ
తనకు తానుగా నన్నేమీ అడగలేదు
ఒద్దికైన జంటను చూసి
కాలానికి కన్ను కుట్టిందేమో
ఇద్దరికీ శాశ్వతమైన వైకల్యాన్ని అంటగట్టి
జీవితానికి సరిపడా విషాదాన్ని మిగిల్చింది
అయినా...కాలానికేం తెలుసు?
ప్రేమతో కట్టుకట్టి ఆత్మ స్థైర్యపు లేపనం పూసీ
ఇలా స్ఫూర్తి వాక్యాలమై నిలబెడతామని
తెలిసుంటే ఇంతటి గాయం చేసేది కాదేమో?
ఎన్ని గాయాలనైనా భరిస్తూ
తాను నిలబడుతూ నన్ను నిలబెడుతూ
బిడ్డల పలకలపై అక్షరాల్ని కలగంటూ
ఇంటినొక నిబ్బరవేదుకని చేసే తను..
నాతో తోడుగా నడుస్తున్న వాక్యం !

## భూమిని మాటాడనివ్వు..



మనమింకా బతికే వున్నామా ?
ఇదేదో భేతాళుని
భుజాన వేలాడే రాజు ప్రశ్న కాదు
వాదనలు ముగిసిన వేళ
వాడొక్క మాటతో ఫుల్ స్టాప్
పెట్టేసే వేళ
అటూ ఇటూగా
సరిపెట్టుకుంటే
నువ్వూ నేనూ కోల్పోయేదేమీ లేదు
వాడి తుపాకీ మొన ముందు
వారి మానం ఛిద్రమైన వేళ
కోర్టుల ముందు
నగంగా నిలబడిన
తల్లులను వంచించిన
నీ న్యాయం
నీకు నైతిక విజయమా?
కోల్పోయిన మానానికి
కళ్ళు లేని న్యాయం
ధర కడుతుందా?
తాను రుజువు చేయలేని
ఆ పదముగ్గురినీ
వాకపల్లిలో నిలబెడితే
న్యాయమేదో బిగ్గరగా
వినబడేది కదా?
పదారేళ్ళ నీ విచారణకు
తమ కొంగు చివర
కట్టుకున్న దమిడీ బిళ్ళ
ఫీజు చెల్లుబడేయ్యేది కదా
నల్ల గౌను పోలీసూ?
తిప్పి తిప్పి
నువ్ వాళ్ళు చదవమన్న
తీర్పు చదివి
కళ్ళు తుడుచుకుంటే
పోయిన మా నెత్తుటి ముద్దుబిడ్డ
డానియెల్ ప్రశ్న నీకెరుకవుతుందా?
భూమిని మాటాడనివ్వు
సత్యమేదో సూరీడు
ప్రకటిస్తాడు !

## నేటి లోకం

నీళ్ళ కోసం
కంటి నిండా కన్నీళ్ళు
విద్యుత్ కోసం
రోజంతా నిరీక్షణ
ధరల విఘాతాలకు
విలవిలలాడుతున్నజి
జన జీవనం
ఉద్యోగం, ఉపాధి లేక
వలస పక్షుల్లా యువత
విషపు కోరలతో
కాటేస్తున్న కల్తీ మద్యం
కులమత వైషమ్యాలతో
రక్త సిక్తమవుతూ
ప్రజానీకం
కామాంధుల దాడిలో
ప్రాణాలు విడుస్తున్న
మహిళా లోకం
విలువలు కోల్పోతున్న
ప్రజాస్వామ్యం
న్యాయ వ్యవస్థకే
రక్షణ లేని వైనం
ఓటు వేసిన
తప్పిదానికి
ఐదేళ్ళు జీవన్మరణ శిక్ష.

# ఆకుపచ్చని ధరిత్రి కోసం..

ఈ ధరిత్రికి ఏమైంది..? ఒకవైపు నీరు, గాలి, ధ్వని, కాలుష్యం.. మరోవైపు ప్రకృతి విధ్వంసం. 'యుగయుగానికి ప్రకృతిని చూసే విధానంలో మార్పురావొచ్చు. కానీ.. ప్రకృతి మాత్రం మారదు' అంటారు ప్రసిద్ధ ప్రకృతి తత్వవేత్త మసనోబు ఫుకుఓకా. నిజానికి ప్రకృతి మారడం లేదా? ప్రకృతిలో మార్పు రాదా? వంటి ప్రశ్నలు తలెత్తడం సహజం. అయితే.. ప్రకృతి స్వభావంలో మాత్రం ఎటువంటి మార్పూలేదు. వచ్చిందల్లా.. అభివృద్ధి పేరిట జరుగుతున్న ప్రకృతి విధ్వంసం.. ప్రకృతి సహజ గమనానికి అడ్డుతగులుతోంది. వాతావరణంలో పెను మార్పులు సంభవిస్తున్నాయి. రుతుపవనాలు గతి తప్పుతున్నాయి. కాలాలు తిరగబడుతున్నాయి. అడవులు అంతరిస్తున్నాయి. నీటి వనరులు తరిగిపోతున్నాయి. కొండలు కరిగిపోతున్నాయి. గనులు కనుమరుగవుతున్నాయి. సాగునేలలు తగ్గిపోతున్నాయి. కరువులు పెచ్చరిల్లుతున్నాయి. అకాల వర్షాలు సాధారణమవుతున్నాయి. తాగు, సాగు నీటి కష్టాలు పెరుగుతున్నాయి. తిండి గింజలు కరువవుతున్నాయి. ఆధునిక ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలివి. ఒకటి కాదు రెండు కాదు.. ఎన్నెన్నో సవాళ్లు. ప్రకృతి సహజ ఆకృతిని కోల్పోతుండటంతో జీవుల వునికి ప్రశ్నార్థకం అవుతోంది.. మానవుడి వికృత క్రీడలో ధరిత్రి దారుణంగా మోసపోతోంది. తన సహజసిద్ధమైన పచ్చదనాన్ని కోల్పోతోంది. ఈ విధ్వంసక ప్రయత్నాలు శతాబ్దాలుగా జరుగుతూనే వున్నా.. ఇటీవల కాలంలో మరింత ఊపందుకున్నాయి. మానవాళి ప్రశాంతంగా జీవించాలంటే ప్రకృతి, పర్యావరణం సజావుగా ఉండాలి. అప్పుడే భూమి నిండుకుండలా తొణికిసలాడుతుంది. పుడమితల్లి పచ్చదనం సంతరించుకొని కళకళలాడుతుంది.



విశ్వంలో అతి పెద్ద గ్రహం.. భూమి. పంచభూతాలలో ప్రధానమైనది.. భూమి. గాలి, నీరు ఆవరించి వున్నది కూడా ఈ భూమిపైనే. జీవుల మనుగడకు నిలయమైన ఆవరణ ఈ నేలే. ఇలాంటి భూమికి ముప్పు వాటిల్లుతోంది. అడవుల నరికివేత, కాలుష్య కారకాలు, విచ్చలవిడిగా రసాయనిక ఎరువుల వినియోగం, ఖనిజ వనరుల పేరిట జరుగుతున్న దోపిడితో ధరిత్రీ విలాపం రోజురోజుకూ అధికమౌతోంది. భూమిలోని వనరులన్నీ దోపిడీకి గురై.. తన సహజశక్తిని కోల్పోతున్నది. భూమికి తూట్లు పొడుస్తోన్న మైనింగ్ కార్యకలాపాలతో వాతావరణమే కలుషితమై జీవావరణం దెబ్బతింటోంది. విపత్తులు, ప్రకృతి ప్రకోపాలు విజృంభించి, నానాటికి సాగు చిక్కిపోతోంది. వనరుల లూటీ, పారిశ్రామిక కాలుష్యం కారణంగా భూతాపం పెరుగుతోంది. నిస్సారమౌతున్న భూమితో జీవజాతులకు ఆహారం, నీటికొరత ఏయేటికాయేడు అధికమౌతోంది. ఆహారభద్రత కరువై, పేదరికం, పౌష్టికాహార సమస్య పెను ముప్పులా ప్రపంచాన్ని వణికిస్తోంది. భూగోళం మీద మానవజాతి మనుగడ సాగాలంటే.. ముందు తిండి కావాలి. కేవలం వ్యవసాయోత్పత్తుల వల్లే భూగోళం వేడెక్కుతుందన్న వాదన అర్థరహితం. భూగోళం వేడెక్కడానికి ప్రధాన కారణం అభివృద్ధి చెందిన దేశాలు అవలంబిస్తోన్న అభివృద్ధి వ్యూహం. ఏ నియంత్రణ లేకుండా తరిగిపోయే ఇంధన వనరుల మీద ఆధారపడి, విలాసవంతమైన జీవితాలను గడుపుతున్నారని ఆర్థికరంగ నిపుణులు చెబుతున్న మాట. వాతావరణ మార్పులపై 2030 నాటికి కర్బన్ ఉద్గారాలను తగ్గించాలని పారిస్ ఒప్పందంలో చేసిన ప్రతిజ్ఞ నెరవేరకపోవచ్చని ఇటీవలే ఐరాస నివేదిక తేటతెల్లం చేసింది. ఉన్న భూమిని నాశనం చేసుకుంటూ.. చంద్రమండలం వైపు అడుగులేస్తున్నాడు మనిషి. ఎంత ఎత్తు ఎదిగినా.. కాళ్లు నేల మీదే వుండాలి. గాలి, నీరు, నేల, నింగి, నిప్పు అనే పంచభూతాలు సవ్యంగా వుంటేనే మానవ మనుగడ సాధ్యమవుతుంది. వీటిలో ఏ ఒక్కటి లోపించినా జీవనం అస్తవ్యస్తమవుతుంది. జీవజాతులకు హాని కలుగుతుంది.
'వృక్షో రక్షతి రక్షిత:' అనే ఆర్యోక్తిని శిరస్సున ధరించాల్సిన మనిషి.. ఆ నినాదాన్ని 'వృక్షో భక్షతి భక్షిత:'గా తలకెత్తుకున్నాడు. ఫలితంగా అడవుల నరికివేత తీవ్రతరమౌతోంది. దాని పర్యవసానమే భూ తాప తీవ్రత. మనిషి బుద్ధికి చెద పట్టిన దరిమిలా.. మొత్తం ప్రకృతినే లోకువ కట్టడంతో భూతాపం తీవ్రంగా పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా ఏటా లక్షల విస్తీర్ణంలో విస్తృతంగా వున్న శతాబ్దాల నాటి చెట్లు నేలకొరిగిపోతున్నాయి. మానవుడి స్వార్థానికి ముక్కలై ఇళ్లలో అలంకార వస్తువులుగా మారుతున్నాయి.
వాస్తవానికి 160 కోట్ల ప్రజలకు ఆహార భద్రత, ఇంధన వనరులతో పాటు జీవన వనరులను అడవులు కల్పిస్తున్నాయి. అయితే, ప్రపంచ మానవాళి ధనదాహానికి ఇప్పటికే 46 శాతం అడవులు కనుమరుగయ్యాయి. పట్టణీకరణ, జనాభా పెరుగుదల వల్ల.. వచ్చే 200 ఏళ్లలో 54 శాతం అడవులు హరించుకుపోవచ్చని నివేదికలు హెచ్చరిస్తున్నాయి. మన దేశం విషయానికొస్తే.. 33.3 శాతం అడవులు వుండాలి. కానీ, 21 శాతానికి మించిన వన సంపద లేదు. విలువైన వనాలు నరికేస్తున్నా అడ్డుకునే వారే కరువయ్యారు. ఫలితంగా 420 కోట్ల సంవత్సరాల ధరణీతలం.. అభివృద్ధి పేరుతో జరుగుతున్న భీభత్సం కారణంగా.. రాబోయే 80 సంవత్సరాలలో బూడిద కాబోతోంది. ఈ భూమి మీద ఉన్న సమస్త జీవజాతి క్రమంగా అంతరించిపోతున్నది. ఇప్పటికే కొన్ని జీవజాతులు అంతరించిపోయాయి. 2100 కల్లా ఈ భూమి మీద మానవుడు బతికే పరిస్థితి ఉండదని పలు పరిశోధనలు నొక్కి చెప్తున్నాయి. మనిషి చేసే కాలుష్యం వల్ల సమస్త భూగోళం వినాశనం దిశగా అడుగులేస్తోంది.

### భావితరాలకు అన్యాయం..

భావితరాలకు చక్కటి ఆహ్లాదకరమైన భూమిని ఇవ్వవలసిన మనం.. కలుషితమై, పర్యావరణ వినాశనం వైపు దూసుకుపోతున్న కరకు నేలను ఇవ్వబోతున్నామా? ఇంతటి విపత్కర పరిస్థితిలో వున్న భూగోళాన్ని పరిరక్షించే చర్యలు ఎందుకు చేపట్టలేదని మనల్ని మనం ప్రశ్నించుకుంటే దొరికే సమాధానం ఏమిటి? దీనికి ఎవరిని బాధ్యులను చేయగలం? ప్రకృతి వనరులను యధేచ్ఛగా దోచుకుంటున్న కార్పొరేట్ శక్తులనా? ఆ శక్తులకు ఊడిగం చేస్తున్న ప్రభుత్వాధినేతలనా? కళ్ల ముందే దోపిడీకి గురవుతున్న ధరిత్రీ విలాపాన్ని చూస్తూ కూడా ప్రశ్నించలేని మనమేనా?
ఏం చెప్పగలం?
సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి. ఈ విషయం అందరికీ తెలిసిందే. మరి ఇలాంటి భూమి పరిరక్షణపై ఎంతమందికి అవగాహన ఉందంటే మాత్రం సమాధానం శూన్యం. ధరిత్రీ పరిరక్షణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోకపోయినా పర్వాలేదు గానీ, హాని కలిగించకుండా ఉంటే చాలు. ఇందుకోసం అవగాహన అవసరం. అటు పర్యావరణం, వాతావరణంతో పాటు మనిషి జీవన శైలిలో రావలసిన మార్పుల ద్వారా.. భూ పరిరక్షణపై అవగాహన కల్పించాలి. ఈ క్రమంలోంచి వచ్చిందే 'ప్రపంచ ధరిత్రీ దినోత్సవం'. ప్రతియేటా ఏప్రిల్ 22న నిర్వహించే ధరిత్రీ దినోత్సవం మనకు ఈ విషయాలను గుర్తుచేస్తుంది. ప్రపంచదేశాలకు తమ పంథాను మార్చుకోమని చెపుతూ.. ప్రపంచవ్యాప్తంగా 193 దేశాలు ధరిత్రీ దినోత్సవంలో భాగమవుతున్నాయి. చాలా నగరాల్లో భూమితో మానవాళికి వున్న సంబంధాన్ని తెలుపుతూ.. అనేక కార్యక్రమాలు, ప్రచారంతో 'ధరిత్రి వారం' నిర్వహిస్తున్నాయి. సాధారణంగా ఏప్రిల్ 16తో మొదలై.. ఏప్రిల్ 22తో ఇవి ముగుస్తాయి. ఈ క్రమంలో నిర్వహించే కార్యక్రమాలు పర్యావరణంతో నడుచుకునే విధానాన్ని ప్రోత్సహించటానికి తోడ్పడతాయి. వాస్తవానికి ధరిత్రీ దినోత్సవం అనేది – భూమి, పర్యావరణానికి సంబంధించిన పండుగ. ప్రతి సంవత్సరమూ నిర్వహించుకునే ఒక చారిత్రక ఘట్టం. మనం భూమికి ఎంత సన్నిహితంగా అనుసంధానించబడి వుంటామో.. అంతే సన్నిహితంగా ఆ భూమిని రక్షించుకుంటాం.

### అది మన బాధ్యత...

విశ్వంలో మానవజాతిలాంటి జీవులను కలిగి వున్న ఒకే ఒక గ్రహం భూమి. దీనిపై జీవావిర్భావం దాదాపు 350 కోట్ల ఏళ్ల క్రితం జరిగింది. విశ్వంలో మనలాంటి జీవాలు గల ఇతర గ్రహం మరేదైనా ఉందా అనే దిశలో పరిశోధనలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. కానీ, ఇంతవరకూ ఆధారాలు దొరకలేదు. ఇప్పటి ధరిత్రిని అస్థిరపరిచే ఎన్నో చర్యలు కొనసాగుతున్నాయి. ధరిత్రిలోని అన్ని జీవాలను పలుమార్లు పూర్తిగా నాశనం చేయగల అణుబాంబులు అమెరికా వంటి పలుదేశాల దగ్గరున్నాయి. వీటిని సమకూర్చుకోడానికి మరికొన్ని దేశాలు తీవ్ర కృషి చేస్తున్నాయి. అణు యుద్ధాలు జరిగితే ప్రపంచ వినాశనాన్ని కోరి తెచ్చుకున్నట్లే. అణు యుద్ధాలను నివారించడంతో పాటు భూతాపాన్ని చల్లార్చే చర్యలకు పూనుకోకపోతే మన భవిష్యత్తు మన చేతిలో నుంచి జారిపోతుంది.
'నీతల్లి మోసేది నవమాసాలేరా.. ఈ తల్లి మోయాలి కడవరకురా.. కట్టె కాలేవరకురా' అంటాడో కవి. మనము.. మన పిల్లలు.. వారి పిల్లలు– తరతరాలు సురక్షితంగా వుండాలంటే.. సమృద్ధిగా ఆహారాన్ని తీసుకోవాలంటే– ఈ భూమిని కాపాడుకోవాలి. ఈ ధరిత్రి బాగుంటేనే ఈ భూమిపై ఆవాసమై వున్న జీవజాతులు బాగుంటాయి. ఈ ధరణి కాలుష్య కాసారమైతే.. భవిష్యత్తు అంధకారమే. ఈ హెచ్చరికనే ధరిత్రీ దినోత్సవం మరోసారి గుర్తు చేస్తోంది. అనాలోచిత మానవ చర్యల వల్ల కలుగుతున్న ప్రకృతి విధ్వంసాన్ని నిలువరించాలన్న బృహత్తర లక్ష్యంతో ధరిత్రీ దినోత్సవం జరుపుకుంటున్నాం. ప్రకృతి నియమాలకు విరుద్ధంగా మనిషి చేస్తున్న పనుల వల్ల భూగోళం అమితంగా వేడెక్కిపోతోంది. శిలాజ ఇంధనాలను విచ్చలవిడిగా వాడడం వల్ల వాయుకాలుష్యం పెచ్చుమీరుతోంది. పట్టణాలు, నగరాల నుంచి వెలువడుతున్న వ్యర్థాలతో పర్యావరణ కాలుష్యం పెరిగిపోతోంది. వ్యవసాయంలో రసాయనాలు విచ్చలవిడిగా వాడుతూ పదికాలాలపాటు పదిలంగా చూసుకోవాల్సిన భూమిని నిస్సారంగా మార్చుతున్నాం.
నేలంటే నిర్జీవ పదార్థం కాదు. లక్షలాది జీవజాతులు, పోషకాలతో కూడిన జీవావరణం. వ్యవసాయం కోసం విచ్చలవిడిగా వాడుతున్న రసాయనాలు భూమిని నిస్సారంగా, నిర్జీవంగా మార్చుతున్నాయి. జీవం కోల్పోయిన నేల.. రసం పిండేసిన పిప్పిలా మారిపోయింది. అటువంటి నేలలో దిగుబడులు కూడా నాసిరకంగానే వుంటాయి. రసాయనిక ఎరువులతో దిగుబడులను పెంచుకోవాలనే దురాశ భూమిని మరింత నిర్జీవంగా మార్చుతున్నది. దీర్ఘకాలంలో దిగుబడులు మరింత తగ్గిపోయి, ఆహార సంక్షోభాలకు దారితీసే ముప్పు పొంచి ఉందని ఐరాస ప్రత్యేక ప్రతినిధి ఆలివర్ డి షట్టర్ హెచ్చరిస్తున్నారు. పర్యావరణ అనుకూల విధానాలవైపు మళ్లడం తప్ప మరో మార్గంలేదని ఆయన చెబుతున్నారు. ఈ క్రమంలో ప్రపంచ వ్యాప్తంగా వంద కోట్ల పర్యావరణ అనుకూల చర్యలను చేపట్టాలన్నది ఈ ఏడాది ధరిత్రీ దినోత్సవం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు మనవంతు కృషి చేయాలని నిర్ణయించుకుంటే.. పెద్దపెద్ద నిర్ణయాలు ఏమీ తీసుకోనక్కరలేదు. కఠినమైన ప్రతిజ్ఞలు చేయనవసరంలేదు. ఆకుపచ్చ పుడమి కోసం.. మన రోజువారీ అలవాట్లు, కార్యక్రమాల్లో కొంత మార్పు చేసుకుంటే చాలు. మనం వాటిని సరిగ్గా పాటించడంతో పాటు, కుటుంబంలోని ప్రతి ఒక్కరితోనూ పాటించేలా చేస్తే సరి. మన కర్తవ్యాన్ని మనం నిర్వర్తించినట్లే. 'నేను సైతం/ ప్రపంచాబ్జపు/ తెల్లరేకై పల్లవిస్తాను/ నేను సైతం/ విశ్వవీణకు/ తంత్రినై మూర్ఛనలు పోతాను' అంటాడు మహాకవి శ్రీశ్రీ. అలాగే ప్రతి ఒక్కరూ నేను సైతం అంటూ ముందుకు అడుగేయాల్సిన సమయం ఇది. చిన్నచిన్న పనుల కోసం బయటికి వెళ్లేటప్పుడు బైక్, కారు కాకుండా నడిచి వెళ్ళడం లేదా సైకిల్‌పై వెళ్లడం ఉత్తమం.
పర్యావరణ సానుకూల ఉత్పత్తులను ఉపయోగించండి. చెత్తను ఎప్పటికప్పుడు తొలగించండి.
పునర్వినియోగానికి ఉపయోగపడే వాటర్ బాటిల్స్, బ్యాగ్‌లనే ఉపయోగించండి.
అవసరం లేనప్పుడు విద్యుత్ బల్బులను ఉపయోగించొద్దు.
స్థానిక మార్కెట్‌లోనే షాపింగ్ చేయండి, స్థానికంగా దొరికే ఆహారాన్నే వినియోగించాలి. కాటన్, పేపర్ సంచులనే వాడాలి.
పిల్లలకు ధరిత్రి దినోత్సవ పద్యాలను, పాటలను, కవితలను నేర్పాలి. వ్యాస రచన పోటీలలో పాల్గొనేలా ప్రోత్సహించాలి. వారికి ప్రకృతి, పర్యావరణం పట్ల అవగాహనను, ఇష్టాన్ని పెంచాలి.
పర్యావరణ సమస్యల గురించి ఎంత ఎక్కువగా తెలుసుకుంటే.. ఎదుటివారికి అంతగా వివరించగలం.
సాధ్యమైనంత వరకూ రీసైక్లింగ్‌కు అవకాశం ఉండే వస్తువులనే ఉపయోగించాలి.
ప్లాస్టిక్, డిస్పోజబుల్ వస్తువుల వాడకాన్ని పూర్తిగా నిషేధించాలి.
మన ఇంట్లో, చుట్టుపక్కల పరిసరాల్లో భూగోళ పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవడం ద్వారా మానవాళి పురోగమన చర్యలకు తోడ్పడండి. ధరిత్రి పరిరక్షణకు స్ఫూర్తిని పెంచుకోండి.
ప్రకృతి వనరులను కొల్లగొట్టే సామ్రాజ్యవాద, కార్పొరేట్ శక్తుల పట్ల అప్రమత్తంగా వుండాలి.

### 53 ఏళ్ల చరిత్ర ..

వాతావరణ మార్పు, ఇతర పర్యావరణ సమస్యలను పరిష్కరించడానికి మన సమయం, వనరులు, శక్తిని అంకితం చేయడానికి నిర్ణయం తీసుకునే ఒకరోజు ఇది. ఏప్రిల్ 22, 2023 ఆధునిక పర్యావరణ ఉద్యమం ఆవిర్భవించి 53 ఏళ్లు పూర్తయ్యాయి. పర్యావరణ స్పృహ వేడుక ప్రపంచవ్యాప్తంగా 193కి పైగా దేశాలలో జరుగుతుంది. ఈ రోజున ర్యాలీలు, కచేరీలు, ఉపన్యాసాలు, చెట్ల పెంపకానికి సంబంధించిన కార్యకలాపాలను విస్తృతంగా నిర్వహిస్తారు. ప్రపంచవ్యాప్తంగా వంద కోట్లకు పైగా ప్రజలు ఈ రోజు కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ భూమి పరిరక్షణకు మద్దతు తెలుపుతారు. ఈ నేలను రక్షించడంలో తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేస్తారు. ఈ ధరిత్రీ దినోత్సవాన్ని మొట్టమొదట 1970, ఏప్రిల్ 22న జరుపుకున్నారు.
'ధరిత్రీ దినోత్సవం 2023' ఒక శక్తిమంతమైన సందేశంతో కూడిన గ్లోబల్ ఈవెంట్. వాతావరణంలో మార్పుల గురించి మరింతగా తెలుసుకోవడానికి స్థానికంగా జరిగే పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలలో పాల్గొనాలి. లేదా కనీసం మద్దతునైనా తెలియజేయాలి. ఇందుకోసం మనం వెచ్చించే ప్రతి నిమిషమూ మన ధరిత్రి పరిరక్షణకు వెచ్చించినట్లే. మన భూమిని మనమే కాపాడుకుందాం. చెట్లు నాటుదాం.. భూమిని చల్లగా, సురక్షితంగా వుంచుదాం. 'ఈ భూమి ఈ గాలి ఈ నీరు మనకు పెద్దల నుంచి వారసత్వంగా సంక్రమించిన ఆస్తులు కావు. ఈ సహజ వనరులను మనం ఏ రూపంలో అందుకున్నామో, అదే రూపంలో మన పిల్లలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉంది' అంటారు మహాత్మాగాంధీ. అలా చేస్తే ప్రకృతిని, పర్యావరణాన్ని, అది ప్రసాదించిన జీవవైవిధ్యాన్ని మనం పరిరక్షించిన వాళ్లమవుతాం. మనం బతకడమే కాదు, మన భవిష్యత్తరాల వారినీ బతకినిచ్చిన వాళ్లమవుతాం.
'మన గ్రహం మీదనే పెట్టుబడి పెట్టండి' అని గతేడాది తీసుకున్న థీమ్‌నే ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నారు. మన గ్రహానికి ఇప్పుడు మన పెట్టుబడి అవసరం. మాతృభూమి పరిరక్షణ కోసం ఒకరికొకరు కలిసి నడవాల్సిన అవసరం.
ఆకుపచ్చని, సుసంపన్నమైన, సర్వ సమానమైన భవిష్యత్తును వాస్తవికతగా మార్చుకోవాలంటే.. ప్రకృతికి, పర్యావరణానికి వ్యతిరేకంగా వ్యవహరించేవారిని ఎదిరించాల్సిన అవసరం ఇప్పుడు తలెత్తింది. సమయం తక్కువగా వున్నందున ప్రజలు ఏకతాటిపైకి వచ్చి జీవవైవిధ్యాన్ని, భూగ్రహాన్ని రక్షించే చర్యలను ప్రారంభించాల్సిన అవసరాన్ని ఈ థీమ్ నొక్కి చెబుతోంది. మన గ్రహం చుట్టూ వున్న పర్యావరణ సమస్యలపై అవగాహన కల్పించడానికి, భూమిపై వున్న జీవజాతులను రక్షించుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి కావలసిన సమయాన్ని, ఆలోచనలను పెట్టుబడిగా పెడదాం. 'మనం ఏ మంచిని ఇస్తే.. అది తిరిగి మనకు వస్తుంది' అంటారు పెద్దలు.
ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, కనీసం ఒక్క చెట్టైనా నాటుదాం. మన చుట్టూ వున్నవారితో నాటించేలా ప్రయత్నిద్దాం. అదే భూమికి మనం పెట్టే అతి పెద్ద పెట్టుబడి.

## ఎడిటోరియల్

# కుల వివక్షకు ఇది పరాకాష్ట

2047 నాటికి అభివృద్ధిలో భారత్‌ను ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంచాలనే 'వికసిత్ భారత్' అంటూ నిత్యం పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటున్నాం. ఇప్పటికే ఆర్థికంగా నాలుగో స్థానానికి చేరుకున్నామని, త్వరలో మూడో స్థానంకు చేరుకోబోతున్నామని భావిస్తున్నాం. అయితే కుల వివక్ష, ముఖ్యంగా అణగారిన ప్రజలపట్ల ఈసడింపు, వేధింపులకు మాత్రం అంతులేకుండా పోతున్నది. ఎంతమందిని మొక్కుబడిగా ఉన్నత పదవులకు తీసుకొచ్చినా, రాజ్యాంగపరంగా ఎన్ని రక్షణలు కల్పిస్తున్నా అత్యున్నత స్థాయిలో ఉన్నవారు సైతం ఎటువంటి వేధింపులు ఎదుర్కోవాల్సి వస్తుందో హర్యానాలో సీనియర్ ఐపిఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య స్పష్టం చేస్తున్నది. అటువంటి సీనియర్ అధికారి ఆత్మహత్య చేసుకుంటే, వెంటనే ఎందుకు చేసుకున్నానో వివరించిన 8- పేజీల నోట్ లభించినా దాని ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసి, తగు చర్యలు చేపట్టేందుకు రోజుల తరబడి ప్రభుత్వం సంశయిస్తూ ఉందంటే మన వ్యవస్థలో వివక్ష ఎంత లోతుగా పాతుకు పోయిందో వెల్లడవుతున్నది. %ూశ్రీంశీ =ముఃు% - శాంతి 'సూత్రం' తెగిపోకూడదు %ూంజవతీఱంవవఎవత్% మరిన్ని కనుగొనండి కెరీర్ మార్గదర్శకత్వం సాంకేతిక గాడ్జెట్లు క్రికెట్ మ్యాచ్ టిక్కెట్లు వ్యవసాయ ఉత్పత్తులు క్రైమ్ నవలలు జాతీయ వార్తలు సేవ వార్తల వీడియోలు తెలంగాణ వార్తలు జిల్లా వార్తలు ఆంధ్రప్రదేశ్ వార్తలు కేవలం పూరన్ కుమార్ భార్య అమ్నీత్ పి కుమార్ ఓ సీనియర్ ఐఎఎస్ అధికారిని కావడం, కీలక నిందితులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, తగు చర్యలు తీసుకోవాలని సాహసంతో పట్టుబట్టడంతో కొంతవరకైనా ప్రభుత్వం కదిలి రావాల్సి వచ్చింది. ఇదే సమయంలో పశ్చిమ బెంగాల్‌లో ఓ మెడికల్ కాలేజీలో ఓ వైద్య విద్యార్థిని సామూహిక అత్యాచారానికి గురైతే 24 గంటల లోగా, ఆ రాష్ట్ర ఉన్నత పోలీసు అధికారులకన్నా ముందుగా జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు అర్చన మజుందార్ అక్కడకు చేరుకొని, దర్యాప్తుపై ఆరాతీసారు. కానీ, పూరన్ కుమార్ విషయంలో జాతీయ ఎస్‌టి కమిషన్ వారం రోజులలోగా ఓ నివేదిక పంపమని కోరుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపిలకు లేఖలు రాసి ఊరుకుంది. హక్కుల సంఘాలు అధికార పక్షాల ప్రచార విభాగాలుగా ఏ విధంగా దిగజారుతున్నాయో ఇటువంటి ఘటనలు వెల్లడి చేస్తున్నాయి. సూసైడ్ నోట్ చూస్తే గత ఐదేళ్లుగా కేవలం కులం కారణంగా ఏ విధంగా వేధింపులు ఎదుర్కొంటున్నారో, మానసిక వ్యథకు గురిచేసారో వెల్లడవుతుంది. అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం గాని, వ్యవస్థలు గాని జోక్యం చేసుకొనే ప్రయత్నం చేయలేదంటే దేశంలో ఎటువంటి దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయి అర్థం అవుతుంది. %ూశ్రీంశీ =ముఃు% - యంగ్ ఇండియా కలనెరవేరేనా? 'ఐపిఎస్ అధికారి ఆత్మహత్య చేసుకోవడం చాలా తీవ్రమైన అంశం. దాదాపు 14-15 మంది పోలీసు ఉన్నతాధికారులపై ఎఫ్ఐఆర్ నమోదు కావడం చూస్తేనే కేసు తీవ్రత అర్థమవుతోంది' అంటూ పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా ఆందోళన వ్యక్తం చేశారు. అయినా, ఎఫ్ఐఆర్ ను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు అత్యున్నత స్థాయిలో జరగడం దిగ్భ్రాంతి కలిగిస్తుంది. దళితులు, గిరిజనులకు రాజ్యాంగపరమైన ఉన్నత స్థానాలను కల్పిస్తున్నా, రాజ్యాంగం కల్పిస్తున్న అవకాశాల కారణంగా వారు ప్రభుత్వంలో ఉన్నత పదవులకు చేరుకుంటున్నప్పటికీ వివక్షకు గురవుతూనే ఉన్నారని అనేక ఘటనలు స్పష్టం చేస్తున్నాయి. డా. బిఆర్ అంబేద్కర్ వంటి వారు అటువంటి వివక్ష, వేధింపులకు తిరగబడి పోరాటం చేసినా, అనేకమంది బలవుతూ వస్తున్నారు. దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య నుండి, బిజెపి జాతీయ అధ్యక్షులు బంగారు లక్ష్మణ్ వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అటువంటి వేధింపులకు గురయ్యారు. ఉన్నత పదవులు / స్థానాలు లభించినా స్వతంత్రంగా వ్యవహరింపలేని పరిస్థితులు దేశంలో నెలకొన్నాయి. చివరకు వారిని కలిసేందుకు ఎవ్వరైనా వస్తే కీలకమైన ప్రభుత్వంలోని పెద్దల అనుమతి తప్పనిసరి అవుతుంది. %ూశ్రీంశీ =ముఃు% - ప్రతిభా నైపుణ్యాలే ప్రధానం %ూంజవతీఱంవవఎవత్% మరిన్ని కనుగొనండి ఈ-పేపర్ చందా స్థానిక టూర్ ప్యాకేజీలు ఆరోగ్య బీమా లైఫ్ స్టైల్ బ్లాగ్ సాంకేతిక గాడ్జెట్లు వీడియో వార్తలు సేవ ప్రయాణ బీమా వార్తా సేవ కెరీర్ మార్గదర్శకత్వం క్రీడా పరికరాలు రాజకీయంగా నాడు అత్యంత శక్తివంతమైన నేతగా పేరొందిన ఇందిరా గాంధీ స్వయంగా ఎంపిక చేసి దామోదరం సంజీవయ్యను ముఖ్యమంత్రిగా చేస్తే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాజకీయంగా ఆధిపత్యం వహిస్తున్న పెత్తందారీ వర్గం ఆయనకు అడుగడుగునా అడ్డుతగిలింది. ఆయనపై అనేక అవినీతి ఆరోపణలు ఢిల్లీకి చేరవేసి అప్రతిష్ఠకు గురిచేసే విఫల ప్రయత్నం చేసింది. నాడు ఆయనను ఆ పదవి నుండి దించేవరకు విశ్రమించనని శపథం చేసి కాసు బ్రహ్మానందరెడ్డి విజయం పొందారు. ఆ తర్వాత ఇందిరాగాంధీ పట్టుబట్టి జనరల్ సీటు అయిన కర్నూల్ నుండి లోక్‌సభ అభ్యర్థిగా నిలబెడితే కోట్ల విజయభాస్కరరెడ్డి ప్రతిష్ఠగా తీసుకొని ఓడించారు. కాంగ్రెస్ అధ్యక్షునిగా చేసినా నిలదొక్కుకోనీయలేదు. అయితే పాలన సామర్థ్యంలో తెలుగు రాష్ట్రాలను పాలించిన ఏ ముఖ్యమంత్రికీ సంజీవయ్య తీసిపోరని అందరికీ తెలిసిందే. అదే విధంగా బంగారు లక్ష్మణ్‌ను బిజెపి అధ్యక్షునిగా నాటి ప్రధాని వాజపేయి ఎంపిక చేస్తే మిగిలిన వారు తట్టుకోలేకపోయారు. ఓ కుట్రపూరితంగా ఆయనపై అవినీతి మరక చల్లి పదవి నుండి తొలగించారు. ఈ మొత్తం వ్యవహారంపై తెహల్కాకు ఓ ప్రముఖ బిజెపి నేత ఆర్థిక సహాయం చేయడం గమనార్హం. రికార్డు చేసిన టేపులో రక్షణ శాఖలో తనకు ఎవ్వరో తెలియదని, ఎటువంటి పనులు చేయలేనని లక్ష్మణ్ స్పష్టంగా చెప్పినట్లు వినిపిస్తుంది. %ూశ్రీంశీ =ముఃు% - ఎసిబి వలలో సర్వేయర్, అసిస్టెంట్ ఇందులో కేసు ఏముందని ప్రశ్నించిన న్యాయమూర్తే ఆయనకు నాలుగేళ్లు శిక్ష విధించారు. అయితే, నాటి రక్షణ మంత్రి అధికార నివాసంలోనే రక్షణ ఒప్పందాల గురించి బేరాలు ఆడినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న జయ జైట్లీ వంటి వారిని కనీసం అరెస్ట్ కూడా చేయకపోవడం గమనార్హం. జైలులో తగిన వైద్య సదుపాయం లేకపోవడంతో అనారోగ్యానికి గురైతే కనీసం ఆయనను గాని, ఆయన కుటుంబ సభ్యులను గాని పరామర్శించే ప్రయత్నం నాటి ప్రముఖ బిజెపి నాయకులు ఎవ్వరూ చేయలేదు. కేవలం నాటి పార్టీ అధ్యక్షుడు నితిన్ గడ్కరీ మారు పేరుతో జైలుకు వెళ్లి పరామర్శించారు. కానీ అనారోగ్యంతో ఆయన మృతి చెందగానే హైదరాబాద్‌కు వచ్చిన అగ్రనేతలు ఆయనను ఓ మహోన్నత దళిత నేత అంటూ పొగడ్తలు కురిపించారు. బిజెపి అధ్యక్షునిగా నితిన్ గడ్కరీ రెండోసారి కొనసాగితే తమ ఆటలు సాగవని భయంతో కొందరు ప్రముఖులు నాటి యుపిఎ ప్రభుత్వంతో చేతులు కలిపి, ఆదాయ పన్ను నోటీసులు ఆయన కంపెనీలకు ఇప్పిస్తే, వెంటనే ఓ ప్రముఖుడితో విచారణ జరిపించి ఆయనకు 'క్లీన్ చిట్' ఇప్పించారు. కానీ అటువంటి అండదండలు బంగారు లక్ష్మణ్‌కు ఎందుకు లభించలేదు? గిరిజనుల అభ్యున్నతి కోసం జీవితం మొత్తం ఎన్నో పోరాటాలు చేసి, ప్రత్యేక రాష్ట్రం సాధించిన శిబూ సొరేన్‌ను పివి నరసింహారావు ప్రభుత్వం కాపాడేందుకు రూ. 50 లక్షలు ఇస్తే, ఆ డబ్బు దాచుకోవాలని తెలియక అమాయకంగా బ్యాంకులో వేసుకొని జైలు శిక్ష అనుభవించారు. కానీ ఆరుగురు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తులు అవినీతికి పాల్పడ్డారని నిర్దిష్టమైన సాక్ష్యాలతో మాజీ కేంద్ర న్యాయశాఖ మంత్రి శాంతిభూషణ్ పిటిషన్ దాఖలు చేస్తే, ఆయన చనిపోయి చాలాకాలమైనా ఇప్పటి వరకూ దానిపై విచారించే ప్రయత్నం చేయడం లేదు. దళితులు, గిరిజనులు అనగానే వారంతా రిజర్వేషన్ల ద్వారా వచ్చారని, ప్రతిభ లేనివారని, అవినీతిపరులని హేళనగా మాట్లాడటం అలవాటుగా మారింది. అయితే, దేశంలో దాదాపు అన్ని రాజకీయ పార్టీలు అగ్రవర్ణాల నాయకత్వంలో, ఆధిపత్యంలోనే కొనసాగుతున్నాయి. ప్రభుత్వ యంత్రాంగంలలో సైతం వారే కీలక పదవులలో ఉంటున్నారు. అయితే ప్రపంచంలోని దారుణమైన అవినీతి ప్రభుత్వాలలో ఒకటిగా భారత్ ఎందుకు అపఖ్యాతి మూటగట్టుకుంటున్నది? అందుకు ఎవ్వరు బాధ్యులు? ఉన్నత విద్యాసంస్థల్లో సైతం ఇటువంటి వివక్ష దశాబ్దాలుగా కొనసాగుతున్నది. చివరకు మెస్‌లలో వారి పక్కన కూర్చొని భోజనం చేసేందుకు సైతం వెనకాడే ధోరణులను మనం చూడవచ్చు. అసలు కేంద్ర విద్యా సంస్థలలో, ప్రభుత్వ విభాగాలలో వారికోసం ఉద్దేశించిన సీట్లు, ఉద్యోగాలను ఉద్దేశపూర్వకంగా భర్తీ చేయకుండా వారి అవకాశాలను కుట్రపూరితంగా వమ్ముచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. సిద్ధాంతాల గురించి ఘనంగా మాట్లాడే ఓ నాయకుడు వాజపేయి ప్రభుత్వ హయాంలో రాజస్థాన్‌కు చెందిన ఒక ఎస్‌సి నేతను రాజ్యసభకు పంపితే, ఆయనకు ప్రభుత్వం కేటాయించిన క్వార్టర్‌ను ఆక్రమించుకొని, చివరకు పనివారుండే గదిలో ఉండేందుకు కూడా ఆ ఎంపికి అనుమతి ఇవ్వలేదు. ఈ విషయాన్ని అప్పట్లో రవివార్ అనే ఆంగ్ల వారపత్రిక కవర్ పేజీ కథనంతో ప్రముఖంగా ప్రచురిస్తే బిజెపి సర్దుబాటు ప్రయత్నం చేసింది. ఆ విధంగా వేధించిన నేత ఆ తర్వాత రాజ్యసభకు కూడా వెళ్లారు. అసలు కులం, మతాలను గుర్తింపమని చెప్పుకొనే వామపక్షాలతో ఇప్పటివరకు ఈ వర్గాలకు చెందిన వారికి నాయకత్వ స్థాయికి అవకాశం ఇచ్చారా? చివరకు పిడబ్ల్యుజిలో సైతం కెజి సత్యమూర్తి వంటి వారు ఈ విషయమై చర్చలు లేవనెత్తారు. ఎస్‌సి, ఎస్‌టి అత్యాచారాల నిరోధక చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నట్లు పలు ఆరోపణలు వస్తున్నాయి. పలు సందర్భాలలో వాస్తవం కావచ్చు. అనేక మంది దొంగ కుల సర్టిఫికెట్‌లతో ఈ రిజర్వేషన్ల ప్రయోజనాలు పొందుతూ, అత్యున్నత స్థానాలకు వెళ్లగలుగుతున్నారు కూడా. రిజర్వేషన్ ప్రయోజనాలు కేవలం అత్యంత అల్పమైన శాతం ప్రజలే పొందుతున్నారు. ఆ పేరుతో వారిపట్ల ద్వేషభావం పెంచుకోవడం నేరం కాగలదు. అసలు ఈ రిజర్వేషన్లు ఏ విధంగా అమలవుతున్నాయో ఇప్పటి వరకు సమీక్ష చేసే ప్రయత్నం, సాహసం ఎవ్వరూ చేయడం లేదు. ఓటు బ్యాంక్ రాజకీయాలు అడ్డువస్తున్నాయి. మరోవంక, ఈ వర్గాలకు చెందినవారు గ్రామాల నుండి అత్యున్నత స్థాయిల వరకు నిత్యం వేధింపులు, వివక్షలకు గురవుతున్నారు. బలమైన చట్టాలు ఉన్నప్పటికీ, వెంటనే ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయడం లేదని ఓ సీనియర్ ఐపిఎస్ అధికారి విషయంలోనే వెల్లడైతే ఇక సాధారణుల పరిస్థితి మరెంత దారుణంగా ఉంటుందో వేరే చెప్పనవసరం లేదు. ఈ వర్గాల ప్రజలు హింసకు, వివక్షకు గురైన సందర్భాలలో వెంటనే వాస్తవాలను వెలుగులోకి తెచ్చే ప్రయత్నం ప్రభుత్వాలు చేయడం లేదు.

# శాంతి 'సూత్రం' తెగిపోకూడదు



ఇజ్రాయెల్ హమాస్ హోరాహోరీగా యుద్ధం సాగించినా రెండువైపులా అపార నష్టమే జరిగింది. గాజాలో కొన్ని వేలమంది నిర్వాసితులు కాగా, వారికి ఎలాంటి మానవతా సాయం అందకుండా ఇజ్రాయెల్ అడ్డుపడడం ప్రపంచ దేశాల్లో ఆ దేశం అప్రతిష్టను మూటగట్టుకుంది. ఎట్టకేలకు గాజా యుద్ధం పరిసమాప్తం ఆశాజనకమైన కాలంగా వేడుకలతో సామూహిక ఉపశమనం కలిగిస్తుంది. పెల్లుబికిన ఆనందం రక్తసిక్తమైన సంఘటనలను మసక జ్ఞాపకంగా మారుస్తుంది. కానీ కొందరు తిరిగి అలాంటి సంఘటనలను తిరిగి చూడాలనుకుంటుండడం ఉన్మాదమే. సమాజాలు ప్రశాంతమైన రోజుల వైపు సాగుతూ తమ శక్తియుక్తులను పునర్నిర్మాణం, ప్రణాళికల కల్పన, చక్కని భవిష్యత్‌కోసం కలలు కనడానికి బదులు అసలు ఘర్షణలకు దారితీసిన కారణాలను తరచు మరిచిపోతుంటారు. శాంతి 'సూత్రం' తెగిపోకూడదని కోరుకుంటున్నారు. అయినప్పటికీ పశ్చిమాసియాలో ఆనందం అనుభవించే కాలాలు బహుస్వల్పం. రాజనీతిజ్ఞులు ఎన్ని హామీలు గుప్పించినా ప్రజాసంక్షేమం దిగులుగానే సాగుతుంది. ఇజ్రాయెల్ హమాస్ మధ్య బలవంతంగా ఒప్పందం కుదిర్చి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గాజాలో రెండేళ్ల మారణకాండకు ఫుల్‌స్టాప్ పెట్టించగలిగినా, ట్రంప్‌తో సహితం ఏ దేశాధ్యక్షుడు ఈ రీజియన్ రక్తసిక్త స్వభావాన్ని ఇంకా మార్చలేకపోతున్నారు. కుల వివక్షకు ఇది పరాకాష్ట %ూంజవతీఱంవవఎవత్% ప్రపంచం లోనే అత్యంత పాశవిక ఉగ్రవాద సంస్థల కబంధ హస్తాల నుంచి విముక్తి పొంది ఇజ్రాయెల్ బందీలు స్వదేశానికి తిరిగి రావడం యుద్ధం ముగింపునకు సంకేతం కావచ్చు. కానీ తరువాతి కౌంట్‌డౌన్‌కు సిద్ధమవుతున్నట్టు సులభంగా గుర్తించవచ్చు. ట్రంప్ శాంతి మంత్రం కేవలం కాల్పుల విరమణపైనే దృష్టిపెట్టింది. ఇది అమెరికా, అరబ్ దేశాలు, ఐరోపా నాయకుల రాజకీయ నిర్ణయ సహకారంతోనే సాధ్యమైంది. హింసాత్మక, అణచివేత పాలననుంచి హమాస్‌ను దూరం చేయాలన్న పటిష్టమైన నిబద్ధత లేకుంటే పశ్చిమాసియా మళ్లీ సాయుధ సంఘర్షణను త్వరలో ఎదుర్కొనే దుర్భర పరిస్థితి ఏర్పడక తప్పదు. హమాస్ డిఎన్ఎ ఎల్లప్పుడు ఉగ్రవాదం, హింసలతో కలుషితమవుతూ ఉంటుంది. 2023 అక్టోబర్ 7 తరువాత రెండేళ్ల పాటు సాగిన యుద్ధం ద్వారా స్పష్టంగా తెలిసిందేమిటంటే గాజా స్ట్రిప్‌లో పాలస్తీనియన్లను అదుపులో ఉంచి నియంత్రించడానికి సాయుధీకరణ తప్ప వేరే మార్గం లేదని హమాస్‌కు తెలిసిన సత్యం. హమాస్‌ను నిరాయుధీకరణ చేసి, గాజాలో పాలనా కేంద్రాలనుంచి తొలగింప చేయాలన్న నిబంధన, చర్చించడానికి వీలులేని పరిస్థితులే ట్రంప్ శాంతి ప్రణాళిక విజయవంతానికి అత్యంత కీలకం. రానున్న రోజుల్లో యుద్ధ జ్వాలలు తగ్గుముఖం పట్టిపోయినా, హమాస్‌ను అధికార శక్తులనుంచి తొలగించడం, వారి సాయుధ సైనికులు సామాన్య పౌరులుగా మారిపోవడమే ట్రంప్ ప్రణాళికకు అసలు అగ్నిపరీక్ష. %ూశ్రీంశీ =ముఃు% - యంగ్ ఇండియా కలనెరవేరేనా? గత రెండేళ్ల కాలం జరిగిన సంఘటనల బట్టి గతంలో కంటే ఇప్పుడు విస్తృత ప్రాంతీయ భద్రతా చట్టం తక్షణ అవసరం మరింత ఎక్కువగా ఉంది. పాలస్తీనా స్వతంత్ర దేశంగా తిరిగి అవతరించే ప్రతిపాదన అపరిష్కృతంగా మిగిలిపోయినప్పటికీ, రెండు దేశాల ఉనికిని ఇజ్రాయెల్‌చే ఒప్పించగలరన్న నమ్మకం ఉగ్రవాద సంస్థలకు లేకపోయినప్పటికీ, ఇజ్రాయెల్, అరబ్ దేశాల పరస్పర ప్రయోజనాలే ప్రాధాన్యంగా తెరపైకి వచ్చాయి. పశ్చిమాసియాలో పూర్తిగా సాధారణ పరిస్థితి ఏర్పడుతుందా లేదా అన్న సందేహంతో ఇజ్రాయెల్ కొట్టుమిట్టాడుతోంది. పాలస్తీనా సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు ఇజ్రాయెల్‌తో అధికారికంగా దౌత్యసంబంధాలను ఏర్పర్చుకునేది లేదని సౌదీ అరేబియా సీనియర్ అధికార వర్గాలు బహిరంగంగా స్పష్టం చేస్తున్నాయి. రెండేళ్ల క్రితం వరకు పాలస్తీనియన్ సమస్యతో తమకు తాము దూరంగా ఉన్న సౌదీలు, రెండేళ్లుగా సాగిన రక్తపాతాన్ని విస్మరించలేదు. ట్రంప్, నెతన్యాహు వీరిద్దరూ వ్యక్తిగతంగా ఎంతో సన్నిహితంగా వ్యవహరిస్తూ ఇజ్రాయెల్ బందీలను విడిపించడం లోను, యుద్ధాన్ని ముగింప చేయడం లోను తమ రాజకీయ వ్యూహంతో విజయం సాధించగలిగారు. %ూశ్రీంశీ =ముఃు% - ప్రతిభా నైపుణ్యాలే ప్రధానం %ూంజవతీఱంవవఎవత్% మరిన్ని కనుగొనండి కెరీర్ మార్గదర్శకత్వం స్థానిక టూర్ ప్యాకేజీలు ఈ-పేపర్ చందా జిల్లా వార్తలు తాజా వార్తలు సినిమా టిక్కెట్లు ఆన్‌లైన్ అంతర్జాతీయ వార్తలు సేవ ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ తెలంగాణ వార్తలు లైఫ్ స్టైల్ బ్లాగ్ ఈ చర్య వీరిద్దరికీ రాజకీయంగా ఎంతో ప్రయోజనం కలిగించింది. ఇజ్రాయెల్ బందీలు స్వదేశానికి తిరిగి రావడానికి ముందు కూడా రానున్న ఎన్నికలకు సంబంధించి నెతన్యాహు జనాదరణ పదిశాతం పాయింట్లు ఎక్కువగానే సాధించింది. ఇజ్రాయెల్‌లో ట్రంప్ పర్యటించిన తరువాత ఈ ఆదరణ మరింత పెరుగుతుందని భావించడంలో తప్పులేదు. ఇదే ప్రధాన రాజకీయ అజెండాగా ఇజ్రాయెల్ ఎన్నికల్లో చోటుచేసుకోవచ్చు. ఇప్పటివరకు నెతన్యాహుకు అండదండలు అందించడానికి ట్రంప్ దృఢంగా కట్టుబడి ఉన్నారు. తన పదవీకాలంలో ఆయనకు ఏదైనా ఎంతవరకైనా సహాయం చేయడానికి సిద్ధపడ్డారు. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్‌లో ఎన్నికలు అనుకున్న గడువుకు ముందే నిర్వహించే అవకాశం ఉంది. ప్రస్తుతం నెతన్యాహు సంకీర్ణ ప్రభుత్వం చెక్కుచెదరకుండా ఉంది. యుద్ధం పరిసమాప్తి అయినా, దాదాపు 2000 మంది పాలస్తీనా ఖైదీలు విడుదలైనా, నెతన్యాహును వ్యతిరేకిస్తున్న ఉదార మితవాద పార్టీ లు, రాజకీయ నిష్ణాతుల హెచ్చరికలు ఏమీ చేయలేకపోవచ్చు. నెతన్యాహు భాగస్వాములు చెప్పుకోదగిన సైద్ధాంతిక సానుకూలతను ప్రదర్శిస్తుండటం, నెతన్యాహు లెక్కలేనన్ని రాజకీయ పాచికల ఎత్తుగడలను వేయడానికి వీలు కల్పిస్తోంది. కానీ పశ్చిమాసియాలో ఎంత జాగ్రత్తగా సమతూక రాజకీయ చతురతను ప్రదర్శించినా, రాత్రికి రాత్రే తారుమారు కావచ్చని చరిత్ర చెబుతోంది. శాంతి పునరుద్ధరణ హామీ మళ్లీ సుదూర పేలుళ్ల ప్రతిధ్వనిగా మారిపోయే ప్రమాదం లేకపోలేదు.

# కల్తీ మద్యప్రవాహం ఆగేనా?



తెలంగాణలో అక్రమమార్గంలో రవాణా అవుతున్న కల్తీ మద్యాన్ని అరికట్టడంలో ఎక్సైజ్ శాఖ సత్ఫలితాలు సాధించేనా... తెలంగాణ ఖజానాకు ఆదాయం తెచ్చిపెట్టే రెవెన్యూ వనరుల్లో అబ్కారి శాఖ చెప్పుకోదగ్గ రెవెన్యూ సమకూర్చుతూ పెద్దన్న జిఎస్‌టి రెవెన్యూకు తోడుగా ఉందనే చెప్పుకోవచ్చు. గత పది సంవత్సరాలుగా ఎక్సైజ్ ఆదాయం 400 శాతం పెరిగిందని సాక్షాత్తు ఆ శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. రెవెన్యూ అంచనాల ప్రకారం ఎక్సైజ్ ఆదాయం 2025- 26 సంవత్సరానికి గాను రూ. 54,193 కోట్లుగా నిర్ధారించి ఆ దిశగా ప్రభుత్వం, ఆ శాఖ యంత్రాంగం వడివడిగా అడుగులు వేస్తోంది. అయితే అనుకున్నట్లుగా కాకుండ ఆగస్టు 2025 నాటికి మొత్తం అనుకున్న టార్గెట్‌కు 28.09 శాతం మాత్రమే సాధించినట్లుగా గణాంకాలు చెబుతున్నాయి. ఎక్సైజ్ చట్టం 1968 ప్రొహిబిషన్ చట్టం 1995 ప్రకారం ప్రభుత్వం రెవెన్యూ కంటే ప్రజల్లో మద్యం వల్ల కలిగే దుష్ప్రభావాలపై, నాటుసారా వల్ల కలిగే ఆరోగ్య సమస్యపై, వాటి ప్రభావం నుంచి తాగుడుకు బానిసైనవారికి డిఆడిక్షన్ సెంటర్లపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించేందుకు సమీక్ష సమావేశంలో అబ్కారి మంత్రి తెలిపారు. అబ్కారి భవన్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపాలని, ఎట్టి పరిస్థితుల్లోను కల్తీ మద్యం గ్రామాల్లో ప్రవేశించకుండ కట్టుదిట్టం చేయాలని సూచించారు. %ూశ్రీంశీ =ముఃు% - ఉగ్రవాదుల ఉచ్చులో పాకిస్తాన్ %ూంజవతీఱంవవఎవత్% మరిన్ని కనుగొనండి ఆరోగ్య బీమా ఆంధ్రప్రదేశ్ వార్తలు తెలంగాణ వార్తలు వార్తల వీడియోలు టెక్ ట్రెండ్స్ నివేదిక వీడియో వార్తలు సేవ కెరీర్ మార్గదర్శకత్వం బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ అంతర్జాతీయ వార్తలు సేవ ప్రయాణ బీమా ఎక్సైజ్ కమిషనర్ చేకూరి హరికిరణ్, ప్రిన్సిపల్ సెక్రెటరీ రిజివీ, ఇతర ఉన్నతాధికారులతో రివ్యూ చేస్తూ అసలు మద్యాన్ని మరిపించేలా ఊడలా పాకుతున్న కల్తీ మద్యం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉక్కుపాదంతో అణచివేయాలని గట్టిగ కోరారు. ఇదే కాకుండా ఎక్సైజ్ డ్యూటీ చెల్లించని ఎన్‌డిపిఎల్ మద్యం రాష్ట్ర సరిహద్దు జిల్లాల నుంచి విచ్చలవిడిగా పారుతుండడం తెలంగాణ ఖజానాను కలవరపరుస్తోంది. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను బలోపేతం చేస్తూ, అవసరమైతే అబ్కారి ఉద్యోగులకు రివాల్వర్‌లూ అందచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఖాళీ మద్యం సీసాల్లో ఖరీదైనా బ్రాండ్లుగా మరిపిస్తూ, నకిలీ మద్యాన్ని అంటగట్టే ముఠాలు బార్లకు, మద్యం దుకాణాలకు, బెల్ట్ షాపులకు సరఫరా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్నాయి. ఆదిలాబాద్, నిజామాబాద్ ముఠాలు హైదరాబాద్‌లో స్థావరాలు ఏర్పాటు చేసుకొని, ఇతర రాష్ట్రాల మద్యంతోపాటు కల్తీ మద్యాన్ని కూడా సరఫరా చేస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని గణనీయంగా దోచుకుంటున్నాయి. నకిలీ మద్యం ముఠాల ఆగడాలను కట్టడి చేయడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం గణనీయంగా కృషి చేస్తోందని చెప్పవచ్చు. ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి, సింథటిక్ డ్రగ్స్ సరఫరాను కట్టడి చేయడంతోపాటు వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. %ూశ్రీంశీ =ముఃు% - ఈశాన్యంలో రగులుతున్న విద్వేషాగ్నులు నల్లబెల్లం తయారీ, అమ్మకంపై నిషేధించాలని, పట్టుకున్న నల్లబెల్లాన్ని సేంద్రియా ఎరువుల కోసం రైతులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం ముదావహం. అంతేకాకుండా నిషేధిత డ్రగ్స్ తయారీపై గట్టి నిఘా ఉంచి నాచారం, చర్లపల్లి వంటి పారిశ్రామికవాడల్లోనూ ఎప్పటికప్పుడు కనిపెట్టి ఉండాలని, అధికారులను అప్రమత్తంగా ఉంచాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలనుంచి ముఖ్యంగా కర్ణాటక, మహారాష్ట్రనుంచి రెక్టిఫయిడ్ స్పిరిట్‌ను అక్రమ రవాణా కాకుండా నియంత్రించాలని, నిఘా విభాగం పటిష్టం చేయాలని నిశ్చయించింది. అంతే కాకుండా ఎన్‌డిపిఎల్ మద్యం అక్రమంగా గోవా, హర్యానా, గుర్గాన్, కోల్ కత్తా, కర్ణాటక రాష్ట్రాల నుంచి ఇక్కడికి తరలించకుండా చెక్ పోస్టులను పటిష్టపరిచారు. స్టేట్ టాస్క్‌ఫోర్స్, డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ స్పెషల్ డ్రైవ్ ద్వారా ఎన్‌డిపిఎల్‌ను కంట్రోల్ చేస్తున్నాయి. కానీ ఆదిలాబాద్ జిల్లాలో ప్రముఖంగా వడ్డెర బస్తీ, సుందరయ్య నగర్, ఖురషీద్ నగర్‌లో దేశిదారు అక్రమంగా తరలించే వారిని అబ్కారి అధికారులు అరెస్ట్ చేస్తున్నా ఆగడాలు ఆగడం లేదు. %ూశ్రీంశీ =ముఃు% - పాలస్తీనా హసించేనా? %ూంజవతీఱంవవఎవత్% మరిన్ని కనుగొనండి ఈ-పేపర్ చందా వార్తా సేవ జీవిత బీమా పాలసీలు రాజకీయ పార్టీ సభ్యత్వం అంతర్జాతీయ వార్తలు సేవ చట్టపరమైన సలహా సేవలు లైఫ్ స్టైల్ బ్లాగ్ వార్తాపత్రిక చందా తాజా వార్తలు టెక్ ట్రెండ్స్ నివేదిక మహారాష్ట్ర నుంచి వచ్చే దేశిదారు పలు రుచుల్లో లభిస్తుండటంతో స్థానికులు అలవాటుపడి బానిసలుగా మారి దానికే అలవాటుపడ్డారు. ఈ దేశిదారు రాష్ట్ర ఆదాయానికి గణనీయంగా గండికొడు తుంది. ఇటీవలి దసరా ఉత్సవాలను ఆసరా చేసుకుని దేశిదారు అక్రమంగా తెలంగాణ జిల్లాల్లోకి ప్రవహిస్తున్నా అబ్కారి అధికారులు అడ్డుకట్టవేయలేక పోతున్నారనే ఆరోపణలున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న తూ తూ మంత్రంగా విధులు కొనసాగిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దులోని పెంగంగా పరీవాహక ప్రాంతాల గ్రామాల నుంచి దేశిదారు ఏరులై పారుతున్నది. ముఖ్యంగా భీంపూర్ మండలంలోని కరంజి, జైనథ్ మండలంలోని ఆనందపూర్, పెండల్వాడ, కౌటా, పిప్పల్‌వాడ, సాంగిడి గ్రామాల వారు పెంగంగా నుంచి దేశిదారును అక్రమంగా తరలిస్తున్నారు. రాత్రివేళ నది దాటిస్తూ ఆదిలాబాద్ జిల్లాలోకి ప్రవహించి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న దేశిదారును అబ్కారి అధికారులు అప్రమత్తంగా ఉండి అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఆరెంజ్, మ్యాంగో, సోంఫ్ ఫ్లేవర్లతో లభించే దేశిదారుకు తెలంగాణ ప్రజలు బానిసలై ధనప్రాణాలు కోల్పోకముందే అబ్కారి అధికారులు మేల్కొవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# నన్ను టచ్ చేసి చూడు!

## కొండెక్కి కూర్చున్న వెండి.. ఇక కొనడం కష్టమేనా..




ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న రాజకీయంగా, భౌగోళిక అనిశ్చితి వల్ల వెండి ధర భారీగా పెరిగింది. అమెరికా, ఫ్రాన్స్, జపాన్ వంటి దేశాల్లో ఉన్న పరిస్థితులు కూడా కారణం అని చెప్పచ్చు. బ్రిటన్ లో అయితే కంటికి కనిపించే వెండి కొరత చాలా ఎక్కువగా ఉంది. వెండికి ఇంతగా డిమాండ్ పెరగడానికి అనేక అంశాలు ఉన్నాయి..కొన్నాళ్ల కిందటి వరకు బంగారంతో పోల్చుకుని వెండిని పెద్దగా పట్టించుకోలేదు కాని.. ఒక్కసారి దాని మార్కెట్ తీరు.. పెరుగుతున్న ధరను చూస్తే.. అయ్యో.. సిల్వర్ కొనకుండా పెద్ద తప్పు చేశామా! అని చాలామంది అనుకుంటున్నారు. ఇప్పుడంటే వెండి.. జెట్ స్పీడ్ తో దూసుకుపోతోంది కాని.. కొన్నాళ్ల కిందట ఈ పరిస్థితి లేదు. గత ఏడాదిలోనే దీని రేటు దాదాపు 70 శాతం పెరిగింది. ఇంకా చెప్పాలంటే గత నాలుగు నెలల్లోనే ఇంకా స్పీడందుకుంది. మదుపరుల్లో కూడా వెండిపై పెట్టుబడి పెట్టాలనే కోరిక పెరగడానికి కారణం.. దీని రేటే. ఇప్పుడు వెండి ఆభరణాలు, ఇతర వస్తువుల కన్నా.. ఎక్కువమంది దీనిని పెట్టుబడి సాధనంగానే చూస్తున్నారు. అందుకే వెండి బార్లు, సిల్వర్ కి సంబంధించిన పథకాల్లో ఇన్వెస్ట్ చేయడానికి ఇంట్రస్ట్ చూపిస్తున్నారు. దీంతో పెట్టుబడులు భారీగా పెరుగుతున్నాయి.ఈ ఏడాది జనవరిలో కేజీ వెండి సుమారు 90 వేల రూపాయిలు ఉంది. ఇప్పుడు.. అంటే అక్టోబర్ 14న కిలో వెండి హైదరాబాద్ తో పాటు కొన్ని ప్రాంతాల్లో 2 లక్షల రూపాయిలు దాటేసింది. చరిత్రలో తొలిసారిగా కేజీ వెండి ధర రెండు లక్షలు దాటి సరికొత్త రికార్డులు సృష్టించింది. నిజానికి వెండి అంటే.. కొన్నాళ్ల కిందటి వరకు కంచాలు, దేవుడి విగ్రహాలు, దీపపు కుందులు, గిన్నెలు, పాత్రలు, ఆభరణాలు, గిఫ్ట్ ఆర్టికల్స్.. ఇలాంటి రూపంలోనే ఎక్కువగా కనిపించేది. కానీ ఇప్పుడు ఇండస్ట్రీలలో దీని వినియోగం పెరిగింది. అదే ఇంతటి డిమాండ్ కు కారణమైంది. లేకపోతే.. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు చూసుకుంటే.. కేజీ ధర వంద శాతానికి మించి పెరగడం అంటే మాటలా? దీనిని బట్టి వెండికి ఉన్న డిమాండ్ ను అర్థం చేసుకోవచ్చు. కానీ చాలా మంది ఇదే డిమాండ్ ను అంచనా వేసుకుని.. సిల్వర్ స్కీమ్స్ లో పెట్టుబడులు పడుతున్నారు. దీంతో వీటిని నిర్వహిస్తున్న కొన్ని మ్యూచువల్ ఫండ్ సంస్థల మీద ప్రెజర్ పెరిగింది. అందుకే ఈటీఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్ పథకాల్లో కొత్త ఇన్వెస్ట్ మెంట్స్ ను ఆపేశాయి. దీనికి కారణం లేకపోలేదు. ఇన్వెస్టర్ల కొత్త పెట్టుబడుల విలువకు సమానంగా మార్కెట్లో ఫిజికల్ సిల్వర్ ను కొనడం వారికి సాధ్యం కావడం లేదు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.ఏదైనా పండగ వచ్చిందంటే బంగారం, సిల్వర్.. రెండిట్లో ఏది కొంటారు అంటే.. మెజార్టీ వర్గం.. బంగారమే అని చెబుతుంది. కానీ ఇప్పుడు మాత్రం కొంతమంది సిల్వర్ అంటున్నారు. ఇక సామాన్య ప్రజలతో పాటు పరిశ్రమలు, సెంట్రల్ బ్యాంకులకు కూడా సిల్వర్ ఇప్పుడు ఫేవరెట్ మెటల్. వెండి ధగధగల ముందు బంగారంతో పాటు మిగిలిన లోహాలు కూడా వెలవెలబోతున్నాయి. పారిశ్రామికంగా డిమాండ్ పెరగడం, సప్లయ్ సరిపడా లేకపోవడం, ఇందులో పెట్టుబడులు పెడితే లాభం వస్తుంది అని నమ్మడం.. ఇవే దీని డిమాండ్ ను అమాంతం పెంచాయి.ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న రాజకీయంగా, భౌగోళిక అనిశ్చితి వల్ల వెండి ధర భారీగా పెరిగింది. అమెరికా, ఫ్రాన్స్, జపాన్ వంటి దేశాల్లో ఉన్న పరిస్థితులు కూడా కారణం అని చెప్పచ్చు. బ్రిటన్ లో అయితే కంటికి కనిపించే వెండి కొరత చాలా ఎక్కువగా ఉంది. వెండికి ఇంతగా డిమాండ్ పెరగడానికి చాలామంది అనుకున్నట్టు.. సిల్వర్ ఆర్నమెంట్స్ కు డిమాండ్ పెరగడమో, వెండిలో పెట్టుబడులు పెరగడమో కాదు. దీనికి అసలైన కొన్ని కారణాలను నేను మీకు చెబుతాను. అవి.. కొన్ని మోడ్రన్ టెక్నాలజీలు.. అంటే.. సోలార్ ప్యానల్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హార్డ్ వేర్, 5%+% మౌలిక సదుపాయాలు. వీటిలో వెండి వినియోగం పెరిగింది. అది కూడా నిన్నటి మొన్నటిది కాదు.. నాలుగైదు ఏళ్లుగా పెరిగింది. అందుకే సిల్వర్ కు డిమాండ్ ఎక్కువైంది. కానీ సప్లయ్ మాత్రం డిమాండ్ కు తగ్గట్టు లేదు.

# వ్యాపారం

## ఇథనాల్ కలిపిన

## పెట్రోల్‌తో దెబ్బే.. సర్వేలో షాకింగ్ నిజాలు




ఈ అంశంపై లోకల్‌సర్కిల్స్ అనే సంస్థ నిర్వహించిన సర్వేలో షాకింగ్ నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి దేశవ్యాప్తంగా 20 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ సరఫరా అవుతున్న విషయం తెలిసిందే. అయితే, ఈ ఇంధనం వాడిన తర్వాత వాహనాల్లో సమస్యలు మొదలయ్యాయని పెద్దసంఖ్యలో ప్రజలు అభిప్రాయపడుతున్నారు. లోకల్‌సర్కిల్స్ సంస్థ దేశంలోని 323 జిల్లాల్లో 36 వేల మందికి పైగా వాహన యజమానులతో మాట్లాడి సర్వేను రూపొందించింది. సర్వేలో పాల్గొన్న వారిలో 2022కు ముందు కొనుగోలు చేసిన వాహనాలు ఉన్న ప్రతి పది మందిలో ఎనిమిది మంది, ఈ20 పెట్రోల్‌తో మైలేజీ దారుణంగా తగ్గిపోయిందని తెలిపారు. దీంతో ఇంధన ఖర్చులు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాదు, వాహనాల మరమ్మతులు కూడా భారీగా పెరిగాయని సర్వేలో తేలింది. సర్వేలో పాల్గొన్న వారిలో ఏకంగా 52 శాతం మంది తమ వాహనాలకు రిపేర్లు ఎక్కువయ్యాయని చెప్పారు. ఇంజన్ పనితీరు దెబ్బతినడం, ఫ్యూయల్ ట్యాంకులు పాడవడం, కార్బ్యురేటర్లలో సమస్యలు రావడం వంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా మూడేళ్లు దాటిన పాత వాహనాల్లో ఈ సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నట్లు స్పష్టమైంది. ఆగస్టులో నిర్వహించిన సర్వేలో కేవలం 28 శాతం మందే రిపేర్ల గురించి ఫిర్యాదు చేయగా, అక్టోబర్ నాటికి ఈ సంఖ్య 52 శాతానికి చేరడం సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది. వాహనదారుల ఆందోళనలను మెకానిక్‌లు కూడా ధ్రువీకరిస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి పెట్రోల్ సంబంధిత రిపేర్లు సుమారు 40 శాతం పెరిగాయని వారు చెబుతున్నారు. ద్విచక్ర వాహనాల్లో ఫ్యూయల్ ఇంజెక్టర్లు చెడిపోవడం, ఆయిల్ ట్యాంకులు తుప్పు పట్టడం వంటి కేసులు పెరిగాయని వారు వివరించారు. చెన్నైకి చెందిన ఓ లగ్జరీ కారు యజమాని .. ఈ20 పెట్రోల్ వల్ల తన కారులోని ఇంధనం నీరుగా మారిపోయిందని, దాని రిపేరుకు ఏకంగా రూ. 4 లక్షలు ఖర్చయిందని వాపోయారు. అయితే ప్రభుత్వం వెర్షన్ మరోలా ఉంది. స్వచ్ఛ ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడంలో ఈ20 ఒక కీలకమైన అడుగు అంటోంది. దీనివల్ల రైతులకు ఆర్థికంగా మేలు జరగడంతో పాటు, ముడి చమురు దిగుమతులు తగ్గుతాయని చెబుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇథనాల్ మార్కెట్ కూడా వేగంగా విస్తరిస్తోంది. అయితే, ప్రభుత్వ లక్ష్యాలు ఎలా ఉన్నా, క్షేత్రస్థాయిలో వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ప్లేయింగ్ 11 నుంచి రోహిత్,

## కోహ్లి ఔట్.. తొలి వన్డేకు ముందే షాకింగ్ అప్డేట్..



: భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్ అక్టోబర్ 19న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌కు ముందు పాట్ కమ్మిన్స్ విరాట్, రోహిత్ ఇద్దరూ లేని జట్టును ఎంపిక చేశాడు. అసలు స్టోరీ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..ప్రస్తుత కాలంలో ఆస్ట్రేలియా బౌలర్లను ఎక్కువగా ఓడించింది విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ మాత్రమే. స్వదేశంలో అయినా, ఆస్ట్రేలియా గడ్డపై అయినా, ఈ ఇద్దరు బ్యాటర్స్ అవకాశం దొరికినప్పుడల్లా కంగారూ బౌలర్లను చిత్తుగా ఓడించారు. కానీ, ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమ్మిన్స్ అలా నమ్మలేదేమో. దీంతో అతను రోహిత్ లేదా విరాట్ కోహ్లి లేని ఇండియా–ఆస్ట్రేలియా ప్లేయింగ్ ఎలెవన్‌ను ఎంచుకున్నాడు. ఆశ్చర్యకరంగా, పాట్ కమ్మిన్స్ ఈ జట్టులో బుమ్రాను కూడా చేర్చుకోలేదు. అతను ఆడమ్ గిల్‌క్రిస్ట్‌కు కూడా అవకాశం ఇవ్వలేదు.కమ్మిన్స్ తన ఆల్ టైమ్ ఇండియా–ఆస్ట్రేలియా కంబైన్డ్ ప్లేయింగ్‌స్టార్ స్పోర్ట్స్‌తో పంచుకున్నాడు. ఇందులో ఎనిమిది మంది ఆస్ట్రేలియన్లు, ముగ్గురు భారతీయ రిటైర్డ్ ఆటగాళ్ళు ఉన్నారు. పాట్ కమ్మిన్స్ తన ప్లేయింగ్ %శ×%లో ఓపెనర్లుగా డేవిడ్ వార్నర్, సచిన్ టెండూల్కర్‌లను చేర్చుకున్నాడు. బ్యాటింగ్ క్రమంలో వారి తర్వాత రికీ పాంటింగ్, స్టీవ్ స్మిత్, షేన్ వాట్సన్, మైఖేల్ బెవాన్ ఉన్నారు. కమ్మిన్స్ భారత జట్టు నుంచి ధోని, జహీర్ ఖాన్ ఇద్దరినీ ఎంపిక చేసుకున్నాడు. అతను షేన్ వార్న్, బ్రెట్ లీ, గ్లెన్ మెక్‌గ్రాత్ వంటి బౌలర్లను తన జట్టులో చేర్చుకున్నాడు.%డేవిడ్ వార్నర్, సచిన్ టెండూల్కర్, రికీ పాంటింగ్, స్టీవ్ స్మిత్, షేన్ వాట్సన్, మైఖేల్ బెవాన్, ఎంఎస్ ధోని, షేన్ వార్న్, బ్రెట్ లీ, జహీర్ ఖాన్, గ్లెన్ మెక్‌గ్రాత్.
పాట్ కమ్మిన్స్ విరాట్ కోహ్లి, రోహిత్ శర్మలను ప్లేయింగ్ ఎలెవెన్‌లో చేర్చకపోయినా, విరాట్, రోహిత్ వంటి ఆటగాళ్ళు ఆస్ట్రేలియాలో తమ ప్రతిభను చూపించబోతున్నారని అతను అంగీకరించాడు. ఆస్ట్రేలియా సిరీస్‌లో వారు ఆడటం ఇదే చివరిసారి కావచ్చు. కాబట్టి ఈ సిరీస్ చాలా ప్రత్యేకమైనదిగా నిరూపితమైంది. విరాట్, రోహిత్ ఇద్దరూ ఆస్ట్రేలియాలో బలమైన రికార్డును కలిగి ఉన్నారు. ఆస్ట్రేలియాలో సగటున 50 కంటే ఎక్కువ పరుగులు చేశారు. మరి ఈసారి ఏం జరుగుతుందో చూడాలి.

# క్రీడలు

## ఐపీఎల్ ఛీ కొట్టింది.. 18 నెలలుగా టీమిండియా

## వద్దంది.. కట్‌చేస్తే.. సెంచరీతో షాకిచ్చిన తెలుగోడు



: ఆంధ్రప్రదేశ్ తరపున ఆడుతున్న కేఎస్ భరత్ 2025-26 రంజీ ట్రోఫీ సీజన్‌లో తొలి సెంచరీ సాధించాడు. ఉత్తరప్రదేశ్‌పై జరిగిన మ్యాచ్‌లో అతను ఈ ఘనతను సాధించాడు. ఈ సెంచరీతో బీసీసీఐ సెలెక్టర్లకు ఊహించని షాక్ ఇచ్చాడు ఈ తెలుగబ్బాయ్.%రంజీ ట్రోఫీ 2025-26 సీజన్ అక్టోబర్ 15న ఆరంభమైంది. టోర్నీ మొదటి రోజే ఆంధ్ర జట్టుకు చెందిన వికెట్‌కీపర్–బ్యాట్స్‌మెన్ కె.ఎస్. భరత్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో మెరిశాడు. ఉత్తరప్రదేశ్‌తో కాన్పూర్‌లోని గ్రీన్‌పార్క్‌లో జరుగుతున్న తొలి మ్యాచ్‌లో, భరత్ సీజన్‌లోని మొదటి సెంచరీని నమోదు చేసి తన ఫామ్‌ను నిరూపించుకున్నాడు.

రంజీ ట్రోఫీ 2025-26 సీజన్ అక్టోబర్ 15న ఆరంభమైంది. టోర్నీ మొదటి రోజే ఆంధ్ర జట్టుకు చెందిన వికెట్‌కీపర్–బ్యాట్స్‌మెన్ కె.ఎస్. భరత్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో మెరిశాడు. ఉత్తరప్రదేశ్‌తో కాన్పూర్‌లోని గ్రీన్‌పార్క్‌లో జరుగుతున్న తొలి మ్యాచ్‌లో, భరత్ సీజన్‌లోని మొదటి సెంచరీని నమోదు చేసి తన ఫామ్‌ను నిరూపించుకున్నాడు.

జట్టుకు పటిష్టమైన పునాది వేసిన భరత్ టాస్ గెలిచిన ఆంధ్ర జట్టు బ్యాటింగ్ ఎంచుకోగా, భరత్ ఓపెనర్‌గా బరిలోకి దిగి అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. భారత టెస్ట్ జట్టులో చోటు కోల్పోయి, ఐపీఎల్ వేలంలో కూడా అమ్ముడుపోని భరత్, తన ఆటపై దృష్టి సారించి, దేశవాళీ క్రికెట్‌లో చెలరేగి ఆడాడు.

జట్టుకు పటిష్టమైన పునాది వేసిన భరత్ టాస్ గెలిచిన ఆంధ్ర జట్టు బ్యాటింగ్ ఎంచుకోగా, భరత్ ఓపెనర్‌గా బరిలోకి దిగి అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. భారత టెస్ట్ జట్టులో చోటు కోల్పోయి, ఐపీఎల్ వేలంలో కూడా అమ్ముడుపోని భరత్, తన ఆటపై దృష్టి సారించి, దేశవాళీ క్రికెట్‌లో చెలరేగి ఆడాడు.భరత్ 142 పరుగుల భారీ స్కోరు సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతను మొత్తం 244 బంతులను ఎదుర్కొని, 13 బౌండరీలను బాదాడు. ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్‌గా వచ్చిన భరత్, అభిషేక్ రెడ్డి (36)తో కలిసి తొలి వికెట్‌కు 93 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. దీంతో ఆంధ్ర జట్టుకు పటిష్టమైన పునాది లభించింది.

భరత్ 142 పరుగుల భారీ స్కోరు సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతను మొత్తం 244 బంతులను ఎదుర్కొని, 13 బౌండరీలను బాదాడు. ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్‌గా వచ్చిన భరత్, అభిషేక్ రెడ్డి (36)తో కలిసి తొలి వికెట్‌కు 93 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. దీంతో ఆంధ్ర జట్టుకు పటిష్టమైన పునాది లభించింది.

# దైవలీలలను ఛేదించతరమా

భారతదేశం అంటేనే అంతుచిక్కని మిస్టరీలకు పెట్టింది పేరు. భారతదేశం ఆధ్యాత్మికానికి నిలయం. దేశవ్యాప్తంగా ఎక్కడ చూసినా అద్భుతమైన దేవాలయాలు దర్శనమిస్తూనే వుంటాయి. అయితే వీటిలో కొన్ని మిస్టరీతో మిళితమై ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. అలాంటి మిస్టరీలు ఇప్పటివరకూ వీడనే లేదు. పరిశోధకుల కన్నుకు కూడా వాటి అంతుచిక్కలేదు. మన దేశంలో ఎన్నెన్నో మిస్టరీలున్న దేవాలయాలు అనేకం వున్నాయి. వాటన్నిటికీ ఒక్కొక్క దేవాలయానికి ఒక్కొక్క ప్రత్యేకత కలిగివుంది. వాటి అద్భుతాలను తెలుసుకుందాం మహారాష్ట్రలో వున్న ఒక చిన్న గ్రామం. ఈ వూరిలోని ఏ ఒక్క ఇంటికి కూడా తలుపులుండవు. అయితే ఇక్కడ దొంగ తనాలు జరిగిన సంఘటన ఒకటి కూడా లేదు.

ఒకవేళ దొంగత నం చేస్తే అక్కడ వుండే శనిదేవుడు.. శని రూపంలో శిక్షిస్తాడని భక్తుల నమ్మకం. మరో విశేషం ఏంటంటే డబ్బులు దాచిపెట్టే బ్యాంకులకు కూడా ఇక్కడ వారు తాళాలు వేయరు.

**యాగంటి నందీశ్వరుడు**

ఆంధ్రప్రదేశ్‌లో ఇది ప్రసిద్ధిచెందిన క్షేత్రం. ఇక్కడ వున్న నంది విగ్రచహం మిస్టరీ ఇప్పటివరకూ వీడనేలేదు. మొదట్లో చిన్నగావున్న నంది విగ్రచహం రాను రాను పెరుగుతూ వచ్చి ఆలయప్రాంగణాన్ని ఆక్రమించుకుందని స్థానికులు చెబు తూంటారు. దీనికి సైంటిస్టులు చెప్పే మాట ఏమిటంటే.. ఆ రాయి పెరిగే స్వభావ గుణాన్ని కలిగివుందని, అందుకే ప్రతి 20 ఏళ్ళకు ఒక ఇంచి చొప్పున పెరుగుతూ ఉంటుందని అంటుం టారు. అయితే భక్తుల నమ్మకం మాత్రం అది కాదు. యుగాంతంలో ఆ నంది పైకి లేచి రంకె వేస్తుందని అక్కడి భక్తులందరూ నమ్ముతూవుంటారు..

**గాలిలో తేలే లేపాక్షిలో స్థంభం**

ఆంధ్రప్రదేశ్‌లోని ఆనంతపురం జిల్లాలో లేపాక్షి వుంది. ఇక్కడవున్న స్థం భాలు చాలా మిస్టరీగా మిగిలిపోయాయి. ఈ ఆలయాన్ని 16వ శతాబ్దంలో నిర్మించారు. ఈ స్థంభం క్రింద పేపర్‌కానీ, క్లాత్‌కానీ ఈజీగా పట్టిం చేయొచ్చు. అంటే స్థంభానికి ఫ్ల%అ%ోర్‌కి మధ్య గ్యాప్ ఉంటుందన్నమాట. స్థంభం క్రింద ఫ్ల%అ%ోర్ ఏ సపోర్ట్ లేకుండా ఆలయాన్ని మోస్తుందని అర్థం. స్థంభం నేలని తాకకుండా ఆలయాన్ని ఎలా మోస్తుందో, ఇంతవరకు ఎవ్వరూ చెప్పలేకపోయారు..

**తంజావూరులో మిస్టరీ**

తంజావూరులోని బృచహదీశ్వరాలయం ఇప్పటికి ఒక మిస్టరీగానే వుంది. దీనిని రాజరాజచోళుడు 11వ శతాబ్దంలో నిర్మించాడు. ఈ ఆలయంలో రచహ స్యం దాగి వుంది. ఈ ఆలయంలో దాగిన రచహస్యం నీడ. ఈ ఆలయపు నీడలు ఎవరికి కనిపించవు. సంవత్సరం పొడుగునా ఏ రోజు చూసినా.. సాయంత్రంవేళ ఆ దేవాలయం నీడలు భూమి మీద పడకపోవడంతో ఇది ఎవరికీ అంతుచిక్కని రచహస్యంగా మిగిలిపోయింది. అలాగే ఆ ఆలయానికి ఉపయోగించిన గ్రానైట్‌ను కూడా ఎక్కడ నుండి తీసుకోచ్చారనేది కూడా తెలియదు.

**పూరీజగన్నాథ్ ఆలయం**

పూరీజగన్నాథ్ ఆలయంలో నీడ ఎలాంటి సమయంలో కూడా కనిపించ దు. అంతేకాదు పూరీక్షేత్రానికి సమీపంలో బంగాళాఖాతం



సముద్రం వుంది. ఆ సముద్రపు శబ్దం కూడా ఈ ఆలయంలోకి వినిపించదు. ఆలయ సించహద్వారం వరకూ సముద్రఘోష వినిపిస్తుంది. అది దాటి లోపలికి వెళ్తే శబ్దం అనేదే వుండ దు. మరి ఆ టెక్నాలజీ ఏంటో కూడా అంతుచిక్కలేదు

**ప్రతీ ఇంట్లో పాములకు**

మహారాష్ట్రలోని షోలాపూర్ మ నం రోజూ ఉపయోగించే బెడ్ షీట్‌ల కు పెట్టిందిపేరు. ఇక్కడ ఒక వింత గ్రామం వుంది పేరు షెత్పల్.. ఈ గ్రామంలో పాములకు పూజ చేయ టం ఆనవాయితీ. ఈ గ్రామంలో ప్ర తి ఇంట్లో పాములకు కూడా ఒక గది వుంటుంది. ప్రతి ఇంట్లో మనుష్య లు తిరిగినట్టే పాములు కూడా తిరు గుతూవుంటాయి. కాని ఇంతవరకూ ఆ గ్రామంలో ఏ పాము ఎవరినీ కరి చినట్టు కంప్లైంట్స్ కూడా లేవు. ఏమై నా పాము తిరుగుతోంది.. అంటేనే భయమేస్తోంది కదూ!

**తేళ్ళే కాపలా కాసే అమ్రోహా**

ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహా అనే పుణ్యక్షేత్రం చుట్టూ కాపలాగా ఎవరుంటా రో తెలుసా, తేళ్ళు!! అవును.. ఇక్కడ ఆలయం లోపల.. చుట్టూ తేళ్ళు తిరుగుతూ నే వుంటాయి. ఒకటి కాదు, రెండు కాదు వేల సంఖ్యలో. అయితే ఇవి అక్కడకు వచ్చే భక్తులను కుట్టవు. వారు వాటిని పట్టుకుంటారు కూడా. తూర్పు గోదావరి జిల్లాలోని దివిలి గ్రామంలో తిరుపతి అనే ఊరు ఉంది అక్కడ వేంకటేశ్వర ఆలయం ఉంది అది ఎవరు ఎంత ఎత్తులో ఉంటే అంతే ఎత్తు లో కనిపిస్తుంది. ఇలాంటి ఎన్నో మిస్టరీలు మనదేశంలో ఉన్నాయి. వీటి రచహస్యా లు ఏంటి అన్నది మన శాస్త్రవేత్తలకు ఇంతవరకు అర్థం కాలేదు. ఇప్పటికి అవి మిస్టరీగానే ఉండిపోయాయి.

# రాధాకృష్ణుల సేవాభాగ్యం



రాధాకృష్ణులు వేర్వేరు కాదని, శ్రీకృష్ణుని అంతర్గత శక్తియైన 'హ్లాదినీ శక్తి' స్వరూపమే ఆమె అని 'శ్రీ చైతన్య చరితామృతం' వెల్లడించింది. సుమారు 5,000 సంవత్సరాల కిందట భగవంతుడు భూమ్మీద అవతరించి తన లీలలను ప్రదర్శించినప్పుడు రాధారాణి కూడా ఆవిర్భవించింది. ఒకనాడు వృషభాను మహారాజు యమునా నదీతీరాన స్నానానికి వెళ్లాడు. నదిలో ఒక బంగారు పద్మం తేలియాడుతూ వేయి సూర్యుల కాంతితో ప్రకాశిస్తూ కనిపించింది. వెంటనే నదిలోకి దిగి దాని దగ్గరకు వెళ్లగా, అందులో ఎంతో అందమైన, ప్రకాశవంతమైన ఒక పాపను చూశాడు. ఆ పాపను ఇంటికి తీసుకువచ్చి తన భార్యయైన కీర్తిదకు చూపించగా, ఆమె పరమానందభరితురాలైంది. సంతానం లేని ఆ దంపతులు ఆ పాప ను అల్లారుముద్దుగా పెంచుకోసాగారు. కానీ, ఆ పాప ఎన్ని రోజులైనా కళ్లు తెరువకపోవటంతో వారు చాలా బాధపడ్డారు. నారదముని సలహాతో ఆమె పుట్టినరోజు సంబురాలను ఎంతో ఘనంగా ఏర్పాటుచేశారు. ఆ వేడుకలకు ఆహ్వానం పొందిన నందమహారాజు దంపతులు కూడా కృష్ణబలరాములతో కూడివచ్చారు. అప్పుడు చిన్ని కృష్ణుడు నేల మీద పాకుతూ ఆ ఉయ్యాల దగ్గరికి వెళ్లి రాధారాణిని చూడటంతోనే ఆమె కళ్ళు తెరిచింది. ఆమె తదేకంగా శ్రీ కృష్ణుడినే కొంచెం సేపు చూస్తుండి పోయింది. రాధారాణి కళ్ళు తెరుచుకోవడంతో వృషభాను, కీర్తిద దంపతుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. అక్కడున్న వారంతా అది చూసి ఆనందపరవశులయ్యారు. పద్మపురాణం, పాతాళకాండలో శ్రీమతి రాధారాణి సర్వోన్నత శ్రేష్ఠ స్థానాన్ని గురించిన వివరాలున్నాయి. రాధారాణి శ్రీ కృష్ణునకు అత్యంత ప్రియతమురాలు. 'రాధాకుండం' అనే కొలను కూడా అత్యంత ప్రియమైంది. గోపికల్లో రాధయే శ్రీ కృష్ణునకు పరమ ప్రియురాలు. రాధారాణియే శ్రీకృష్ణుని పట్టమహిషి అని కూడా 'బృహత్ గౌతమీయ తంత్రం' పేర్కొన్నది. దివ్య దేవతా స్వరూపిణి అయిన రాధారాణి శ్రీకృష్ణుని అర్ధాంగి. లక్ష్ములలో ఆమెయే ప్రధానురాలు. సర్వాకర్షకుడైన భగవానుని ఆకర్షించే సమస్తాకర్షణలూ ఆమెలో ఉన్నాయి. ఆమెయే దేవదేవుని ఆది అంతరంగశక్తి. శ్రీ మద్భాగవతంలో శ్రీ శుక మునీంద్రులవారు 'రాధ' అనే నామాన్ని ప్రస్తావించిన వైనం 'దశమస్కంధం'లో (10.30.28) చూస్తాం. 'అనయారాధితో నూనం భగవాన్ హరిరీశ్వరః' అనే ఈ శ్లోకంలోని 'ఆరాధితః' అనే మాట రాధారాణిని సూచించేదని శ్రీల విశ్వనాథ చక్రవర్తి ఠాకూరుల వారు తమ భాష్యరచనలో తెలిపారు. శ్రీ కృష్ణుని ఆరాధనకు ప్రతిరూపమే శ్రీమతి రాధారాణి. శ్రీ కృష్ణుని సేవించటంలోనే ఆమె ఎంతో ఆనందాన్ని పొందుతుంది. నిత్యం ఆ దేవదేవుని సేవలో నిమగ్నులై ఉండే లక్ష్మీదేవి, గోపికలకు సైతం రాధారాణియే మూలాధారం. ఈ విషయాన్ని ఆచార్య బలదేవ విద్యాభూషణుల విరచితమైన 'వేదాంత శ్యమంతకం' వెల్లడించింది. 'సమస్త అవతారాల్లో ఏ విధంగా శ్రీకృష్ణుడే స్వయం భగవంతునిగా పరిగణించబడుతాడో, అదేవిధంగా లక్ష్మీదేవి సమస్త అవతారాలకు శ్రీమతి రాధారాణియే ఆదిమూలమై ఉన్నది' (వేదాంత శ్యమంతక (2.37). కనుక, భక్తిమార్గంలోకి ప్రవేశించిన వారందరికీ రాధారాణి చరణాశ్రయమే సర్వశ్రేయస్కరం. ఆమె కృపలేనిదే శ్రీ కృష్ణుని సమీపించడం అసాధ్యం. అందుకే, భక్తులు ముందుగా రాధారాణి కృపను అర్థిస్తారు. తల్లి అనుగ్రహిస్తే తండ్రి తేలిగ్గా ప్రసన్నుడైనట్లు శ్రీకృష్ణుడు వెంటనే వారిని కరుణిస్తాడు. 'రాధాకృష్ణుల సేవాభాగ్యాన్ని' అనుగ్రహించమని ప్రార్థించే సులభమైన మార్గమే 'హరేకృష్ణ' మహామంత్రం. ఇందులోని 'హరే' అనే నామం సైతం శ్రీకృష్ణుని అంతర్గత శక్తియైన రాధారాణిని సూచిస్తుంది. 'హరేకృష్ణ' మంత్రాన్ని నిత్యం జపించడం వల్ల కలి కల్మషాల నుంచి విముక్తులమై, రాధాకృష్ణుల అనుగ్రహాన్ని తప్పక పొందగలం.

# సంసార వృక్షఫలం మోక్షమే!

భగవంతుడు ఈ శరీరాన్ని ఎందుకిచ్చాడనే అసహనంతో ప్రశ్నించేవాళ్లు చాలామంది ఉంటారు. ఈ శరీరం అనేది లేకపోతే ఏ కష్టాలూ ఉండవని వారి తలంపు. అటువంటి వారికి శరీరం విలువ తెలియదనే చెప్పాలి. జన్మలలో మానవజన్మ ఉత్తమమైంది. నిజానికి భగవంతుడు జీవులను ఉద్దేశించి 'మీకే జన్మ కావాలని' అడిగితే ఆయనను 'మానవజన్మ ఇమ్మని' కోరుతాం. ఆశ్చర్యం ఏమంటే, భగవంతుడు మొదట మానవుడినే సృష్టించినట్లు వేదాది గ్రంథాలు చెబుతున్నాయి. 'యః ఈశే అస్య ద్విపదః చతుష్పదః (23-3)' అన్నది యజుర్వేదం. రెండు పాదాలుగల ఉత్తమజన్మ మానవజన్మే. ఆ తర్వాతనే నాలుగు పాదాలు, అంతకంటే ఎక్కువ పాదాలుగల జన్మలు కలిగాయి. జీవకోటికి సుఖదుఃఖాలు అనుభవించడానికే సృష్టి ఉద్దేశితమైంది. మానవ శరీరం సృష్ట్యాదిలో భగవంతుని కరుణతో అయాచితంగా లభించిందే. బుద్ధిమంతులైన మానవులు సృష్టిగతమైన ఈ రహస్యాన్ని తెలుసుకొని వ్యవహరిస్తారు. మానవ శరీరం ఎంతో పుణ్యం చేస్తేగాని లభించదని మనందరికీ తెలుసు. కానీ, మొదట అయాచితంగా భగవంతుడు దాన్ని మనకు ఇచ్చిన విషయమే మన గ్రహింపులోకి రాదు. భగవంతుడే సృష్టికర్త. అతడు యజుర్వేదంలో (స ఓతశ్చ ప్రోతశ్చ విభూః ప్రజాసు. 32-8) చెప్పినట్లు అన్నింటిలోను ఓత ప్రోతమై ఉన్నాడు. ఇక్కడ 'అన్ని' అంటే సర్వ పదార్థాలని భావించాలి. మరి, సృష్టికంటే ముందు 'అతడొక్కడే ఉన్నాడా? అతనిలో ఏమీ లేవా?' అనే ప్రశ్న కలుగుతుంది. దానికి సమాధానం 'ఛాందోగ్యోపనిషత్తు'లో ఉంది. 'సదేవ సౌమ్యేదం అగ్ర ఆసీదేక మేవా ద్వితీయమ్' (6-2-1). సృష్టికంటే ముందు భగవంతుడు ఒక్కడే ఉన్నాడు. అతడు అద్వితీయుడు అనే విషయం 'సత్' పదం వల్ల తెలుస్తున్నది. భగవంతుడు సూక్ష్మ పదార్థాలలోకెల్లా సూక్ష్మమైనవాడు. కనుకనే అంతటా వ్యాపించి ఉన్నాడు. పరమాణువులు సూక్ష్మమైనవి. అవి జ్ఞానం లేనివి. జీవులు వాటికంటే సూక్ష్మమైనవి. అవి జానం కలిగినవి. పరమాణువులకంటే, జీవులకంటేకూడ సూక్ష్మమైనవాడు భగవంతుడు. 'ముండకోపనిషత్తు' దీనిని ధ్రువపరుస్తున్నది. 'సూక్ష్మాచ్చ సూక్ష్మాతరం విభాతి' (3-1-7). సూక్ష్మమైన ప్రకృతిని నామరూప జగత్తుగా మార్చినవాడు భగవంతుడే. శరీరధారియైన జీవునికే రూపం, నామం లభిస్తాయి. నిజానికి జీవుడు అణువుకంటే సూక్ష్మమైనవాడు కనుక, అతనికి



రూపం లేదు. శరీరంలోకి ప్రవేశించేంత వరకు పేరుకూడా లేదు. ఆత్మజ్ఞానం లేకపోవడం వల్ల తానే శరీరంగా భావించినప్పుడు, శరీరసుఖం కోసం కర్మలు చేస్తూ జన్మలు ఎత్తుతుంటాడు మానవుడు. కానీ, ఈ పాంచభౌతికమైన శరీరంలో తాను ఉన్నట్లు, దానికంటే భిన్నమైనట్లు, దాన్ని వదులుకోవడమే శ్రేయస్కరమైనట్లు ఎప్పుడైతే భావిస్తాడో అప్పుడు మానవుడు పురుషార్థాలపట్ల దృష్టి పెడతాడు. 'శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్' అనే సూక్తిని ఆకళింపు చేసుకొని ధర్మకార్యాలే తలపెడతాడు. పరోపకార కర్మలకే ప్రాధాన్యమిస్తూ, యథోచితంగా లభించిన సంపదతో జీవితాన్ని కొనసాగిస్తూ, సుఖాలను అనుభవిస్తూ పరమ పురుషార్థమైన మోక్షం వైపు సాగుతాడు. మనం ఎప్పుడైతే నిష్కామబుద్ధితో కర్మలు చేస్తామో అప్పుడే ప్రకృతి బంధనాలనుంచి బయటపడగలుగుతాం. కర్మనే మనల్ని బంధిస్తుంది. అదే తిరిగి మనలను మోక్షం వైపు మళ్లిస్తుంది. 'కర్మ వై చిత్ర్యాత్ సృష్టి వైచిత్ర్యమ్' (సాంఖ్యం? 6-46). కర్మ వైచిత్రివల్లే ఈ విచిత్రమైన సృష్టి రచన జరిగింది. ఎప్పుడైతే కర్మబంధనాల నుంచి మనకు విముక్తి లభిస్తుందో, అప్పుడే విశ్రాంతి లభిస్తుంది. నదులు ప్రవహిస్తూ సముద్రాన్ని చేరి నామరూపాలు విడిచి కనిపించకుండా పోయినట్లుగా, జ్ఞానికూడా నామరూపాలను విడిచి, పరాత్పరుడైన భగవంతున్ని చేరుకొంటాడు. ఇది నిష్కామకర్మ యోగం వల్ల మాత్రమే సాధ్యమవుతుంది. అటువంటి యోగి తన యోగాగ్నిలో కర్మలను దగ్ధం చేసుకోగలుగుతాడు. సంసార బంధనాలనుంచి బయటపడి మోక్షస్థితిని చేరుకొంటాడు.



# కైకేయిలో అంత స్వార్థమా?

**రామాయణంలో కైకేయి తన భర్త (దశరథుడు)ను కోరరాని వరాలు కోరడం న్యాయమేనా? తన కొడుకు (భరతుడు) మనసు తెలుసుకోకుండా స్వార్థబుద్ధిని చూపడం ఎంతవరకు ధర్మం?**

రామాయణం ఆత్మ ప్రధాన కావ్యం. రాముడు సాక్షాత్తు శ్రీమహా విష్ణువు. ఈ అప్రమేయ తత్త్వాన్ని మానవులు తెలుసుకునేందుకే 'కైకేయి పాత్ర' చక్కగా ఉపయోగపడింది. కైకేయి చేసిన 'రామ పట్టాభిషేక భంగం' అనేది పైకి తప్పు వలె కనిపించినా అది లోక శ్రేయస్సుకు జరిగిన మహోపకారంగానే భావించాలి. ఈ విషయం శ్రీరామునికీ తెలుసు కనుకనే చిన్నమ్మను తప్పు పట్టలేదు. ఇంకా, ఎక్కువగానే గౌరవించాడు. మంథరకూడా దేవతలతో ప్రేరేపితమైందే. దీని వెనుక 'రావణాసుర వధ' అనే ఒక బృహత్ కార్యం దాగి వుంది. ఇది జరగాలంటే, రాముడు అయోధ్యను విడిచి వెళ్లక తప్పదు. ఇంతేకాదు, దట్టమైన అడవులున్న అయోధ్య పరిసర ప్రాంత ప్రజలు ఆటు క్రూరమృగాలతోనూ, ఇటు రాక్షసులతోనూ పీడింపబడుతూ వున్నారు. 'దుష్ట శిక్షణ- శిష్ట రక్షణ'కు రామ వనవాసం అనివార్యం. అసలు, 'కైకేయి వరాలు' కోరక పోతే రామాయణ కావ్యమే లేదు. అయోధ్య నుండి రాముడు బయటకు వెళ్లడానికి బలమైన కారణంగా 'కైకేయి ఉదంతాన్ని' పేర్కొనాలి. ఆమెకూ తెలుసు 'రాముడు తన తండ్రి మాట కాదనడని'. అందుకే, అలాంటి కోరరాని వరాలనే కోరింది. దాని వెనుక ఒక మాతృహృదయాన్ని చూపించడం గ్రంథకర్త గొప్పతనం. ఎంతమంది చెప్పినా కైకేయి తన పట్టుదల వదలలేదు. 'నువ్వు వరాన్ని ఇవ్వకుంటే ఆత్మహత్య చేసుకుంటానని' దశరథుడిని బెదిరించింది కూడా. తల్లిని వారించే శక్తి ఒక్క భరతుడికి మాత్రమే ఉంది. కానీ, ఆ సమయంలో అతను మేనమామల దగ్గర ఉన్నాడు. వరాలు, శాపాలు మానవ ప్రవృత్తికి సంబంధించినవే. అవి అన్నీ కర్మ సిద్ధాంతాన్ని అనుసరించే పుట్టాయన్నదీ గమనార్హం.